A_00032

Issued—22-10-1956.



ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

MONDAY, THE 27TH FEBRUARY 1956

VOLUME II - No. 1

CONTENTS

Pages.

Condolence Motion re:

PRINTED BY SREE KRISHNA PRINTING PRESS, KAKINADA
FOR THE SUPERINTENDENT,
ANDHRA GOVERNMENT PRESS,
KURNOOL.
PRICE: 6 Annas

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Monday, the 27th February 1956.

The House met in the Assembly Hall, Kurnool, at twelve of the clock, Mr. Speaker (the Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

[Note- * an asterisk at the Commencement of a speech indicates revision by the Member.]



CONDOLENCE MOTIONS.

1. Death of Sri G. V. Mavlankar, Speaker, Lok Sabha.

Mr. SPEAKER :—I have to announce to the house that Sri G. V. Mavlankar, Speaker of our Parliament passed away this morning at 8 A. M.

The Hon. Dr. B. GOPALA REDDI :—I move Sir, that

"This House places on record its deep sense of sorrow at the demise of Sri G. V. Mavlankar, Speaker, Lok Sabha, and coveys its deep sense of sympathy to the members of his bereaved family and to the Lok Sabha."

శ్రీ మవ్‌లంకర్‌గారు ఇటీవలనే ఆంధ్రదేశ పర్యటన చేసినారు. హైదరాబాదునుంచి భీమవరం వచ్చి అక్కడనుండి శ్రీకాకుళము కూడా తిరుగవలసినటువంటి పరిస్థితులలో వాల్తేరులో జబ్బుపడి అక్కడ కొన్నాళ్ళు, మూడు నాలుగు రోజులు కాబోలు, చికిత్సపొంది కొంత ఆరోగ్యముగా గూడ ఉండి అహ్మదాబాదుకు పోయినారు. కాని ఇంతలోగా వారికి ఇంత తీవ్రపరిస్థితి ఏర్పడుతుందని, వాల్తేరులో వారికి వచ్చినటువంటి వ్యాధితోనే ఇంత శీఘ్రముగా వారు మరణిస్తారని అనుకోలేదు. అయినప్పటికిని, విధి నిర్దేశితమైనటువంటి ఈ మరణము ఈనాడు ఉదయము జరిగింది. దేశమంతా కూడ వారి మృతివార్తవిని నిర్ఘాంతపోయింది. 1888 లో జన్మించి, ఆనాదినుంచి ప్రజాయుత జీవితంలో ప్రజలతో సన్నిహిత సంబంధము పెట్టుకొని నిగర్విగా నిరాడంబరంగా పనిచేస్తూ వచ్చినటువంటివారు. వకీలు వృత్తిలో ఉన్నప్పటికి 1921 సంవత్సరంలో అహ్మదాబాద్ కాంగ్రెస్ రిసెప్షన్ కమిటీకి చైర్మన్‌గా ఉండి అప్పటినుంచి కాంగ్రెస్ వ్యవహారాలలోను, దేశ వ్యవహారాలలోను పాల్గొంటూ వచ్చినటువంటివారు. అహ్మదాబాద్ మునిసిపాలిటీకి చైర్మన్‌గా మూడు సంవత్సరములు, 1930 నుంచి 1933 వరకు, ఉండి తరువాత కాంగ్రెస్ మొదట పదవీస్వీకరణచేసినప్పుడు, 1937లో బొంబాయి రాష్ట్రానికి అసెంబ్లీ స్పీకరుగా ఎన్నుకోబడ్డారు. అంతవరకు వారు గుజరాత్‌కు సంబంధించిన అన్ని వ్యవహారాలలో పాల్గొంటూ వచ్చినారు. ప్రొవిన్షియల్ కాంగ్రెస్‌లోకూడ వారు పదవి వహించిఉండినారు. కాని 1937 నుండి వారియొక్క స్పీకర్‌షిప్‌వల్ల గానివ్వండి లేకపోతే వారియొక్క వ్యక్తిగతమైనటువంటి గుణవిశేషంవల్ల గానివ్వండి దేశమంతా వారిని గుర్తించింది. వారు బొంబాయి స్పీకరుగా ఉండి చేసినటువంటి పనిని మెచ్చుకొని కాబోలు 1946 లో

సెంట్రల్ అసెంబ్లీలో అప్పుడు తీవ్రమైన పోటీ ఉండినప్పటికి కూడ వారు నెగ్గినారు. అప్పుడు కాంగ్రెస్‌కు మెజారిటీ లేదు. గవర్నమెంటు, గవర్నమెంట్ విప్స్ అందరు కూడ ఇంకొకరిని నిలబెట్టి తీవ్రంగా పనిచేసినారు. కాంగ్రెస్‌లో మెజారిటీ లేక పోయినప్పటికి కూడ ఇతరవాళ్లు కూడ వారికి సహాయముచేసి వారిని స్పీకర్‌గా ఎన్నుకొన్నారు. మొత్తంమీద స్పీకరుగా వారు గడించినటువంటి పేరు చాలా ప్రఖ్యాతిని పొందింది. కామన్‌వెల్త్ స్పీకర్స్ కాన్ఫరెన్సెస్‌లో వారు ఇచ్చినటువంటి సలహాలు, రూలింగ్స్ వ్యవహారాలు కూడ వచ్చినాయి. వాటికి చైర్మన్‌గా వారు వ్యవహరించినారు. ప్రతి స్పీకర్స్ కాన్ఫరెన్సులో వారియొక్క సలహాలు బట్టి కాబోలు అందరు స్పీకర్లు కూడ తమయొక్క వ్యవహారాలు సరిదిద్దుకొంటూ వచ్చినారు. విటల్‌బాయి పటేల్ సెంట్రల్ అసెంబ్లీకి ప్రసిడెంటుగా ఉండి ఆ దినములలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని కొన్ని విషయాలలో ధైర్యంగా రూలింగ్స్ ఇవ్వడం తటస్థించింది. అటువంటి పేరుతోనె శ్రీ మవ్‌లంకర్‌గారు కూడ తమ కార్యాన్ని నిర్వహించి గవర్నమెంటు అని గాని వ్యతిరేకపక్షము వారు అని గాని భేదాభిప్రాయాలు లేకుండా అందరిని సమానంగా చూస్తూ అందరి యొక్క శ్లాఘాన్ని పొందడానికి వారు నోచుకొన్నారు. వారు ఎక్కువ మాట్లాడేటటువంటి వారుకారు. మితభాషి. కాని వారు ప్రశ్నల సమయంలో గాని ఇతర సమయాలలోగాని వారి కర్తవ్యాన్ని ఎంతో దక్షతతో నిర్వహించి నారు. సెంట్రల్ అసెంబ్లీలో మామూలుగా 50 ప్రశ్నలు అరగంటా పేపర్లలో వెడుతూ ఉంటారు. నేను కూడ ఒకటి రెండు సార్లు చూచాను. ఆ ప్రశ్నలకు మూడు నాలుగు నిమిషాలకంటె ఎక్కువగా సప్లిమెంటరీస్ వేయనీయకుండా అక్కడ వ్యవహారాన్ని కాపాడుకొంటూ వచ్చారు. అంటే, ఒక్కొక్కసారి పెద్ద పెద్ద వాళ్లు సప్లిమెంటరీస్ వేసేటప్పుడు గాని, లేక గవర్నమెంటువారు ఎక్కువ దీర్ఘంగా జవాబు చెప్పుతూ ఉన్నప్పుడు గాని వాటికంతా సరియైన కాలాన్ని వినియోగించడంలో దానికి కొంత ధైర్యంకావాలి, కొంత బలిమి కావాలి. అటువంటి బలిమితో వారు తమ కార్యాన్ని నిర్వహించినారు. అంతేకాదు, గాంధి మెమోరియల్ ఫండుకు దాదాపు 12 కోట్లు రూపాయలు వసూలు చేసి నారు. జాతీయపిత మహాత్మగాంధిగారి పేరుతో కొన్ని కొన్ని ఆస్పత్రులు లేక స్కూల్సు పెట్టడము ట్రైబల్ వెల్‌ఫేర్ ఇటువంటివి అంతా చేయించడానికి గాను వసూలు చేసినటువంటి ధనమునకంతా ఒక ట్రస్టు ఏర్పాటుచేసి దానికి వారు చైర్మన్‌గా ఉండి ఆ వ్యవహారమంతా కూడా చాలా నిపుణతతో చేసు కొంటూ వచ్చారు. అది చాలా కష్టమైన కార్యక్రమము. ప్రతివారు ధనమున్నదని వారికి అప్లికేషన్సు పంపిస్తే అవన్నీ కూడ సరిగా పరిశీలన చేసుకొంటూ దాన్ని సక్రమంగా వినియోగించడానికి ప్రయత్నం చేస్తూవచ్చినారు. దేశానికంతా, అందరి ప్రజలకు సంబంధించిన పార్లమెంటుకు అధిపతి అయినటువంటివారు, అన్ని పక్షములవారిని సమానంగా చూడవలసినటువంటి పదవిలో వారు ఉన్నారు. వారియొక్క దక్షతచేత తెలివితేటలచేత, బుద్ధిబలముచేత అన్ని పక్షములయొక్క మన్ననలను వారు పొందినారు. అటువంటి వారు 68 వ సంవత్సరములో, అదేమి అంత పెద్ద వయస్సుకాదు, ఆ వయస్సులో చనిపోయినారంటే అది దేశానికంతా చాలా కష్టమైనటువంటి విషయము. మొన్న మొన్ననే ఆచార్య నరేంద్రదేవ్, మేకనాథ్ షా—నిపుణులైనటువంటి ఫిజిసిస్ట్—చనిపోయినారు. ఈ పెద్ద పెద్ద వారు దేశములో వారి వారి క్షేత్రములలో పెద్ద పాండిత్యమును సంపాదించి

నటువంటివారు. ఇటువంటివారు అకాల మృత్యువాత పడడం అనేది దేశానికి తీరని లోటుగా ఉన్నది. పార్లమెంటు ఈనాడు పెద్ద పెద్ద విషయాలు తల పెడుతూ ఉన్నప్పుడు వారియొక్క అవశ్యకత సంపూర్ణంగా ఉన్నప్పుడు వారు చనిపోవడం లోక్‌సభకు తీరని లోటుఏర్పడినది. అందువల్ల మనము ఈ నాడు వారి కుటుంబానికే కాకుండా, లోక్ సభకు కూడ మనసానుతాప సందేశాన్ని పంపించవలసియున్నది. శ్రీ మవ్‌లంకర్‌గారి ఆత్మశాంతిగా ఉండు గాక అని, వారు లోక్‌సభలో చేసినటువంటి అనేక వ్యవహారాలు అనేకమంది స్పీకర్సుకు మార్గదర్శకంగా ఉండగలవని నేనుఆశిస్తూ ఈ తీర్మానాన్ని నేను ప్రతిపాదిస్తున్నాను.

Sri P. SUNDARAYYA :—అధ్యక్షా ! శ్రీ మవలంకరుగారు లోక్‌సభాధ్యక్షులుగా ఉండి కృషిచేసిన సంగతి ఆయన మొట్టమొదటి నుంచి ప్రజా జీవితములో పాల్గొంటూ వచ్చిన సంగతి గూడ మన ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు చాలా వివరముగా చెప్పారు. నేనుగూడ కొద్ది సంవత్సరాలపాటు లోక్‌సభలో మెంబరుగా కాకపోయిననూ రాజ్యసభలో మెంబరుగా ఉంటున్న సందర్భములో అనేక విషయములలో నేను మవాలంకరుగారిని కలుసుకుని చర్చలు సాగించాల్సి వచ్చేది. కాని, వారిని గురించి ప్రధానముగా నేను ఈనాడు మన శాసనసభయొక్క దృష్టికి తీసుకుని రాదలచిన విషయము ఒక్కటే. ముఖ్యంగా వారివద్దనుంచి నేను గ్రహించ గలిగింది యేమిటంటే—సభలోనున్న అన్నిపక్షముల సభ్యులను గూడ సరిసమానముగా చూడడమే కాకుండా, పార్లమెంటు సాంప్రదాయాలకనుగుణముగా సభ్యులయొక్క హక్కులను కాపాడుటను గురించి ఆయన ఎంతో గట్టిగా పట్టుపడుతూ వచ్చేవారు. ఆయన కాంగ్రెసు పార్టీకి చెందినవారైనప్పటికినీ, ఆపార్టీ అధికారములో ఉన్నప్పటికీగూడ నెహ్రూలాంటి మహానాయకుడు అక్కడ ప్రభుత్వములో ఆధిపత్యము వహిస్తూన్నప్పటికినీ, కార్యనిర్వాహకవర్గానికి పార్లమెంటు వ్యవహారాలలో జోక్యము కలుగజేసుకోటానికి అవకాశము లేకుండాజేసి, ప్రజల హక్కులను ప్రతిబింబింపజేసేది లోక్‌సభ అనిన్నీ, సర్వాధికారాలు కలిగిన సభ యిది అనిన్నీ గుర్తించేటట్లుగా ఎప్పటికప్పుడు ప్రభుత్వదృష్టికి తీసుకువి వస్తూ, పార్లమెంటులో సభ్యులయొక్క హక్కులను కాపాడేరీతిగా ఎక్కువగా కృషి చేస్తూ వచ్చారు. ఇదేవిషయము నేను ముఖ్యముగా ఈ సభదృష్టికి తీసుకొని వచ్చి చెబుతున్నాను. ఈనాడు లోక్‌సభయొక్క నిబంధనలను అనుసరించే అనేక రాష్ట్ర శాసన సభలు తమయొక్క నిబంధనలు ఏర్పాటుచేసుకుంటున్నవి. వెనుక శ్రీ విఠల్‌భాయ్ పటేల్‌గారు భారత శాసనసభ అధ్యక్షులుగా ఉన్నప్పుడు అనుసరించిన స్వతంత్ర విధానమునే శ్రీ మవలంకర్‌గారుకూడా అనుసరించి పార్లమెంటు సభ్యులహక్కులను కాపాడుటకు విశేషంగా కృషి చేస్తూ వచ్చారు. 1952వ సంవత్సరములో ఎన్నికలు జరిగిన తరువాతకూడ లోక్‌సభ కార్య ప్రణాళికలలో చాలా మార్పులు చేశారు. Assurances Committee ని ఏర్పాటు చేయడానికి శ్రీ మవలంకరుగారే ముఖ్యకారకులు. సభ్యులు కొన్ని ప్రతిపాదనలు పార్లమెంటు దృష్టికి తీసుకునివస్తే, వాటిమీద ప్రభుత్వము ఏమిచర్య తీసుకున్నది సభ్యులకు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వముమీద వుంటుంది, లేకపోతే అది పార్లమెంటు మర్యాదకు చాలా లోపము అనిన్నీ, ఆవిధంగావుంటే అందులో అర్థము ఉండదనిన్నీగూడా ప్రభుత్వముయొక్క దృష్టికి తీసుకునివస్తూ, ఆవిధంగా చేయకపోతే అది నిజమైన ప్రజాసభ అనిపించుకోదు అని ఎన్నోసార్లు

చెప్పెడివారు. శ్రీ మౌలంకరుగారు గత మూడు, నాలుగు సంవత్సరాలుగా అస్వస్థతగా ఉంటూ, చాలా కాలము విశ్రాంతి తీసుకుంటూ, [illegible] చాలా అరుదుగానే వస్తూ సభాధ్యక్ష స్థానాన్ని నిర్వహిస్తూ వచ్చారు. ఇటీవల వారు అనారోగ్యమునుంచి కోలుకుంటున్నారని మనము విన్నప్పుడు ఎంతగానో [illegible] సంతోషించాము. ఈమధ్య మన ఆంధ్రదేశములో కూడా పర్యటించారు. ఆ పర్యటన సమయములో వారు మరల అస్వస్థులైన కారణమువలన [illegible] అహమ్మదాబాదుకు తిరిగి వెళ్లిపోవలసి వచ్చింది. వారిస్వస్థానమునకు వెళ్లిన కొద్ది రోజులకే వారికి మరణము సంభవించడమువల్ల మనమందరము ఎంతో చింతిల్లు చున్నాము. అందుచేత ఈనాడు ఈసభలో ప్రతిపాదించిన వారి సంతాప [illegible] తీర్మానము ద్వారా మనయొక్క సానుభూతిని వారికుటుంబానికి తెలియజేయుటకు ఈ శాసన సభలోని అన్ని పక్షాలసభ్యులయొక్క ముఖ్యోద్దేశ్యమని అంటున్నాను. ఈ తీర్మానముతోబాటు వారు లోక్‌సభాధ్యక్షులై పనిచేసినంత కాలము సభ్యుల హక్కులను కాపాడటానికి ఏవిధముగా కృషిచేస్తూ కార్యప్రణాళికలు పకడ్బందీగా ముందుకు తీసుకుని పోవటానికి ప్రయత్నించారో దాన్ని ఆదర్శప్రాయముగా పెట్టుకుని ఈ సభలోనున్న అన్ని పక్షాలవారున్నూ అందుకు కృషి చేస్తామని చెబుతూ, ఈ సభవారి సానుభూతిని శ్రీ మౌలంకరుగారి కుటుంబానికి తెలియ జేయుటానికి ప్రతిపాదించబడ్డ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను.

* Sri R. B. RAMAKRISHNA RAJU:—Mr. Speaker, Sir. It is with feelings of great pain that I rise to say a few words on this occasion. Specially so Sir, because I had the good fortune of coming in close contact with Sri Mavalankar occasionally though it be, for a period of six years while I happened to be the President of the Legislative Council, Madras. At the Presidents' Conference which was an annual feature presided over by him, all the presiding officers of India as a whole used to meet and all of us had our own individual points to raise and subjects to place before the Conference for discussion. One remarkable feature which I noticed in those Conferences was his extraordinary grip of facts and the extraordinary ability with which all the subjects that came up for discussion were so ably analysed and placed before the Conference, that most of us had no reason either to say 'no' or to say 'yes' because he dealt with the matter completely, analytically and absolutely efficiently. So much so, Sir, if you happen to go through the proceedings, you will find that almost the entire proceedings was dominated by his views and by his expression of opinion; and we came to know that we had a very powerful advocate in every matter that came up for discussion before that assembly. And another thing which is a very great feature about him was the extraordinary courtesy with which he dealt with each and every member. Let him be the President or Deputy President, let him be an ordinary Secretary, anybody who

gave his opinion was entitled to have his considered opinion and he used to deal with all points raised by every member. I may also say Sir, that he was a very staunch fighter for the independence of the House. If to-day the Legislature Secretariat is enjoying an amount of independence from executive control, it is mainly due to his efforts. I know Sir, how vehemently he used to argue in favour of the Legislature Secretariat being completely separated from the control of the executive and put under the supreme control and guidance of the Speaker himself. I am sure Sir, you now appreciate the efforts made by him and the reform brought about by him with the good-will and co-operation of the executive Government there. Mr. Nehru also used to support him in almost all the points raised by him, and, to-day, we are all reaping the benefits of the great reform that is effected.

I may also say Sir, that I had the good fortune of offering a reception to him while he visited Madras in one of his tours and I also said therein how much we all owed him for the great ability with which he discussed all the points and acted as a guide and a philosopher to most of us in the States. It is really a pity Sir, that such an eminent person is not allowed to continue and guide the deliberations of the Supreme Legislature of our country. Perhaps no one is immortal and every one has to pass away, and we can only take some leaves from his experience as a Speaker and fashion ourselves on that model. It is with great feelings of personal loss that I rise to say that the whole country bemoans his loss and we hope Sir, that not only his soul will rest in peace, but the country also will take this in solemn pledges that we will try to walk in his foot-steps and see that the Legislatures are maintained in their supreme control over the Legislative duties of our country. —Thank you Sir.

* SRI K. SUBBA RAO :—అధ్యక్షా! లోక్‌సభాధిపతి, మాననీయులైన శ్రీ మవలంకరుగారి మరణవార్త హృదయవుటభేదనంగా ఈ దినం రావడం సంతాపకారణమేగాక, చాలా దుఃఖపూరితమైనటువంటి విషయంగా యున్నది. శ్రీ మవలంకరుగారు సార్థకనామధేయులు. ఆయన మౌనాలంకారమణి. ఆయనలోని గభీరత, గాంభీర్యత, ఆయన లోకసభాధిపతిగా వ్యవహారం జరుపుతూ ఉన్నప్పుడు చూచిన వారికి అత్యద్భుతమును, ఆశ్చర్యమును కల్గజేస్తుంది. ఆయనతో నాకు మొట్టమొదటి సారిగా పరిచయం, రాయలసీమలో క్షామం ఎక్కువగా ఉన్నసందర్భంలో ఆయన అహమ్మదాబాదు పురపాలక సంఘానికి అధ్యక్షులుగా ఉన్నప్పుడు, స్వర్గీయ శ్రీ పటేల్ గారితో ఒక పరిచయ పత్రం తీసుకుని చూచినాను.

మనిషి కొంచం కటువుగా ఉన్నప్పటికిన్నీ ఆయనది చాలా మెత్తని హృదయము. దగ్గర కూర్చుని మాట్లాడినప్పుడు అతనిలోని మాన్యత గొప్పగా కనబడుతూ ఉండేది. రాయలసీమ విషయంలో క్షామపీడిత ప్రజానీకానికి ఆయన చేసినటువంటి సహాయం అపారం. శ్రీ పటేల్ గారి కీర్తి ప్రతిష్ఠలు అహమ్మదాబాదులో వారి కార్య దక్షతవల్లనే పదింతలుగా ఎక్కువైనవి. వారు పటేల్ గార్కి అత్యంత ప్రియులు. లోకసభాధిపతిగా వారు చూపిన స్వాతంత్ర్య ప్రియత్వమూ, సౌజన్యత మొదలైన వారికి, ఇంత మాననీయుడూ, మాన్యుడూ మానవలోకంలో అవతరించినాడనే టటువంటి భావం కలుగజేసేది. శాసనసభాధిపతుల సమావేశ అధిపతిగా ఆయన చూపిన సచివత్వం, సఖ్యత, శాసనసభాధిపతుల గౌరవప్రతిష్ఠలు కాపాడుటకు ఆయన చూపిన ఆతురత ఆదర్శప్రాయం. ఆంధ్రశాసన సభవారి తరఫున ఒక ప్రతినిధిగా నేనుకూడా అక్కడ ఉండి వారి ప్రతిభను తిలకించే భాగ్యం నాకు కల్గినది. ఉపసభాధిపతులకు కూడా తగినటువంటి సౌకర్యాలు సరియైనటువంటి ప్రతిపత్తి, ప్రాధాన్యత ఇవ్వవలసినదని ఆయన ప్రభుత్వంతో పోరాడి ప్రధానికి వ్రాసిన కారణంచేతనే, ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ఉపాధ్యక్షునికి, వారి మాట ప్రకారం గౌరవించి, ఆదరించేటటువంటి వ్యవహారం కూడా జరిగింది. ఈ దినం భారతదేశంలోని అన్ని రాష్ట్ర శాసనసభలవారికీ ఆంధ్రదేశం ఆదర్శప్రాయంగా ఉన్నది. ప్రతి శాసనసభ వారూ కూడా, ఇక్కడ చట్టం తెప్పించుకుని, వారి ఉపాధ్యక్షులకు తగిన గౌరవ ప్రపత్తిని ఇవ్వడానికి చూస్తున్నారు. అన్నిటికంటె శాసనసభాధిపతుల సమావేశంలో ఆయన చూపిన ఆదరణ, సౌజన్యత చవి చూచిన అస్మదాదులకు అతడు సచివుడు, సఖుడు, బంధువు అని అవగతమయింది. భారతదేశంలోని శాసనసభల స్వాతంత్ర్యం కాపాడడమే కాకుండా, విజ్ఞాన పూరితంగా వివేకవంతంగా ప్రవర్తించేటటువంటి విషయాలలో ఆయన ఎంతో సలహాలు ఇచ్చినారు. అడ్డువచ్చే చిక్కులు చిన్నవైనా, పెద్దవైనా తీర్చడంలో ఆయన సలహాలు అపూర్వాలు, అమేయములు. అటువంటి వారు, ఎంత గొప్ప వారైనప్పటికీ మరణం మాత్రం తప్పదనే భావన మనస్సులో పెట్టుకుని ఈ సందర్భంలో సంతాపమును తెలుపుతూ, వారి కుటుంబమునకు సానుతాపం తెలుపుతున్నాను.

SRIMATHI C. AMMANNA RAJA :— అధ్యక్షా! పార్లమెంటు యొక్క అధ్యక్షులైన మవలంకరుగారు చనిపోయిన వార్తవిని దుఃఖపడని వారుండరేమో అనుకుంటాను. సాధారణంగా ఇక్కడున్న వారందరికి కూడా ఏదో విధంగా వారిపరిచయం కలిగే ఉంటుందనుకుంటాను. అందులోనూ కొన్నాళ్లు Speakers, Conference attend ఐన మాకు వారి సమర్థత, మర్యాద, గౌరవం అన్నీ కూడా బాగా తెలుసును. ఈ conferences కు వెళ్లిన మాకే కాకుండా, చాలాసార్లు పార్లమెంటు సభ చూడడానికి వెళ్లిన వారనేకమంది ఇక్కడ ఉండి ఉంటారు. వారిలో కూడా మవలంకరుగారి సమర్థత చూచి ఆశ్చర్యపడని వారుండరు. ప్రతివారు impress అయ్యే ఉంటారని నేననుకుంటాను. చాలా గంభీరంగానూ, ఎంతో simple గానూ ఉన్నప్పటికీ కూడా, వారి కార్యదీక్ష—సుబ్బారావుగారు చెప్పినట్లు—ఎటువంటి చిక్కుసమస్యలైనా చక్కగా తీర్చగల్గేది. వారిసమర్థత చూస్తే ఆశ్చర్యంగా ఉండేది. వారికి ఖచ్చితమైన అభిప్రాయాలున్నప్పటికీ కూడా, వారి పద్ధతులు dictatorial గా ఉండకుండా ఒకరు చెప్పిన విషయం తాము వినడానికీ, తాము ఇతరులకు నచ్చచెప్పడానికీ కూడా సిద్ధపడి

ఉండేవారు. అటువంటివారు నిజంగా మనదేశానికి ప్రస్తుతం ఎంతో అవసరం. ఐనప్పటికీ అది మనచేతుల్లో లేదు కాబట్టి, ఇటువంటి చిక్కులు వచ్చినప్పుడు మనం విచారం తెలపడంతప్ప వేరేమీచేయలేము. వారి కుటుంబమునకూ, తెలిసిన మిత్రులకూ ఇది చాలా దుఃఖకరమైన విషయం. వారికుటుంబంలాగనే మనంకూడా దుఃఖపడుతున్నాం. సానుభూతి, సంతాపం చూపడంతప్ప వేరేచేసేదేమీలేదు కాబట్టి, మన అందరి తరఫునా, ముఖ్యంగా స్త్రీల తరఫున, ఇదివరకు పరిచయం కల్గిన వారందరి తరఫునా మన సానుభూతి తెలియపరచ వలసిందని, ఈ ప్రతిపాదనతో ఏకీభవిస్తున్నాను.

Sri P. KODANDARAMAYYA :— అధ్యక్షా! సభానాయకులైన గోపాల రెడ్డిగారి ప్రతిపాదన నేను బలపరుస్తూ, శ్రీ మవలంకరుగా రున్నటువంటి సంఘాలలో నేను కూడా వారితో అనుచరుడుగా ఉండి పనిచేయడంవల్ల ప్రత్యేకించి నా సంతాపమును కూడా తెలియపరుస్తున్నాను. వారు గుజరాతు విద్యాపీఠంలోనూ, అహమ్మదాబాదు మ్యునిసిపాలిటీలోనూ, కస్తూరిబా మెమోరియల్ స్మారకనిధిలోనూ, ఇంకా ఇతర సంస్థలలోనూ చేసిన అపారమైన సేవేకాకుండా, పార్లమెంటులో నేనుకూడా కొన్నాళ్లు సభ్యుడుగా ఉండడంవల్ల వారు ఎంత సమర్థతతో వారి కార్యభారం నిర్వర్తించారో చెప్పడానికి ఇక్కడ అవకాశం లేదు. ఏసభ్యుడు ఏమూలనుంచి పార్లమెంటులో లేచినాసరే—ఇక్కడవలె పది మందీ చెయ్యిఎత్తడం కాకుండా—అక్కడ అందరూ లేచినిలబడినా సరే, ఎవరు ముందులేచారో ఆయన సులువుగా కనిపెట్టి అవకాశం ఇచ్చేవారు. ఎవరైనా సభ్యులు సరిగా చెప్పడానికి తొందరగా రాకపోతే వారిభావం తెలుసుకుని వారికి విషయాలుఅందిచ్చి చెప్పేటట్లుగా ప్రోత్సాహం చేసేవారు. క్రొత్తగా వెళ్లిననాబోటి వారందరకూ కూడా చాలాసమర్థతలో పార్లమెంటులో తమ భావాలను చెప్పడానికి వారిచ్చేదోహదం మనం వేయినోళ్ళ పొగడవలసిన అగత్యం ఉన్నది. మంత్రులు కూడా ఒకవేళ ఏదైనా త్వరగా చెప్పలేకపోతే వారికికూడా అటువంటి దోహదం ఇచ్చేవారు. ఎంత అస్వస్థతగా ఉన్నప్పటికీ, ఈ కస్తూరిబానిధి విషయంలో ఎక్కువ శ్రద్ధవహించి చాలా గొప్పగా పనిచేశారు. పార్లమెంటులో సభ్యులహక్కులను కాపాడడానికి వారు ఎంతో ప్రయత్నం చేసేవారు. కస్తూరిబానిధి విషయంలో సంచారం వచ్చారు. జనవరి 24 వ తేదీన రాజమహేంద్రవరం వచ్చి, సీతానగరం వెళ్లి అక్కడ తిరిగేటప్పుడు, నేను రాజమహేంద్రవరంలో కలుసుకుని 'ఏమండీ మీరు ఇంత అస్వస్థతతో ఇల్లావచ్చారేమిటి" అని అడిగితే 'ఫరవాలేదయ్యా! రామయ్యా మీప్రాంతం చూడడం కోసమని వచ్చానని" చెప్పారు. మన భారత దేశంలోని మహాపురుషులలో ఆయన ఒకరని చెప్పడానికి ఏమీ సందేహంలేదు. ఆయన అస్తమించినందులకు ఆవేదనతో నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా! ఇండియా రిపబ్లిక్కు అయిన తరువాత ప్రథమముగా జరిగిన ఎన్నికలలో వచ్చిన లోకసభ స్పీకరు ఈనాడు చనిపోవడం చాలా విషాదమైన విషయము. వారు శాసన సభలోఉన్న ప్రతిపక్షము ఏమి శాసనసభకు ఉన్నట్టు ప్రత్యేకమైన integrity ని రక్షించేందుకు చాలాకృషి చేసినారు. ఈనాడు లోకసభ Secretariat సరాసరి స్పీకరు అధీనములో ఉండినడవడం దీనికి పెద్దఉదాహరణ. ఆవిధముగా రాజ్యాంగ

ములో వీరిపట్టుదలవల్లనే executive తో సంబంధము లేకుండా చేసినది ఏ నే. శాసనసభలో కొందరు మాట్లాడలేని, experience లేక వెనుకపడి ఉండేవారికి ప్రత్యేక అవకాశం కల్పించేవారు. విపులముగా మాట్లాడలేనివారు S. R. C. discussion సందర్భములో చెప్పని విషయాలు పోయినాయని బాధపడనవసరం లేదని విచారపడనవసరం లేదన్నారు. రికార్డులో ఉండదగు ప్రధానమైన విషయము కనుక మీ point of view వ్రాసి పంపవచ్చును. వాటికి సభలో ఉపన్యసించిన వాటికి ఉన్న అథారిటీ ఉంటుంది. అధికార ప్రకటన మాదిరిగా భావించడం జరుగుతుందని చెప్పేరు. అంతేకాక లోకసభకు రాజ్యసభకు తగాయిదా వచ్చినప్పుడు రాజ్యసభలో అధ్యక్షులువారు అడిగినప్పుడు Law Minister జవాబు చెబుతామన్నారు. అదే లోకసభలో మేము చెప్పము అన్నారు. ఇది privileges question గా వచ్చింది. లోకసభ రాజ్యసభ వారికి జరిగిన తీవ్ర వివాదములో adjournment motion అందడం జరిగినప్పుడు తప్పకుండా ఇది విచారించవలసినది అని అన్నారు. లోకసభలో బెంగాలు రాష్ట్రీయులో ఉపాధ్యాయుల మీద జరిగిన లారీఛార్జి సందర్భములో అనుకుంటాను—నేను అప్పుడు అక్కడ ఉన్నాను— constitutional point వచ్చింది. రెండు శాసనసభల ప్రతిపత్తులను సమానముగా ఉండేటట్లు వారు చూపించినారు. నిన్నవారు చనిపోవడము చాలా విచారకరమైన విషయము. ఈ వార్త నిన్న సెంబాగిగారు సెమినారులో ఉపన్యశిస్తు ఉండగా వచ్చింది.

ఈ నాడు పోలీసు రాజ్యంపోయి Welfare State ను స్థాపించుకుంటున్నాము. Democratic పార్లమెంటరీ విధానములో మార్పులు తీసుకురావలసిన సమయములో వారు చనిపోయినారు. వాటిని కమిటీల ద్వారా ఆలోచించవలెనని చెప్పేవారు. వారు పోయినందుకు ఎంతో విచారపడుతున్నాము. గాని అందుకు సమర్థులైన డిప్యూటీ స్పీకరు ఉన్నారు. వారు స్పీకరుగా ఈసంప్రదాయాలను నిలపగలరనే విశ్వాసము ఉన్నది. ఆయన ఆంధ్రులు. ఆత్మీయంగా ఉండవచ్చును. Traditions మనము కూడా నేర్చుకోవలసి ఉంది. ఈ New set up లో పార్లమెంటరీ విధానము అమలు చేసుకొనవలసి ఉంటుంది. క్రొత్తపద్ధతులలో మాట్లాడడానికి ప్రయత్నం చేద్దాము.

వారు పోయినందుకు విషాదము తెలియచేస్తూ మీ అందరితో పాటు నేనూ కూడా పాల్గొంటున్నాను.

Mr. SPEAKER :— మహానుభావుడు లోక్‌సభ అధ్యక్షులైన శ్రీ మవలంకరుగారు దివంగతులైరి అన్నవార్త దేశంఅంతను దుఃఖ సముద్రములో ముంచుతుందని నావిశ్వాసం. ఆ మహానుభావుని దర్శనం చెయ్యడమునాకు ఒక్కసారే లభించింది. గత నవంబరునెల Speakers' Conference లో వారిని చూడడము, వారి ఉపన్యాసమును, సలహాలనువినేఅవకాశం మాకు లభించినది. ఆసౌమ్యమూర్తి ప్రజ్ఞ, విశుదవర్తనం చెప్పటాని వీలులేనట్టి చక్కటి లక్షణాలు చూస్తే అటువంటి మహనీయుడు ఈనాడు దేశానికి లేకుండాపోయినాడు అంటే మనకు ఎంతో సంతాపం కల్గుతూవుంది. పార్లమెంటరీ విధానము శైశవదశలో ఉన్న సందర్భాలలో ఆయన ఇచ్చినసలహాలు చాలా అమోఘము అయినవి. పార్లమెంటులోవారు ఇచ్చిన rulings మాత్రమేగాక స్పీకర్లసభలో వారుమాకు ఇచ్చిన సలహాలు చదివినవారికి, విన్నవారికి ఆయన ఈ పార్లమెంటుయొక్క

హక్కులను, సభ్యులహక్కులను కాపాడడానికి ఆయనచేసినకృషి, ఆ కుంఠిత సేవ శ్లాఘనీయమైనవి అని నేను మనవిచేస్తున్నాను. అటువంటి మహానుభావుడు ఇప్పుడుమనకు లేకుండా పోయినారు.

నాకు ప్రత్యేకముగా విషాదకరమైన విషయము ఏమిటంటే—మాజిల్లాలో చిలకపల్లి Leprosy clinic చూడడానికి వారు వస్తుండగా వారికి విశాఖ పట్టణం మకాములో వారికి సుస్తీచెయ్యడం తటస్థించింది. వారువస్తున్నారని వ్రాసినారు. నేను వారి దర్శనం మాజిల్లాలోనే చేదాం అని ఎంతో ఆకాంక్ష పడినాను. ఆసందర్భములో మనఅసెంబ్లీ సమావేశము అగుతూ ఉండడముచేత రాలేక వారికి క్షమాపన చెప్పుకున్నాను. మాచిలకపల్లిలో మేము చేస్తున్న కృషిని పరికించకుండా పోయినందుకు మాకు మరింత సంతాపము కలుగచేస్తున్నది. సభానాయకులు, ప్రతిపక్ష నాయకులు తెలియచేస్తున్న సంతాపములతో నాసంతాపము కలిపి వారికుటుంబానికి తెలియచెయ్యవలయును. వారిఆత్మకు భగవంతుడు శాంతిచేకూర్చుగాక అని ప్రార్థిస్తున్నాను. మనము రెండు నిమిషాలకాలం నిలబడి ప్రార్థనాపూర్వకమైన silenceను observe చెయ్యవలెనని ప్రార్థిస్తున్నాను.

The resolution carried nem con, all the Members standing.

(2) Death of Sri K. Shanmugam, late Member from Venkatagiri.

The Hon. Dr. B. GOPALA REDDI:—I move Sir, that "This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Shanmugam, late member from Venkatagiri and conveys its deep sense of sympathy to the members of his bereaved family."

గత సమావేశానికి హాజరైనపుడు వారికి సుస్తీచెయ్యడము కర్నూలు ఆసుపత్రిలో వారిని చేర్చడము మనకు తెలుసును. అక్కడనుంచి వెంకటగిరికి అక్కడనుంచి నెల్లూరు హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రికిపోయి వారు బాగుఅయినారు. తిరిగి వెంకటగిరి పోతారు అనుకుంటున్నాము. అంతలో మరల వ్యాధితిరుగుదల చూపి వారు అకస్మాత్తుగా నిద్రలోనే ఈనెల 17వ తేదీన మరణించినారు. 10 దినములు అయినది. వారికి వయసు 53 సంవత్సరాలుమాత్రమే. అయినప్పటికి ఈచిన్నతనములోనే వారు అకాలమృతి పొందినారు. గత 20 సంవత్సరముల నుండి షన్ముఖంగారు నాకు తెలుసును. వెల్లూరు, తిరుచినాపల్లి జైళ్ళలో నన్నిహితముగా జీవించుచూ వచ్చినాము. తరువాత 1937, 1946-52 వరకు వారు నాతోకూడా ఎసెంబ్లీలో ఉంటూ వచ్చినారు. 1952 ఎన్నికలలో కందుకూరు తాలూకానుంచి వారు ఎన్నుకొనబడ్డారు. 1955 లో వెంకటగిరినుంచి ఎన్నుకోబడ్డారు. ఈ 20 సంవత్సరాల పరిచయములో వారు ఎప్పుడుగాని పరుష వాక్కులను చెప్పడంగాని, ఆగ్రహంగా ఉండడముగాని నాకు తెలియదు. నిజముగా వారు అత్యంత శాంతస్వభావులని చెప్పవచ్చును. తీవ్రముగా మాట్లాడవలసిన తరుణములలోకూడా వారు అత్యంత శాంతంగా సరళంగా మాట్లాడేవారు. వారిలోఎప్పుడూ కోపము కనబడేదికాదు. ఒకసారైనా వారు కోపపడినది నాకు తెలియదు. S. S. L. C. వరకు చదివి టీచరుగా ఉండి అదిమానుకొని రాజకీయాలలో ప్రవేశించినారు. 1936 నుండి ఈయన ప్రజా జీవితములో హరిజనుల విషయములో శ్రద్ధాభక్తులతో నిగర్వంగా నిరాడంబరముగా ఉండి పని

చేసినారు. అసెంబ్లీలోకూడా తక్కువగా మాట్లాడేవారు. ప్రతివిషయములలో మాట్లాడేవారుకాదు. ఏవిషయములోనైనా ఆసక్తితో మాట్లాడేవారు. వారు ఇవిఅన్నీ కాకుండా చాలామందికి తెలియకపోవచ్చును—కవిత్వాన్ని చెప్పగలవారు. హరికథల మాదిరిగా హరిజనులవిషయములను గురించి చెప్పేవారు.

ఒకసారి వెల్లూరు జైలులో వారురచించినపద్యాలు పాటలు, వారే పాడిని వినిపించారు. ఒక హరికథా కాలక్షేపం మాదిరిగా చక్కనైనటువంటి గొంతుతో శ్రావ్యంగా ఆ పద్యాలన్నీగూడా వినిపించినారు. వారు నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీకి జనరల్ సెక్రటరీగాకూడా కొంతకాలం పనిచేసినారు. వారు యింత చిన్న వయస్సులోనే—53 వ సంవత్సరంలోనే—మరణిస్తారని యెవరుకూడా అనుకో నేలేదు. బాగుపడి మళ్ళీ అసెంబ్లీకి వస్తారనే అందరము యెదురుచూస్తూ వచ్చి నాము. బాగైనది యింటికి పోతున్నారు అని అనుకుంటున్న తరుణంలో నిద్ర లోనే వారు మరణించినారంటే—దీనికంతా మన చేతుల్లోయేమీ లేదనిపిస్తూ ఉంటుంది. అందువల్ల వారియొక్క అకాలమరణానికి వారి కుటుంబానికి సానుతాపం చెప్పవలసిన ఆవశ్యకత ఉన్నది. 1937 నుంచి వరుసగా విరామం లేకుండా వారు అసెంబ్లీలో పనిచేస్తూ వచ్చారు.

వెంకటగిరిలో నిలచినా కందుకూరులో నిలచినా యెక్కువ మెజారిటీతో వారు గెల్చినారు. మొత్తంమీద సరళ స్వభావులై పనిచేస్తున్నట్టి వారు పోయి నారంటే అది ఆ జిల్లాకేకాకుండా ఆంధ్రదేశానికంతాకూడా తీరని నష్టం అని నేను భావిస్తూ దుఃఖకరమైనట్టి యీ ప్రతిపాదనను చేస్తూవున్నాను.

Sri P. SUNDARAYYA:—అధ్యక్షా! మనం యీ రోజు మరొక సంతాప తీర్మానంకూడా చేయవలసిన పరిస్థితి వచ్చింది. శ్రీ షణ్ముఖంగారిని నేనుకూడా 1936 నుంచీ యెరుగుదును. నెల్లూరులో కాంగ్రెసు ఉద్యమంలో పనిచేస్తూ వున్నప్పుడు వారుకూడా ప్రజాసేవలో, ముఖ్యంగా వెంకటగిరి జమీను రైతులయొక్క సమస్యలను తీసుకుని పనిచేస్తూ ఉండేవారు. ఆరీతిగా వారితో పరిచయం కల్గింది. తర్వాత యీ మధ్యనే యీ శాసనసభకు యెన్నుకో బడిన తర్వాతనే మరల వారిని ఒక 10–15 సంవత్సరముల తరువాత కలుసు కోవడం జరిగింది. పాతపరిచయాన్ని యిద్దరమూ జ్ఞాపకం చేసుకున్నప్పుడు ప్రజాసేవ చెయ్యాలనే ఆకాంక్షను మరొక పర్యాయం వెలిబుచ్చారు. ఆకస్మికంగా వారికి జబ్బుచేసినది. ఆరోజున 'యెట్లున్నదంటే'—'అంత బాగులేదని' వారన్నారు. కానీ మామూలుగా బాగులేదని అనుకున్నాము గానీ, యీరకంగా తీవ్రంగా పరిణమిస్తుందని అనుకోలేదు. అందుచేత వారి మరణానికి కూడా నా హృద యపూర్వకమైన సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి కూడా సాను భూతి తెలియజేయాలని కోరుతున్నాను.

* **Sri S. VEMAYYA:**—అధ్యక్షా! సభానాయకులు ప్రతిపాదించిన యీ సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి మన సభద్వారా యీ సానుభూతిని పంపించే విషయంలో షణ్ముఖంగారితో ముఖ్యంగా నేను ప్రాథమిక పాఠశాలనుండి హైస్కూలుకు పోయినప్పుడు 1933 వ సంవత్సరం నుంచి నాకు పరిచయం. వారు లోయదుర్గేడు టీచరుగా Elementary School ల్లో పని చేస్తూ వుండేవారు. వారు వ్రాసినటువంటి పద్యాలుగానీ పాటలుగానీ ముఖ్యంగా అస్పృశ్యత నివారణకొరకు వారు చాలాపాటుపడ్డారు. 1920 ఆ ప్రాంతములో

నందనారు అనే హరికథ చెప్పిన సందర్భంలో భాగవతార్ అనే బిరుదు కూడా సంపాదించుకున్నారు. వారు సభానాయకులు చెప్పినట్లుగా 1936 నుండి యిప్పటి వరకు బహుశా కోటిరెడ్డిగారి తర్వాత రెండవవారుగా యీ శాసనసభల్లో వుండడంలో వస్తారనిచెప్పి నేను అనుకొంటాను. వారిని 16వ తేదీన విచారించ డంలో కులాసాగావున్నది, యింటికి పోవచ్చునని విన్నాను. 17వ తేదీ రాత్రి తెల్లవారు ఝామున 3 గంటలకే చనిపోవడం ఆ తర్వాత వారి భౌతికదేహాన్ని వెంకటగిరికి తీసుకొని పోవడం జరిగింది. వారి మరణంవల్ల మన శాసనసభకు లోటేకాకుండా ముఖ్యంగా హరిజనులకు వారిసేవ యింకెంతైనా అవసరం వుండేది. వారు మనమధ్య లేకుండాపోవటానికి నేను సంతాపం వెల్లడిస్తూ వారి కుటుంబానికి వారి ఆత్మకు శాంతి కలుగులాగున నేను యింతటితో విరమిస్తు న్నాను.

* Sri R. B. RAMAKRISHNA RAJU :— అధ్యక్షా! కాంగ్రెసు చరిత్ర తెలిసినవారికి యెవరికిగానీ కమతం షణ్ముఖంగారిని మరిచిపోవడం సాధ్యం గాదు. 1936వ సంవత్సరంలో కాంగ్రెసుకున్ను అప్పుడు అధికారంలో వున్నటు వంటి ప్రభుత్వానికీ జరిగినటువంటి పోరాటం ఒక ప్రమాదమైన విషయం. అందులో పాల్గొన్నవారిని మరచిపోవడం మనకు సాధ్యంకాని విషయం. ఆరోజులలో వెంకట గిరి సంస్థానంలో అక్కడ జరుగుతున్నటువంటి సంఘర్షణ యింత అంత అని చెప్పడానికి సాధ్యంగాదు. అటువంటి సందర్భంలో అటువంటి బలవత్తరమైన పోటీని గూడా యెదుర్కొని యే విధమైనట్టి జంకు గొంకు లేక యీ కాంగ్రెసు సిద్ధాంతాలను గూర్చి వారు యేప్రకారం ప్రచారం చేసింది, అకాలములో కాంగ్రె సులో పనిచేసే భాగ్యంకల్గినటువంటి మాబోటి వారికికూడా యిపుడుప్రత్యక్షంగా కంటెదుట కనబడుతూఉంది. ఆపోటీల్లో వారు యేవిధంగా కాంగ్రెసును బలపరచి కాంగ్రెసుకు గెలుపు సంపాదించినది మనకు తెలుసు. నెల్లూరుజిల్లాలో గొప్ప కాంగ్రెసు నాయకులున్నారు. మన గోపాలరెడ్డిగారు వారిలో ఒకరు. ఇంకా అక్కడ కాంగ్రెసుకు పాటుపడినవారు అనేకమంది యున్నారు. ఉండినాగూడా, నెల్లూరు జిల్లాలో కమతం షణ్ముఖం అంటే మూర్తిభవించిన కాంగ్రెసు అనేటటు వంటి పేరు వారు సంపాదించు కొన్నారు. అటువంటివారు 1936వ సంవత్సరం మొదలుకొని యీ శాసనసభల్లో మెంబరుగా వుంటూ, వారి కులాలవారికే కాకుండా అన్నికులాలవారికి చేసినటువంటి సేవచాలా ప్రశంసనీయం. అటువంటి వారు యింత చిన్నవయస్సులో చనిపోవడం దేశం యొక్క దౌర్భాగ్యం. అందరూ పోతున్నారు. మనంపోతాం, ఒక దినం. మనం శాశ్వతంగా వుండ బోము. కాబట్టి యిందులోనుండి ఒకనీతి యేదైనా మనం తెలుసుకోవా లంటే చిన్న సమస్యగానీ, పెద్దసమస్యగానీ వచ్చినప్పుడు మనమే చిరస్థాయిగా వుంటాము, మనమే దీనిని అనుభవించబోతాము అనేటటువంటి అభిప్రాయం లేకుండా, యేదోమనం భావిపౌరులకుగాను కష్టపడుతున్నామనే అభిప్రాయాన్ని మనమనస్సులలో ఘట్టిగా ఉంచుకొని, మనయొక్క స్వార్థాన్ని మరచి దేశక్షే మానికై మనమందరం పాటుపడడం ముఖ్యం అనేవిషయం ఇద్దరు మహానుభావుల యొక్క మరణాన్ని గురించి మనం తెలుకోవలసినట్టి ఆదర్శప్రాయమైన నీతులుగా నాకు తోస్తూవుంది. నా యొక్క సంతాపం వారి యొక్క కుటుంబానికి తెలియ చేస్తూ ఇంతటితో విరమిస్తూన్నాను.

Sri S. B. P. PATTABHIRAMA RAO :— అధ్యక్షా ! సభానాయకులు ప్రతిపాదించిన యీ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీ సి షణ్ముఖంగారిని 15 సంవత్సరాలుగా నేనెరుగుదును. ఆయన నేను కలిసి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చాలాకాలం వున్నాం. తరువాత మదరాసు అసెంబ్లీలో నైతే నేం, యీ అసెంబ్లీలో నైతేనేం కలిసివున్నాం. అయితే ఆయన ప్రతిపక్షంలో వున్నప్పటికీ ఆయన బాధ్యతను పూర్తిగా యెరిగి యెంతవరకు ఆయన ఆబాధ్యతను సక్రమంగా నిర్వహించాలో దానిని మాత్రం ఆయన గుర్తెరిగి వున్నవారు. ఎన్నడూకూడా discipline కి వ్యతిరేకంగా సంచరించి యెరుగరు. నేనెరిగినంత వరకు ఆయన యే చిన్నపనిగానీ, పెద్దపనిగానీ సక్రమమైన పద్ధతులలోగాక, మరో పద్ధతిని ఆయన ఆచరించి వుండలేదు. నిజంగా షణ్ముఖం సద్గుణుడని నా ఉద్దేశ్యం. సహృదయుడు. ఇంతలో అకాల మరణం సంభవిస్తుందని నేను అనుకో లేదు. హరిజన నాయకులలో ఉత్తమోత్తమ నాయకుడు. దేశంకోసం, పేద ప్రజానీకం కోసం ఆయన చేసిన సేవ అమోఘం. ఆ మహానుభావుడు ఈ నాడు మనలను వదలి గతించారంటే తెలిసిన వారిలో విచారించని వారుండరు. ఆయన ఆత్మశాంతించుగాక అని భగవంతుని ప్రార్థిస్తూ సభానాయకుని తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Sri V. KURMAYYA:—అధ్యక్షా, షణ్ముఖంగారితో నాకు గత 28 సంవత్సరాల నుంచి పరిచయంకలదు. గాంధీగారి పిలుపువిని ఆయన ఉపాధ్యాయ పదవినివదలి హరిజన ఉద్యమంలో ప్రవేశించి అస్పృశ్యతానివారణ, మద్యపాన నిషేధం, సాంఘికదురలవాట్లను తీర్చిదిద్దడానికి ఆంధ్రరాష్ట్రం అంతటా ప్రచారం చేసినారు. 1934 వ సంవత్సరంలో 7వ ఆదిమ ఆంధ్ర మహాసభకు అధ్యక్షతవహించి 2, 3 సంవత్సరాలు ఆంధ్రరాష్ట్రంలో ప్రచారంచేసి హరిజనులకు సేవచేశారు. తిరువాన్కూరులో హరిజనుల దేవాలయ ప్రవేశం జరిగినపుడు ఆంధ్రదేశంనుంచి హరిజనులు యాత్రగా బయలుదేరి వెళ్ళారు. నెల 17 రోజులు తిరువాన్కూరులో తిరిగినపుడు వారు స్వంతంగా వ్రాసిన మధురమైన పాటలతో హరికథలతో మమ్ములను ఉర్రూతలూగించడమే కాకుండా అతిశ్రావ్యంగా భగవత్కీర్తనచేస్తూ హరిజనసేవ చేసారు. 1936లో కాంగ్రెసు అభ్యర్థిగా నిలబడి నప్పటినుంచి ఇప్పటి వరకు ఓటమిలేకుండా ఆజిల్లాలో ఏమూలపెట్టినా ఆయన తన శిష్యబృందంతో కాంగ్రెసు బలంతో ఓటమిలేకుండా వచ్చారు. షణ్ముఖంగారు, ప్రధానమంత్రి చెప్పినట్లు, సహృదయులు; చాలామంచివారు. జాతివిషయంవచ్చినా, నావంటి వారు దురుసుతనంగా తొందరపడి మంత్రులను సంఘాన్ని ఏమన్నా అనినా, ఆయన మాత్రం ఒక్కమాటకూడా ఎన్నిబాధలలో ఉన్నా దురుసుతనంగా నోటినుండి వచ్చేదికాదు. వారినుంచి సహనం, మంచితనం, రెండువర్గాలకు తగాదావస్తే శాంతంగా పరిష్కరించడం నేర్చుకోవాలి. ఆయనదగ్గరే నేను రాజకీయాలు నేర్చుకున్నాను. ఆయనదగ్గర అధ్యక్షుడుగా ఉండగా వాలంటీరుగా ఉండి ఆయనదగ్గరే పాటలు నేర్చుకున్నాము. ఆయన అనేక జిల్లాల్లో హరికథలు చెప్పారు, పాటలు వ్రాసారు; కవికూడా. హరిజనులలో అంతశ్రావ్యంగా చెప్పే వారు చాలాఅరుదుగా ఉన్నారు. ఇన్నాళ్ళు ఆయన ఓడిపోకుండా వచ్చారంటే అందరి అనుగ్రహం, దయ ఎలా సంపాదించుకున్నారో తెలుస్తుంది. ఒకచిన్న పూరిగుడిసెలో వెలివేయబడిన వాడలో జన్మించి, గాంధీగారి పిలుపువిని ఉపాధ్యాయ వృత్తిని వదలి, తనసేవవల్ల నెల్లూరుజిల్లాకాక ఆంధ్రరాష్ట్రమే మరువ

లేని గొప్పతనం సంపాదించారు షణ్ముఖంగారు. ఆయనచేసిన సేవ మరువలేము. హరిజనులలో ప్రతివారిఇంట ఆయనపేరు మారుమ్రోగుతూ ఉన్నది. హఠాత్తుగా మొన్న ఆంధ్రప్రభలో వార్తపడినప్పుడు ఒక shock వలె జరిగింది. ఎన్నికలైన తరువాత సమావేశానికి వచ్చినప్పుడు 12 గంటలవరకు మాట్లాడుకున్నాము. ఒంటిగంటకు జబ్బుచేసిందని శంకరయ్యగారు వచ్చారు. ఎ. సి. సుబ్బారెడ్డిగారు తనకారులో స్వంతంగా drive చేసికొనివెళ్ళి గవర్నమెంటు హాస్పటలులో join చేశారు. నెల్లూరు ఆస్పత్రిలో చేరినతరువాత కొంతకులాసాగా ఉన్నదని అన్నారు. ఆయన మరణవార్త పిడుగువలె వచ్చిపడింది. ఆమహానుభావుని కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తూ ఆయన ఆత్మకు శాంతికలుగాలని కోరుతూ విరమిస్తున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :— అధ్యక్ష మహాశయా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా అందరూబలపరుస్తున్నాము. షణ్ముఖంగారికి అసెంబ్లీసమావేశంలో ఉండగా జబ్బుచేసిందని అందరూచెప్పారు. జబ్బు ప్రమాదకరమైనదని కూడా అందరికి తెలుసును. కొద్దిగా కోలుకుంటున్న సమయంలో తలవని తలంపుగా చనిపోవడం చాలా విచారకరం. కర్నూలునుంచి వెంకటగిరి వారు వెళ్లారు. అక్కడనుంచి నాకు జాబువ్రాసారు. నేను ఆరవ తేదీ వెంకటగిరి పోయినప్పుడు ఆసుపత్రికిపోయి చూశాను. చాలా కష్టమైన పరిస్థితిలో ఉన్నారు. నన్ను చూడడానికివచ్చిన D. M. O.గారిని పిలిచి Local Fund ఆసుపత్రిలో అనుకూలాలు సరిగ్గాలేవు కాబట్టి నెల్లూరు తన కారులో తీసుకుని వెళ్లవలసిందని కోరాను. ఆదినం సాయంత్రమే నెల్లూరు తీసుకొనివెళ్లి ఆసుపత్రిలో admit చేశారు. నెలరోజులవరకు విచారించుతూనే ఉన్నాను. నయమైపోయింది, ఒకటి రెండు రోజులలో ఇంటికి పోతారని వార్తలు వచ్చాయి. 16 వ తేదీ సాయంత్రం D. M. O. గారి పర్మిషన్ తీసుకున్నారు ; వెళ్లడానికి సన్నద్ధులైనారు. D. M. O. గారు నయమైనదని చెప్పడం, వారికి thanks చెబుతూ జాబు వ్రాయడం కూడా జరిగింది. మరుదినం ఇంటికిపోతారు అనుకున్నాము. Paralysis తో పాటు ఆయనకు heart disease కూడా ఉన్నది. ఇంటికి పోతాం, జబ్బు నయమవుతుందనే ఆనందంతో పడుకున్నవారు ఉదయం తిరిగి లేచే అవకాశం లేకుండా పోవడం విచారకరమైన విషయం. మనుష్యులకు చావు ఎంత దగ్గరగా ఉన్నదో దీనినిబట్టి తెలుస్తుంది. షణ్ముఖంగారి గుణగణాలను గురించి నేను ఎక్కువగా చెప్పను. నాకు కూడా జైలులో వారితో పరిచయం ఉన్నది. కాని గుణాలనుబట్టి కులాలను నిర్ణయిస్తే మొదటికులంలో వస్తారని చెప్పగలను. వీరు చనిపోయినట్లు నేను నెల్లూరులో చెప్పేవరకు చాలామందికి తెలియదు. సూళ్లూరుపేట నుంచి మొదట ఎన్నికఅయిన వ్యక్తి షణ్ముఖంగారు. ఈ వార్తవిన్న ప్రజలు ఆనందాన్ని మరచి విషాదంలో మునిగిపోయారు. శాసనసభలో ఎక్కువ మాట్లాడకపోయినా తనమంచితనం వల్లనే అన్ని పార్టీలవారి ప్రేమను సంపాదించుకున్న వ్యక్తి షణ్ముఖంగారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలి అని కోరుతున్నాను.

Mr. SPEAKER:— శ్రీషణ్ముఖంగారి మరణవార్తవిని నేను చాలా విచారించాను. వారితో నాకుగలపరిచయం మూడు సంవత్సరాలే అయినా ఆయన సత్పురుషుడు అని స్వల్పకాలం పరిచయంఉన్నా గ్రహించుకోగలిగిన మహానుభావుడు.

మితభాషిత్వం, సౌమ్యస్వభావం, సహృదయత్వం మొదలైన ఆయన సద్గుణాలు ఆయనకు శాశ్వతమైన కీర్తినిస్తాయని నానమ్మకం. దేశస్వాతంత్ర్య సమరంలో పాల్గొని హరిజనోద్ధరణకు పాటుబడి ఆయన శాశ్వతమైన కీర్తి గడించుకొన్నాడు. అకాలమృత్యువు వచ్చినా ఆయనకీర్తి శాశ్వతంగా ఉంటుంది. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిచేకూర్చాలని నేను ప్రార్థిస్తున్నాను. సంతాప సూచకంగా రెండునిమిషాల కాలం మనమందరం నిలబడుదాము.

The resolution was carried nem con, all the Members standing.

(3) Death of Sri Battena Perumal Naidu, ex-Member Madras Legislative Assembly.

The Hon. Dr. B. GOPALA REDDI:—I move Sir, that

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Battena Perumal Naidu, who was a member of Madras Assembly from 1937–39 and 1946–1952 and conveys its deep sense of sympathy to the members of his bereaved family."

శ్రీ బత్తెన పెరుమాళ్లు నాయుడుగారు నెల్లూరు జిల్లాకు సంబంధించినంత వరకు పెద్దరికాన్ని సంపాదించుకొని **Elderly Statesman** గా వ్యవహరిస్తూ వచ్చారు. వారికి దాదాపు ౭౦ సంవత్సరములు వయస్సువచ్చినది. రాజకీయా లకు సంబంధించినంతవరకు వారిని గొప్పయోధునిగా చెప్పుకోవచ్చును. వారు తాలూకా బోర్డులోను, జిల్లా బోర్డులోను, కేంద్ర అసెంబ్లీలోను ౧౯౨౬ నుండి ౧౯౩౦ వరకు సభ్యుడుగా వున్నారు. వారు ౧౯౩౭లో వెంకటగిరి రాజాగారిని కూడ ఎదుర్కొనవలసివచ్చినది. జమీందారీ వ్యతిరేక ఉద్యమము నడుస్తున్నప్పుడు వారు దానికి నాయకత్వమువహించి ఎంతోకష్టపడి పనిచేసినారు. వారు వయస్సులో పెద్ద వారైనను బలహీనమైన దేహము గలవారైనప్పటికి ఎంతోసాహసంతో, ఉత్సాహంతో రాజకీయాల్లోపాల్గొని ప్రజలఆదరాభిమానములను చూరగొన్నారు. నేనెప్పు డైనా ఊరికినేగాని, మంత్రిగా గాని కందుకూరు డివిజనుకుపోతే ఆయన నా వెంట లేనిదే ఎప్పుడూకూడ పర్యటనచేసి యుండలేదు. దర్శి, కందుకూరు తాలూకాలలో అన్నిగ్రామాలలోని పెద్దలతోను, పిన్నలతోను వారు ఎంతో పరిచయము కలిగించు కున్నారు. వారు నీటి పారుదల ప్రాజెక్టుల విషయములో ఇంజనీయర్లతోను, మంత్రులతోను సంప్రదించి వాటి యందు ఎంతో అభిరుచి చూపించి ఎంతో ఉత్సాహంతో పనులు జరిపించి ప్రజలకు ఎంతో సేవచేసి ఉన్నారు. ఇప్పుడు కందుకూరు తాలూకాలో రాళ్లపాడు స్కీము పని చురుకుగా సాగుతున్నదంటే, అందుకు నూటికి తొంబదిపాళ్లు వారికృషే కారణము అయివున్నది. యాకూబ్ హుస్సేన్‌గారితో కలసి ౧౯౩౭ లో నేను అక్కడికి పోయినపుడు రాళ్లపాడు ప్రాజెక్టును, రెడ్డికాలువను చూచినట్లు జ్ఞాపకము ఉన్నది. ఈ నీటి పారుదల ప్రాజెక్టుల విషయములో వారు ఎంతో శ్రద్ధవహించి పని చేసినట్లు అందరూ కూడా చెప్పుతూ ఉంటారు. వారు జిల్లా కాంగ్రెసు కమిటీకి ప్రెసిడెంటుగా కూడా ఉన్నారు. ౧౯౨౬ నుండి ౧౯౩౦ వరకు గుంటూరు, నెల్లూరు జిల్లాల తరఫున కేంద్ర అసెంబ్లీలో ప్రతినిధిగా కూడా ఉన్నారు. బ్రిటీషువారి హయాములో స్వరాజ్య పార్టీకి మోతీలాల్ నెహ్రూగారు అధ్యక్షులుగా ఉన్నారు. ఆ పార్టీలో శ్రీనివాస అయ్యంగార్ మొదలగు అనేక మంది ఉద్దండులు ఆపార్టీలో

సభ్యులుగా ఉన్నటువంటి సమయములో పెరుమాళ్లు నాయుడుగారు కూడా అందులో సభ్యుడుగా ఉండడము తటస్థించింది. వారు ఎప్పుడూ కూడా మోతీలాల్ నెహ్రూగారు చూపించిన కార్యవిధానములోను వారి ప్రసంగములలోను ఎంతయో ఉత్సాహము చూపుతూ ఉండేవారు. ౧౯౩౭ లో కాంగ్రెసు పార్టీ, జస్టిస్ పార్టీని ఎదుర్కొనవలసిన అవసరము వచ్చినది. అప్పుడు కందుకూరు డివిజనుకు అభ్యర్థిగా నిలుచుటకు ఎవరూ ముందుకు రాలేదు. ఆ డివిజనుకు వెంకటగిరి రాజాగారు జస్టిస్ పార్టీ తరఫున అభ్యర్థిగా నిలబడినారు. ఈ తాలూకాలలో రాజాగారికి ౨౦౦ గ్రామములలో మెజారిటీ ఉన్నది. ఈ మెజారిటీని చూచి చాలా మంది నిలబడుటకు వెనుకంజ వేశారు. అటువంటి సమయములో నేను, సాంబమూర్తిగారు ఒకరోజు మధ్యాన్నము పెరుమాళ్లు నాయుడుగారికి తెలియకుండా వారి గ్రామము అయిన నందలపూరుకు వెళ్లి, మీరు అభ్యర్థిగా నిలుచుంటారా అని అడిగినాము. మీరు నిలబడమంటే తప్పకుండా నిలబడుతానని చాలా ధైర్యముగా వారు జవాబు చెప్పారు. వారి ధైర్యమును చూస్తేమాకు చాలా ఆశ్చర్యము జరిగినది. ఆరోజులలో జస్టిస్‌పార్టీవారు మంచి బలంగా, చాలా శక్తివంతంగా ఉండేవారు. ఆ రోజులలో జిల్లాబోర్డులను తదితర సంస్థలన్నీ కూడా వారిచేతులలోనే ఉన్నవి. సామాన్యమైన కుటుంబీకుడు అయిన నాయుడుగారు వెంకటగిరి రాజాగారిని ఎదుర్కొనడము చాలా కష్టసాధ్యమైన విషయము. తరువాత కొంత కాలమునకు ఎన్నికలు జరిగినవి. అందులో వెంకటగిరి రాజాగారు ఓడి పోవడము, నాయుడుగారు గెలువడము సంభవించింది.

జమీందారీ ఉద్యమమునకు సంబంధించినంతవరకు విశ్వనాథ, దాస్‌గారు రంగాగారు, పెరుమాళ్లు నాయుడు గారు ఎంతో శ్రద్ధవహించి పనిచేస్తూవచ్చారు. నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు వారిని గొప్ప యోధులుగా చెప్పుకొనవచ్చును. వారి హయాములో తాలూకాబోర్డులో చాలా అల్లరులు జరిగినవి. ఆ విషయములు కొండయ్య నాయుడుగారికి తెలియక పోవచ్చును. వారు అప్పుడు చాలా చిన్న వయస్సులో యున్నారు. అప్పుడు అబ్బయ్య నాయుడు గారు, పెరుమాళ్లు నాయుడుగారల మధ్య తగాదాలు చాలా ప్రసిద్ధిగా ఉండేవి. శ్రీ పెరుమాళ్లు నాయుడుగారు చాలా కాలము జిల్లాబోర్డులో సభ్యుడుగా కూడా ఉన్నారు. దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాల తరుపున వారు వాస్తవమైన ప్రతినిధిగా ఉన్నారు. ఆ తాలూకాలలోని ప్రజలకు వారు ఎంతో ఆప్తుడుగా, బంధువుడుగా ఉంటూ వచ్చినారు. అటువంటివారు మొన్న తొమ్మిదవ తేదీనాడు నందలపూరులో మరణించినారని వారి కుమారుడు వ్రాసినారు. అదిచూచినంతనే నాకు ఎంతో దుఃఖము వచ్చినది. వారు మనకందరికంటే పెద్దవారు, ఆప్తులు, అన్నివిషయములలోనూ మనకు ఎన్నో హితవులు చెబుతూ వచ్చినవారు. జబ్బుగా ఉన్నారనే విషయము మనకు తెలియగానే, హఠాత్తుగా మరణించినారనే వార్తవినడము తటస్థించింది.

వారు రెండు పర్యాయములు మద్రాసు అసెంబ్లీలో సభ్యుడుగాను, ఒక పర్యాయము కేంద్ర అసెంబ్లీ సభ్యుడుగాను ఉన్నారు. వారిమరణమునకు ఈ సభవారు సంతాపము తెలియజేయడము న్యాయము. వారు ప్రస్తుతము శాసన సభ్యుడుగా లేకపోయినా కూడా, ఇదివరకు ఎంతోకాలం శాసన సభ్యుడుగా ఉంటూ శ్రమించి కీర్తిని సంపాదించినారు. అటువంటి వారి ఆత్మకు శాంతి చేకూరుగాక అని మనము అందరము కోరవలసి ఉన్నది.

Sri P. SUNDARAYYA :— అధ్యక్షా, శ్రీ బత్తెన పెరుమాళ్లు నాయుడుగారి మరణమునకు సంతాపమును తెలుపుతూ సభానాయకుడు ప్రవేశ పెట్టిన తీర్మానమును మేము బలపరుస్తున్నాము.

నేను ౧౯౩౬ నుండి ౧౯౩౯ వరకు నెల్లూరు కాంగ్రెసులో ఉండి పనిచేసినప్పుడు పెరుమాళ్లునాయుడుగారితో నాకు ఎక్కువ పరిచయము ఉన్నది. జిల్లాబోర్డుకు అభ్యర్థులను నిలబెట్టడము విషయంలో వారితోపాటు ౩, ౪ తాలూకాలు తిరగడమువల్లనూ పరిచయము ఎక్కువ అయినది. తరువాత మా మార్గములు వేరు అయినా, వారికి తోచిన రీతిగా వారు ప్రజాసేవ చేస్తూండడము, మాకు తోచిన రీతిగా మేము ప్రజాసేవ చేస్తూండడము జరుగుతున్నది. అటువంటి వారిమరణమునకు పరితాపము తెలుపుతూ వారియొక్క ఆత్మకు శాంతి చేకూరుగాక అని మనము అందరము కోరవలసి ఉన్నది.

* **Sri R. B. RAMAKRISHNAM RAJU** :— అధ్యక్షా ! నేడు ఒక దుర్దినముగా పరిణమించడము మనయొక్క దౌర్భాగ్యము.

తెప్పలుగ చెఱువు నిండిన
కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ !

అనేపద్యము మనకందరికీ తెలుసును. కాంగ్రెసుయొక్క పేరు ప్రతిష్టలు ఈ దినము చాలా ఉచ్ఛస్థితిలో ఉన్నవి. ఇప్పుడు కాంగ్రెసులో చేరి, కాంగ్రెసువాడు అనిపించుకోవడము ఏమీ గొప్పకాదు. మనదేశమునకు స్వాతంత్ర్యమురాక ముందు కాంగ్రెసువారు ప్రభుత్వముతో పోరాడవలసి వచ్చిన సమయములో ఎన్ని కష్టములు వచ్చినను, వాటినన్నింటిని భరించి ధైర్యముతో ఉండవలసిన సమయములో ఏ ముగ్గురిని గురించి సంతాపము తెలియజేస్తున్నామో ఆముగ్గురు కూడా కాంగ్రెసులో అఖండమైన సేవచేసి దేశసౌభాగ్యముకోసము పాటుపడిన వారే. పెరుమాళ్లునాయుడుగారు అందరికంటె ఎక్కువ దేశసేవచేసినారని చెప్పవచ్చును. వారినిఎరుగని వారెవ్వరూలేరు. నేను 1946 మొదలు 1952 వరకు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు నాయందు వారు అవ్యాజమైన ప్రేమచూపించేవారు. వారు ఎప్పుడు మద్రాసు వచ్చినా నన్ను చూడకుండా పోయేవారుకాదు. ప్రతిదినము వారినిచూచే భాగ్యము నాకు కలుగుతు వచ్చినది. వారినిచూస్తేగాని వారిలో ఎంత సౌమ్యత ఉన్నదో మనకు బోధపడదు. వారినిచూస్తే వారుగట్టిగా మాట్లాడగలరా అని మనకు సందేహము కలుగుతుంది. వారు అంతసౌమ్యస్వభావము గలవారు. ఇటువంటివారు దేశానికి అమూల్యమైనసేవచేసి పరమపదించినందుకు మనకందరికీ విషాదం కలిగినా, వారుమాత్రం కృతార్థులైనట్లు మనము ఎంచవలసినదే. వారుమనదేశములో ఉద్భవించినందుకు దేశమునకు సేవచేసినారు. ఆసేవాఫలితం మనమింకను అనుభవిస్తున్నాము. వారి ఆత్మకు శాంతికలుగుగాక అనిమనము కోరవలసిఉన్నది.

Mr. SPEAKER :—ప్రజాసేవలోనూ, దేశసేవలోను పవిత్రము చేసుకొని, తన జీవితమును అదర్శప్రాయంగా చేసి, మనలను విడిచిపెట్టి పెరుమాళ్ళు నాయుడుగారు దివంగతులైనందుకు నేనుకూడా నా సంతాపము తెలియజేస్తున్నాను.

The resolution was carried nem con, all the Members standing.

The Hon. Sri B. GOPALA REDDI :—Sir, the House may be adjourned for to-day.

Mr. SPEAKER :—I adjourn the House to 8–30 A. M., tomorrow.

The House then adjourned.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

1. Report of the Non-official Committee Constituted to enquire into the working of the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951.
2. The Andhra Inams (Assessment) Rules, 1955—(G. O. Ms. No. 2803 Revenue dated 27-12-1955).
3. Andhra Public Service Commission Regulations—Posts of Deputy Panchayat Officers in Andhra Panchayat Subordinate Service—Brought within the purview of Commission—Regulations Amended. (G. O. Ms. No. 221 Home (Services-A) dated 31-1-1956).
4. Accounts—Appropriation Accounts of Government of Madras for 1952-53 and Audit Report 1954 and Finance Accounts for 1952-53 and Audit Report 1953.

Issued—1-1-1957.



ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

TUESDAY, THE 28TH FEBRUARY 1956

VOLUME II - No. 2.

CONTENTS

PRINTED BY SREE KRISHNA PRINTING PRESS, KAKINADA

FOR THE SUPERINTENDENT,

ANDHRA GOVERNMENT PRESS,

KURNOOL.

PRICE. 6 *Annas.*

ANDHRA LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 28th February, 1956.

The House met in the Assembly Hall, Kurnool, at half past eight of the clock, Mr. Speaker (Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

—+*+—

I—QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS.

Census enumerators for the Census of 1951 in Andhra districts.

354—

* 47 Q–Sri P. GOPALAKRISHNA REDDI :—(Put by Sri P. Ranga Reddi) Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Census enumerators for the Census of 1951 in Andhra districts have been paid the remuneration due to them;

(b) if not, the arrears of remuneration pending disbursement; and

(c) when the entire amount is proposed to be disbursed ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) A small number of enumerators employed for the census work during 1951 in the Districts of Visakhapatnam, Nellore, Chittoor, Guntur, Cuddapah, Kurnool and Anantapur have not yet been paid the remuneration due to them as their whereabouts are not traceable. The payment of the entire remuneration to the enumerators was completed in the remaining districts.

(b) The arrears of remuneration pending disbursement are as follows :—

Visakhapatnam	Rs. 32–14–0
Nellore	56– 0–0
Chittoor	3– 0–0
Guntur	58– 0–0
Cuddapah	83– 9–0
Kurnool	669– 0–0
Anantapur	26– 0–0

(c) Though the chances of finding out the whereabouts of the enumerators to whom the remuneration is due are meagre, the Collectors concerned are taking steps to find out their correct addresses and to disburse the amount.

Sri G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, ఈ ప్రశ్న యిది వరకు రెండుమూడుసార్లు అసెంబ్లీలో వచ్చింది. ఎన్యూమరేటరులకు తొందరగా డబ్బు యిస్తామని ప్రభుత్వమువారు చెప్పియున్నారు. అది నిర్లక్ష్యం వల్లనే జరిగిందో మరెందువల్ల జరిగిందో. ఎన్యూమరేషన్ చేసినవారు ప్రభుత్వోద్యోగులే కాబట్టి వారి ఎడ్రసులు ప్రభుత్వానికి తెలిసేఉండును. సత్వరం యిప్పుడైనా యివ్వటానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— ఇది మొత్తం 800 రు॥లు. అని యివ్వవలసినవాళ్ళకు యివ్వాలనే మా ఉద్దేశ్యం. దాచుకోవాలనికాదు, వారి ఎడ్రసులు మీదగ్గర ఏమైనా ఉంటే దయచేసి పంపించండి. తప్పకుండా యిస్తాము.

Sri P. RANGA REDDI:—వారి చిరునామాలు తెలియలేదని చెప్పారు ముఖ్యమంత్రిగారు. అందుచేత యింతవరకు డబ్బు ముట్టనటువంటి వారికి చిరునామాలు తెలియచేసినట్లయితే వారికి యివ్వబడుతుందని ఒక పత్రికా ప్రకటనచేసి యింతటితో యీ సమస్యను ఉదయించకుండా చేస్తారా ముఖ్యమంత్రిగారు ?

The Hon. Dr. B. GOPALA REDDI :— చేయడానికి మాకు ఆక్షేపణ లేదు. కాని దానికయ్యే ఖర్చు వాళ్ళక్రింద ఖర్చు వ్రాయమంటారా ?

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఎన్యూమరేటర్సుగా స్కూలు టీచర్సును అపాయింటు చేసేటప్పుడు వాళ్ళు ఆపనినుంచి సెలవలలో బయటకు పోకుండా విధిగా ఎన్యూమరేటరుగానే ఉండవలసి వస్తున్నది. అదేమైనా ఆలోచిస్తారండీ ?

Mr. SPEAKER :— That question does not arise. It is only payment of remuneration that is before the House now. You are going into the advisability of appointing as enumerators other persons. It is a different thing from the payment of remunertion.

Sri VAVILALA GOPALA KRISHNAYYA :—అసలు వాళ్ళుకూడా దాంట్లోనే ఉన్నారు కదండీ. అందువల్ల వాళ్లుకూడా ఎన్యూమరేషన్‌లో ఉన్నారు. ఎన్యూమరేటర్సుగా వున్నటువంటి వాళ్ళలో వాళ్ళుకూడా వున్నారు. వాళ్ళకు డబ్బురాలేదు. రెండోది వాళ్ళకు సెలవురోజుల్లో కూడా ఎక్కడకి వెళ్ళడానికి వీలులేకుండా యీపనికి నిర్ణయిస్తున్నారు. అది యింతటినుంచైనా మానుకుంటారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— ఒక్కొక్కసారి జాతీయ లాభంకోసం చేస్తున్నటువంటిపని. ఈ సెన్సస్ ప్రతి సంవత్సరమూ జరిగేపనికాదు. ఏ పదేళ్ళకో ఒకసారి జరుగుతుంది. ఆ సెలవుల్లో అక్కడనే వూళ్ళోకూడా వుంటే ఏమీ పరవాలేదు.

Remodelling of the sluices and the channels of Kanigiri Reservoir in Nellore district.

355—

* 220 Q.—Sri B. RAMAKRISHNA REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether there is any proposal to remodel the sluices and the channels of Kanigiri Reservoir in Nellore district; and

(b) if so, when it will be executed ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) Yes.

(b) The Special Chief Engineer (Irrigation) has been instructed to take up the work, and to submit a report to the Government within six months.

Sri B. SANKARAIAH :—Re-model చేయనందువల్ల కాస గ్రామాలలోనివారు చాలమంది నష్టపడుచున్నారు. యిది ప్లానింగ్ బోర్డులో కూడ చాలాసార్లు తీర్మానాలు చేసి పంపించటము జరిగింది. ఇంతవరకు సరిగా తగినచర్య తీసుకొనడంలేదు. చిన్నచిన్నవికూడా కొన్ని separate గా పంపించినప్పటికీ కూడా వాటిని యింతవరకు ప్రారంభించలేదు. అందువల్ల వెంటనే ప్రారంభిస్తారని ఆశిస్తున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఆరునెలలలోపల దీనిని గురించి రిపోర్టు పంపమని చెప్పాము. చర్య తీసుకున్నాము. తప్పకుండా అవుతుంది యీసారి.

Assignment of house-sites to Lambadi families of Kamavaripalem village.

356—

(c) No dramatic associations have applied so far.

(d) Nil.

Land cultivated by water pumps.

7—

421 Q.—Sri S. VEMAYYA:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of ryots who own water pumps and who are in occupation of lands at the disposal of the Government at Kolleru of West Godavari in Fasli 1364; and

(b) the extent of land cultivated by them in that Fasli year?

7 421—

A—(a) Twenty-seven.

(b) Five thousand, three hundred and sixty-two acres.

Urban Panchayats in the State.

8—

464 Q.—Sri N. C. SESHADRI:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) Which are the 17 selected Urban Panchayats which were classified separately for purposes of Planning;

(b) the basis on which they were classified separately;

(c) the total amounts sought by those Panchayats by way of (1) loans, (2) grant; and

(d) the action taken by the Government in the matter?

8 464—

A.—(a) The following are the 17 selected Urban Panchayats classified separately for puposes of planning:—

Name of Panchayat.	District.
1. Dharmavaram ...	Anantapur.
2. Gooty	
3. Uravakonda	
4. Kadiri	
5. Rayadurg	
6. Kalahasti	Chittoor.
7. Madanapalli	
8. Samalkot	East Godavari
9. Mandapeta	
10. Ramachandrapuram ...	Do.
11. Tuni	

12. Narasapur	... ...	West Godavari.
13. Tanuku	... ...	
14. Mangalagiri	... ...	Guntur
15. Ponnur	... ...	
16. Nidubrolu	... ...	
17. Sattenapalli	... ...	

(b) They were classified on the basis of their importance, population and income.

(c) *Loans*—Rs. 86,99,600 *and Grants* Rs. 34,78,900.

(d) The plans submitted by the Panchayats are being reviewed by the Government.

Veterinary Vaccinators' Posts under Rinderpest Schemes.

9—
531 Q. Sri M. RAJARAM:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of candidates selected for Veterinary Vaccinators' posts under the Rinderpest Schemes in Anantapur district during 1954-55;

(b) the number out of them selected.

(i) from the Department, and

(ii) the number from outside;

(c) the required qualifications for this posts;

(d) by whom the selection of candidates was conducted; and

(e) the communities to which the Selected Veterinary Vaccinators belong?

9— 153
A—The information is furnished below:—

(a) Twenty.

(b) (i) Five.

(ii) Fifteen.

(c) The candidate should have studied up to IV Form.

(d) District Veterinary Officer, Anantapur.

(e)

Scheduled Castes	... ...	3
Muslims	... ...	9
Backward Classes	... ...	6
Others	... ...	2
Total	...	20

[*Note* :—An asterisk * at the commencement of a speech denotes revision by the Member]

II ADJOURNMENT MOTIONS Re :

1. Implementation of the Andhra Land Reforms Committee Report.

Mr. SPEAKER :—Sri P. Narasimhappa Rao has given notice of the following adjournment motion :—

"This House do stand adjourned to discuss an urgent matter of public importance that the Government have not come with their proposals on land reforms though the Government have received the report of the Andhra Land Reforms Committee three months back, and the Government have not protected the unjust evictions of the poor peasants by the land lords in contemplation of the Land Reforms."

Sri P. NARASIMHAPPARAO :— అధ్యక్షా ! రైతులకు ముందు కొంత వఱకూ సాగు హక్కైనా ఉండేటట్లు చేస్తామని ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు కొన్ని పత్రికలలో చూచాం. ఈ Land Reforms Bill ఈ మీటింగులో పెడతామన్నారు. ఇదివఱకు papers లో కూడా వేశారు. ఎన్నో వేల ఎకరాలలో భూస్వాములు, రైతులు పూర్తిగా శిస్తులిచ్చినాసరే భూములలో ఉండకుండా evict చేస్తున్నారు. అల్లాలేకుండా కొంతవఱకూ రైతుకు సాగుహక్కు ఉండేటట్లుగా కాపాడవలసిందనీ, బిల్లు రూపంలోనో ఇంకో విధంగానో protection ఇవ్వవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను. ఆఖరికి Paper మూలంగా statement ఇచ్చినా కొంతవఱకూ రైతుహక్కులు కాపాడడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అల్లాచేయవలసిందని కోరుతున్నాను.

The Hon. Sri K. CHANDRAMOULI :— అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు అప్పారావుగారు చెప్పిన విషయంలో సత్యంలేదు. ఈ March నెలలో బిల్లుపెడతామని ఇదివఱకెప్పుడూ చెప్పలేదు. సాధ్యమైనంత వఱకూ April నెలలో తీసుకురావడానికి ప్రయత్నంచేస్తామని మాత్రమే చెప్పిఉన్నాము. దాన్ని గురించి పరిశీలన జరుగుతోంది. Report రాగానే వెంటనే బిల్లురూపంగా తీసుకురావాలంటే సాధ్యమైనటువంటి పనికాదు. అందువల్ల సాధ్యమైనంత త్వరలో తెచ్చుటకు ప్రయత్నంచేస్తాం.

Mr. SPEAKER :—For the information of the House I may mention that no adjournment motions to censure Government for not bringing any legislation are in order.

Sri PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, Report వచ్చిందని పత్రికలలో వచ్చి రెండునెలలో, మూడునెలలో ఐనది. కనీసం మెంబర్లకైనా ఆ report supply చేస్తారా. అది ప్రభుత్వం ఈపాటికి examine చేసి ఉండవచ్చు. వారు ఎంతవఱకూ accept చేస్తారు, ఎంతవఱకూ చెయ్యరు అనే విషయం అల్లాఉంచి, ఆ report లో ఏమున్నదో తెలుసుకోడానికి అవకాశం ఇచ్చేందుకు report ఐనా వెంటనే సభ్యులకు అందజేస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— అధ్యక్షా, సాధ్యమైనంత తొందరలోనే ఇస్తాం. దాంట్లో ఉన్న ఇబ్బంది ఏమిటంటే, report publish చేస్తూండగానే, immediate గా కొంత action తీసుకోవలసియుంది. లేక పోతే ఎక్కడికక్కడ evictions, transfers, జరుగుతాయి. కాబట్టి Government ఒక నిశ్చయానికి వచ్చి, ఆ report publish చేయడం, దాంతో కూడా immediate గా Bill రూపంలోనో, లేక ordinance మూలంగానో action తీసుకోవలసియుంది. అందువల్ల కొంత ఆలస్యమవుతోంది. ఈలోపున గవర్నమెంటువారు కూడా పరిశీలనచేస్తున్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ report మీద చర్యతీసుకోడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారు.

Sri P. SUNDARAYYA :— Report ప్రకటిస్తుండగానే ఏదో చర్య తీసుకోవాలి. లేకపోతే ఇబ్బంది కల్గుతుందని అన్నారు. Report Submit చేసిన తరువాత మూడునెలలదాకా ఏమీ చర్య తీసుకోకపోబట్టి, report లో ఇదుందో, అదుందో అని చెప్పి భూస్వాములంతా కూడా అన్నిటికీ తయారై, అన్ని రకాలుగా వారు జాగ్రతలో ఉండిపోతున్నారు. అవతల మీరు తీసుకునే చర్య నిరుపయోగమవుతుంది. కాబట్టి తీసుకోవలసిన చర్య వెంటనే తీసుకుని అది ప్రకటిస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :— ఇది చాలా పెద్దసమస్య. కొన్నిలక్షల ఎకరాలకు సంబంధించిన వ్యవహారం. అనేక గ్రామాలలో ఉన్నటువంటి వ్యవహారమంతా కూడా చూచుకోవలసి యుంటుంది. కాబట్టి ఇది ఆట్టే తొందరపడి చేస్తే ప్రయోజనంలేదు. తుణ్ణంగా దీన్ని పరిశీలన చేసిన తరువాత, తీసుకునేటటువంటి చర్య సక్రమంగా ఉండేటట్లుగా మనం చూసుకోవలసి ఉన్నది. అందువల్ల చాలా రహస్యంగా కూడా దీన్ని ఉంచాం. (Loud laughter). త్వరలో దానిమీద చర్య తీసుకోడానికి ప్రయత్నిస్తాం.

2. *Lapse of Local Development Grant of the Planning Commission with respect to Andhra State.*

Mr. SPEAKER :—Sri Vavilala Gopalakrishnayya has give notice of the following adjournment motion :

"This House do stand adjourned to discuss an urgent matter of public importance i. e. the grave situation leading to the lapse of the Local Development grants of the Planning Commission of the Government of India, for want of sufficient time, staff, ministerial and executive and for not making available the controlled material like iron and cement in time."

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా ! మనం First five year plan, end లో ఉన్నాం. వాటికి వచ్చినటువంటి grants కొన్ని ఈ April ఆరంభంలోగానే మనం తీసుకోవాలి. ఉదాహరణకు గుంటూరు

జిల్లాలో ఇంతవఱకూ అంటే, మూడు నెలల పదిహేను రోజుల నుంచి planning office లేదు. సరియైన staff లేదు. శ్రీ మూల కొండయ్యగారిని appoint చేశారు కాని ఆయనకు బదిలీగా వేసిన Deputy Collector రాలేదు కనుక, ఆయన ఛార్జి తీసుకోలేదు. Engineering staff లో ఒక్క ఇంజనీరు ఉన్నాడు. ఆయన 202 works supervise చెయ్యాలి. నలుగురు supervisors మాత్రమే ఉన్నారు. వాళ్ళకు heavy work ఉన్నది. వాళ్ళే cheque measurement ఇవ్వాలి. Bill వ్రాయాలి. వీటన్నింటికి staff ఉండాలి, నెల రోజులలో పని పూర్తికావాలంటే, Staff లేకుండా ఉంది కనుక అంతా నష్టపడుతోంది. Cement కు, ఇనుముకు కోటాలిస్తున్నారుగాని, దాని మీద సరుకు ఇవ్వడంలేదు. Sufficient staff, sufficient transport ఇస్తేనే గాని, మొత్తం lapse అయ్యేటట్లుంది.

Mr. SPEAKER :—You can make your observations on the subject in the budget discussion. You say the Planning Officer was not there for the last six months. The subject matter of an adjournment motion should be a matter of recent occurrence, and so I rule out your adjournment motion.

Sri P. GUNNAYYA :— అధ్యక్షా, on a point of order Sir! ఇప్పుడు ఈ adjournment motion లలో ఎసెంబ్లీలో opposition పార్టీల వారికే ఎక్కువ అవకాశం ఇస్తున్నారు. ఏ ఏ గ్రామాలలో రైతులను భూఖామందులు వెళ్ళగొట్టారో అది గవర్నమెంటు enquire చేస్తారు. శాసనసభలో opposition పార్టీ వాళ్ళకి, independent వారికి ఎక్కువ అవకాశం ఇచ్చి గ్రామాలలో ప్రచారానికి తమరు అవకాశము యివ్వకుండా రూలింగు యిస్తారని కోరుతున్నాను.

III. GOVERNMENT MOTIONS.

(1) Amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939.

The Hon. Sri D. SANJIVAYYA:— Mr. Speaker, Sir, I rise to move:—

"that the following draft amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939 (Published with Revenue Department Notification No. 818, dated the 12th September 1939, at pages 1-5 of the Extraordinary issue of the Fort St. George Gazette dated the 15th September 1939, as subsequently amended), which it is proposed to make in exercise of the powers conferred by sub-sections (4) and (5) of section 3 of the Madras General Sales Tax Act, 1939 (Madras Act IX of 1939) be approved."

DRAFT AMENDMENTS.

PART—I

In the said rules—

1. in sub-rule (2) of rule 4—

(i) in clause (c) the word "and" at the end shall be omitted.

(ii) in clause (d) the word "and" shall be added at the end; and

(iii) after clause (d) the following clause shall be added, namely :—

"(e) raw tobacco (except country variety thereof) whether cured or uncured.

Explanation :—For the purpose of clause (e), country variety of tobacco means variety of tobacco other than "Virginia" and other similar varieties of tobacco".

2. in rule 4-A—

(a) in sub-rule (i) for the proviso the following shall be substituted, namely :—

"Provided that, in the case of goods imported into the State of Andhra either from outside the territory of India or from any other State in India, the tax shall be levied on the first sale effected in the State of Andhra by a seller who is not exempted from taxation under section 3(3), after the import of the said goods into the State of Andhra :

Provided further that, in the case of an assessment made under this sub-rule, the burden of proving that the sale was not the first sale made in the State of Andhra by a person not exempt from taxation under section 3(3) or was not the first sale effected by such a person after the import of the said goods into the State of Andhra, as the case may be, shall lie on the person assessed."

(b) in sub-rule (ii) for the proviso the following shall be substituted, namely :—

"Provided that, in the case of goods imported into the State of Andhra either from outside the territory of India or from any other State in India, the tax shall be levied on the first sale effected in the State of Andhra by a seller who is not exempt from taxation under section 3(3), after the import of the said goods into the State of Andhra :

Provided further that, in the case of an assessment made under this sub-rule, the burden of proving that the sale was not

the first sale made in the State of Andhra by a person not exempt from taxation under section 3(3) or was not the first sale effected by such a person after the import of the said goods into the State of Andhra, as the case may be, shall lie on the person assessed."

3. rule 4-B shall be omitted.

The amendments made in this part shall be deemed to have come into force on the 1st November 1955.

PART-II

In the said rules—

(1) in rule 5-A—

(i) to sub-rule (4), the following proviso shall be added, namely :—

"Provided that nothing contained in this sub-rule shall apply to applications for registration from persons dealing exclusively in any cloth woven on handlooms ;"

(ii) to sub-rule (6), the following proviso shall be added, namely :—

"Provided that nothing contained in this sub-rule shall apply to persons dealing exclusively in any cloth woven on handlooms but such dealers shall produce the registration certificates granted to them for the preceding year on or before the 1st May of the subsequent year and shall get them renewed for the year, until the registration is cancelled;"

(2)(i) the existing Note in Forms A-6 and A-7 shall be re-numbered as Note 1 and the following shall be inserted as Note 2, namely :—

"*Note 2* :—In the case of application for registration by a person dealing exclusively in any cloth woven on handlooms, no payment of any fee for registration is necessary."

(ii) the existing Note in Form A-8 shall be re-numbered as Note 1 and the following shall be inserted as Note 2, namely :—

"*Note 2* :—In the case of grant of certificate to a person dealing exclusively in any cloth woven on handlooms, the assessing authority shall cancel the words "having paid a registration fee of Rs. 6 (rupees six only) "occurring in para 1 above."

The amendments made in this part shall be deemed to have come into force on the 1st April 1954.

PART—III.

The amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939, issued in G. O. No. 723 Finance dated 9th November, 1955 published at pages 600-601 of the Rules Supplement to Part I of the Andhra Gazette dated the 1st December 1955 shall be deemed to have come into force from the commencement of the Madras General Sales Tax (Amendment) Act, 1947 (Madras Act XXV of 1947) so far as they relate to the amendments made by Section 2 of the Madras General Sales Tax (Andhra Amendment) Act, 1954 (Andhra Act XIII of 1954) and the repeal of section 8-B of the Principal Act by section 4 of the said Amendment Act.

By way of explanation I would like to say a few words. The first rule we would like to amend, is rule 4. Rule 4 says: 'Save as provided in rule 2, 'gross turnover' for the purpose of this rule shall be etc., (vi) (a) groundnut. (b) cashew and cotton and so on and so forth. (c) tanned hides, (d) untanned hides and all that. Now we propose to add a new sub-clause (e). That is on account of the fact that we have already enacted a law levying a tax on raw tobacco and of course exempting the country variety. Therefore the present notification is partly consequential. After clause (d) hides and skins, the new clause (e) comes in:

(e) raw tobacco (except country variety thereof) whether cured or uncured.

Explanation: For the purpose of clause (a), country variety of tobacco means variety of tobacco other than 'Virginia' and other similar varieties of tobacco.

Then we next amend rule 4-A. Handspun yarn shall be liable to tax under section 3(1). The first dealer of such yarn. would be exempt from tax under section 3(3).

సుప్రీముకోర్టు జడ్జిమెంటువల్ల outside the State ఉండే dealers వద్ద tax collect చెయ్యడానికి వీలులేదు. ఇప్పుడు మన State లో ఉండేవారి వద్ద మనము tax ను collect చెయ్యవలెను. బొంబాయినుంచి cloth లేక yarn ను import చేస్తే Bombay dealer వద్ద వసూలు చేసేవారము. కాని సుప్రీముకోర్టు జడ్జిమెంటువల్ల మనము ఆవిధముగా చెయ్యలేము. కాబట్టి మన State లో కి import చేసే goods first sales మీద ఈ tax వేసేదానికి provision చేస్తున్నాము.

అదేవిధముగా 4 (b)లో Sub Clause (1) కు ఒక proviso ను చేరుస్తున్నాము.

"Provided that, in the case of goods imported into the State of Andhra either from outside the territory of India or from any other State in India, the tax shall be levied on the first sale effected in the State of Andhra by a seller who is not exempted from taxation under section 3 (3), after the import of the said goods into the State of Andhra" అని.

దానినిబట్టి 1st sale అవునాకాదా అనేవిషయాన్ని వర్తకుడే prove చేసుకోవలసిఉంది. అదేవిధంగా bullion, spices కు కూడా ఇటువంటి నిబంధనపెడుతున్నాము.

చట్టంలోని Section 3 (2)ను సవరించాము కాబట్టి Rule (4)b లోఅవసరంలేదని delete చేస్తున్నాము. తరువాత (5) (A) లో hand loom cloth కు Sales tax exemption ఇచ్చినాము. దానిలో

"Provided that nothing contained in this sub-rule shall apply to applications for registration from persons dealing exclusively in any cloth woven on handlooms;" అని ఉన్నది.

Exclusive గా handloom cloth లో deal చేస్తున్నవారికి Sales tax exemption ఇచ్చినాము. కాబట్టి వారిమీద నిర్బంధము లేకుండా నిబంధన handloom cloth dealers కు వర్తించదని ఈ క్లాజులోఉన్నది. తరువాత

"Provided that nothing contained in this sub-rule shall apply to persons dealing exclusively in any cloth woven on handlooms but such dealers shall produce the registration certificates granted to them for the preceding year on or before the 1st May of the subsequent year and shall get them renewed for the year, until the registration is cancelled." అని ఉన్నది.

తరువాత A (6), A (7) అనే forms ఉన్నవి. వాటిలో రూపాయలు 6/- Registration Fees కట్టవలెనని ఉన్నది. అది handloom cloth dealers కు వర్తించదని Note (2) add చేస్తున్నాము. దానిలో

"The existing Note in Forms A-6 and A-7 shall be re-numbered as Note 1 and the following shall be inserted as Note 2, namely:—

Note 2. In the case of application for registration by a person dealing exclusively in any cloth woven on handlooms, no payment of any fee for registration is necessary." అని ఉన్నది.

తరువాత A (8) లో కూడా 'having paid Registration fees of 6/-' అని ఉన్నది. అదేవిధముగా Note No.(1) మార్చి Note (2) మనము add చేస్తున్నాము.

"Note 2: In the case of grant of certificate to a person dealing exclusively in any cloth woven on handlooms, the assessing

authority shall cancel the words "having paid a registration fee of Rs. 6/- (rupees six only) occurring in para 1 above." The amendments made in this part shall be deemed to have come into force on the 1st April, 1954" అని ఉన్నది.

అంటే 1-4-54 నుండి handloom dealers కు exemption చేసినట్లు ఆవిధముగా చేస్తున్నాము.

"The Amendment to the Madras Sales Tax Act i. e., Part III Turnover and Assessment Rules 1939 issued in G. O. No. 723 Finance dated 9th November 1955 published at pages 600 to 601 of the Rules, Supplement to Part I of the Andhra Gazette dated 1st December 1955 shall be deemed to have come into force from the commencement of the Madras General Sales Act (Amendment Act 1947) (Madras Act XXV of 1947) so far as they relate to the amendments made by Section 2 of the Madras General Sales Tax (Andhra Amendment Act of 1954 (Andhra Act XIII of 1954) and the repeal of Section 8-B of the principal Act by Section 4 of the said Amendment Act." అనిపూర్వము చట్టాన్ని సవరించినాము. కాని అప్పుడు retrospective effect ఇవ్వలేదు. అందువల్ల ఇప్పుడు consequential amendment తీసుకొనివచ్చాము.

Sri PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా, ఆక్టులో ఇవ్వని retrospective effect ను rules ద్వారా చెయ్యడానికి ప్రయత్నించడము ఏవిధముగా ఆమోదించడమో నాకు తెలియకుండా ఉన్నది. Procedural matter ఎట్లాఉన్నా మనకు అత్యంత అవసరం అయినప్పుడు చెయ్యడానికి అభ్యంతరపెట్టాలనే ఉద్దేశం మాకులేదు. 1947 సంవత్సరంనుంచి చట్టం వర్తిస్తుందని retrospective effect తీసుకువస్తున్నా. 1st December 1955 న pass చేసిన ఆక్టు 1947 నుండి వర్తిస్తుందని రూల్సుద్వారా చేస్తున్నాము అనే పద్ధతి సరికాదని నేను మీదృష్టికి తీసుకుని వస్తున్నాను. అలా చేయడానికి అవసరం ఏమివచ్చిందో మంత్రిగారు చెప్పలేదు. అత్యంత అవసరం వచ్చినప్పుడు కొంపలు మునిగి పోయినపుడు, షాహుకార్లు డబ్బు ఎగవేస్తే మంత్రిగారు ఆపుచేస్తే మేము సహాయపడతాము. సవరణలో 1947 నుండి retrospective effect ఇవ్వాలని అన్నారు. ఇది procedural గా సరికాదనే అనుమానం ఉన్నది. అందువల్ల మీదృష్టికి తీసుకొని వస్తున్నాము.

తర్వాత Part I లో 2 వ amendment లో వారు సూచించిందేమిటంటే persons assessed, యీ వ్యాపారస్థుల మీదనే burden of proof ఉన్నదని చెప్పుతున్నారు. ఇది కొత్తదేమీకాదు. పూర్వం రూల్సుప్రకారం కూడా burden of proof వ్యాపారస్థులమీదే ఉన్నది. ఈరోజున వ్యాపారస్థులు సేల్సు టాక్సు ఎగగొట్టుతున్నారని మన అందరికీ తెలుసు. అలా ఎగకొట్టకుండా ఉండే మార్గానికి యిదేమన్నా ఉపయోగపడుతుందాఅంటే ఆ burden of proof వ్యాపా

రస్థులమీద పెట్టినంతమాత్రాన యేమీ ఉపయోగపడదు. వాళ్ళ తప్పుడు రికార్డు లనే మళ్ళీ తీసుకునివచ్చి చూపించి రుజువుచేసుకోవటం లేకపోతే వారి తంటాలు వారు పడటం యీ విధంగా జరిగిపోతుంది. అందువల్ల దీనిద్వారా మన Stateకు లాభంవస్తుందని, ఆదాయంవస్తుందని అనుకోవటం పొరబాటు. అందువల్ల వారు వ్యాపారస్థుల దగ్గిర వసూలుచేస్తున్న Tax అంతా ప్రభుత్వానికి వచ్చేటట్లు చెయ్యాలంటే యితరమార్గాలను ఆలోచించాలి. అందువలన దీనిని serious గా consider చెయ్యకుండా యీవిధంగా రూల్సుద్వారా సవరణతెచ్చి ప్యాసుచేసి నంతమాత్రాన మనస్టేటు ఆదాయం పెరుగదు. శ్రీ పట్టాభిరామారావుగారు యిదివరకు చెప్పారు. "Sales Tax ఖచ్చితంగా వసూలుచేస్తే రెండుకోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుంది గోపాలరెడ్డిగారి" కని. అందుకు మనం పూనుకోలేదు. అప్పుడు చెప్పిన మాటలు అట్లాగే ఉండిపోయినవి. అట్టిప్రయత్నం ఏమీ అగుపడటంలేదు. మనం రూల్సు మార్చేటప్పుడు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఏవిధంగా యీనాడు వ్యాపారస్థులు ఎగ్గొడుతున్నారు అనే విషయాన్ని అరికట్టడానికి వీలు ఉంటుంది అనే విషయాన్ని ఆలోచించి రూల్సు amend చేస్తే బాగుండేది. కానీ ఆ ప్రయత్నం యేమీ అగుపడలేదు. ఏదో administrative difficulty కోసమని రూల్సు తీసుకురావటం ప్రారంభిస్తున్నది. అసలు వచ్చిన చిక్కు ఏమిటంటే ఎక్కడో Technical point లోనో A.G. అభ్యంతరం పెట్టారని ఆ administrative difficulty ని over come కావటానికని రూల్సును యేమైనా amend చేస్తున్నాము.

The Hon. Sri D. SANJIVAYYA :—ఎప్పటికప్పుడు చేసిన amendments ను అన్నిటినీ accumulate చేసి 5 years అయిన తర్వాత ఒక bulky enactment తీసుకునిరమ్మనా మీరు చెప్పేది ? ఎప్పటికప్పుడు వచ్చే డిఫికల్టీసును యేదో amendments ద్వారా సవరించుకోవాలి.

Sri PILLALAMARRI VENKATESWARLU:– 1955 లో Act చేసినప్పుడు 1947 నుంచి retrospective effect యివ్వాలి అనిఆలోచించలేదు. ఇప్పుడు దీనిని తీసుకొస్తున్నారు. మళ్ళీ మనం యింకొకటి తీసుకొనిరావచ్చు. ఇది యేమిపద్ధతి అని నేను ప్రశ్నిస్తున్నాను. పోనీ తప్పులుచేసి త్వరగా దిద్దుకుంటున్నారు. అది కొంతనయం అనుకోండి. కాని నేను point out చెయ్యదలచుకొన్నది యీ రూల్సును సవరించేటప్పుడు యేది ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవాలి ? యిప్పుడుండేటటువంటి లీకేజి యేమిటి అనికాని రూల్సు సవరించేటప్పుడు ఆ ప్రకారం జరగడంలేదు. అనేక తడవలు ప్రభుత్వం రూల్సును amend చేస్తున్నారు. Burden of proof యిది వరకే వ్యాపారస్థుల మీద ఉన్నది. ఇది ప్రత్యేకంగా క్రొత్త యేమీకాదు. దీని ద్వారా ప్రభుత్వానికి అదనంగా పెరిగేటటువంటి ఆదాయం కూడా లేదు. అందువల్ల ఆ పాయింటు ఒకటి దృష్టిలో పెట్టుకొనమని రూల్సు amendment తీసుకొని వచ్చేటప్పుడు యింతకంటే better position కు పొయ్యేటట్లు ఉండాలికానీ పాతపాటనే పాడితే యేమీ ఉపయోగం ఉండదని శ్రీ సంజీవయ్యగారికి విన్నవించుకొనుచున్నాను. తరువాత handloom cloth విషయంలో ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని రావలెనను కుంటున్నాను. ఇప్పుడు complete గా

handloom cloth trade చేసేవారికే complete exemption ఉన్నది. అనేక దుకాణాల్లో mill cloth తో బాటు యీ handloom cloth గూడా అమ్ముతున్నారు. చేనేతవస్త్రాలు ఎక్కడ అమ్మినాసరే ఆ handloom cloth అమ్మిన మేరకు exemption యిచ్చినట్లయితే గోలుమాలు లేకుండా యితర మార్గాలు ఆలోచిద్దాము. అసలు ఈ సవరణ ప్రజలకు ఎక్కువ ఉపయోగపడాలి, ప్రజలను చేనేత వస్త్రాలను కొనేటట్లు చెయ్యాలి అనేటటువంటి ఉద్దేశం మనకు ఉండేటట్లయితే అసలు యీ సేల్సు టాక్సు కూడా మినహాయిస్తే ప్రజలు కొనటానికేమయినా కిమ్మత్తు తగ్గుతుంది. ఎక్కువ కొనటాన్కి మనం ప్రోత్సాహపరచిన వారమవుతాము. ఒకఊరిలో ఒకటో అరో దుకాణాలుంటాయి. వాటిలో అన్నిరకాల గుడ్డలూ ఉండవు. అనేక దుకాణాల్లో చూస్తున్నాను. మనకు కావలసినటువంటి variety యేదీ దొరకదు. నాసిరకం అంతా తీసుకొచ్చిదుకాణదారులు అమ్మడానికి ప్రయత్నిస్తున్నదికూడా మనం చూస్తూనే ఉన్నాము. ఆలాంటప్పుడు యీ hand loom cloth ఎక్కడ అమ్మబడినా, ఆ అమ్మకం మేరకు మేము Sales Tax exemption యిస్తున్నామంటే యింకాయీగుడ్డయెక్కువగా ఖర్చు అవటానికికూడావీలుంటుంది అందువల్ల యీ విషయం పునరాలోచించమని మంత్రిగారికి, మంత్రివర్గంయొక్క దృష్టికి తీసుకొని వస్తున్నాము. అసలు యీ రోజున handloom cloth ఎక్కడ అమ్మినప్పటికైనాసరే కేవలం handloom cloth ప్రత్యేకంగా అమ్మబడుచున్నచోట్ల యేయే సౌకర్యాలయితే కలుగుచున్నవో ఆ సౌకర్యాలన్నీ ప్రజానీకానికి అన్నిచోట్ల కలిగేటట్లు చేస్తేతప్పనిసరిగా handloom cloth యెక్కువగాpopularise చేయడానికి వలనుపడుతుంది. ఈ కోణంనుంచి ప్రభుత్వం ఈవిషయాన్ని ఆలోచించ వలెనని మాత్రం నేను కోరుతున్నాను.

ఈ విషయమై మనం తరచి చూడాల్సిన అవుసరం ఎంతైనా ఉన్నది. అనేక చోట్ల exhibitions పెట్టడం చూస్తున్నాం. నేను బెజవాడలో ఒక exhibition కు పోయినాను. దానిలో అవుసరమైనటువంటి గుడ్డగానీ, మంచిగుడ్డఒకటి పెట్టనేపెట్టలేదు. ఎందుకూపనికిరాని రకాలు అక్కడ పెట్టినారు. అడిగితే "మాకొట్టుకురండి మేముచూపిస్తామని" వారు సమాధానం చెప్పుతున్నారు. అందువల్ల ప్రభుత్వం యీనాడు ఖర్చుపెడుతున్న డబ్బంతయు యెంతవరకు సద్వినియోగ పడుతున్నదో ఆలోచించవచ్చును. ఇవి అన్నీకూడా దృష్టిలో పెట్టుకొని సవరణ తీసుకురావాలని మంత్రివర్గంయొక్క దృష్టికి నేను తీసుకుని వస్తున్నాను. చేనేతవస్త్రప్రదర్శనలు పూర్తిగా చేనేతవస్త్రాల ప్రచారంకై యెక్కువ ఉపయోగపడాలి అంటే కేవలం ఉపన్యాసాలతో సరిపోదు. మంచిమంచి రకాల వస్త్రాల నన్నిటిని కొట్లలో పెట్టేటట్లు చూడాలి. ఇప్పుడు అవియేమీ జరగటంలేదు. బెజవాడలో జరిగిన ప్రదర్శనలో మూడుకొట్లు మాత్రమే ఉన్నాయి. అలాంటప్పుడు చేనేతవస్త్రాలు యేవిధంగా పాప్యులర్ అవుతాయి? ప్రభుత్వం ఖర్చు పెట్టుతున్నట్టి డబ్బులంతా వ్యర్థమైపోదా?

The Hon. Dr. B. GOPALA REDDI:— మీరు అడిగి వుండేది variety మాత్రమే కదా?

Sri PILLALAMARRI VENKATESWARLU :— అసలు అక్కడ బట్టలులేవు. నాకోరిక యేమిటంటే యీ మంత్రిపుంగవుల్లో యెవరైనా సరే వెళ్ళి ఒకexhibition కు పోయి అక్కడ ఎన్ని దుకాణములున్నాయి. ఏలాంటిగుడ్డఅమ్ము

తున్నారు, ఎంతవరకు ప్రదర్శనలు ప్రచారానికి ఉపయోగపడుతున్నాయి చూడమని కోరుతున్నాను. నేను ప్రత్యేకంగా వెళ్ళి చూచి చెప్పుతున్నాను ఇక్కడ జరుగుతున్న ప్రదర్శనకు నిన్నపోయి చూచివచ్చాను. మీరు చూడలేదేమో, ఇక్కడ గూడ పైన ఉదహరించినరీతినే ఉన్నది.

అందువల్ల యీపరిస్థితుల నన్నిటినీ దృష్టిలోపెట్టుకున్నప్పుడు డబ్బు సద్వినియోగం కావడంలేదని అర్థమవుతుంది. దీనికి ఖర్చుపెట్టేటటువంటిడబ్బు అంతా దుబారాఅగుచున్నది. మనం ఖర్చుపెట్టేటటువంటి డబ్బు సక్రమంగాను ఖర్చుఅయేటట్లు ఏఉద్దేశంతో ఖర్చుపెట్టుతున్నామో ఆఉద్దేశం నెరవేరేటట్టు చూడాలని మంత్రివర్గానికి విజ్ఞప్తిచేస్తూ ముఖ్యంగా చేనేతవస్త్రాలకు సంబంధించినంతవరకు పూర్తిగా చేనేతవస్త్రాలు అమ్మే వ్యాపారస్థులకుయిచ్చే సౌకర్యాలు, వారిదగ్గర కొనుక్కునేవారికియిచ్చే అవకాశాలు ఈవస్త్రాలను ఏకొట్టులో అమ్మినా ఇవ్వవలెనని మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను

Sri T. JALAYYA :—అధ్యక్షా, గవర్నమెంటువారు సేల్సుటాక్సు విధానంలో అప్పుడప్పుడు రూల్సు మార్పుచేస్తూ సవరణలు వారికి తోచినట్లు చేస్తున్నారు. 1939 వ సంవత్సరంలో ఈ Act వచ్చిన తరువాత 1947 వ సంవత్సరంలో వచ్చిన controls మూలంగా వర్తకులకు కొన్ని వస్తువులను దాచుకొనడానికి అవకాశం కలిగింది. ఈ దాచిన వస్తువులమీద సేల్సుటాక్సు చెల్లించకుండా ఉండే పద్ధతికి వర్తకులు అలవాటు పడ్డారు. కంట్రోల్సు పోయినాయి కాని ఈ అలవాటు మాత్రం మారలేదు. గవర్నమెంటు తగిన చర్యలు తీసుకోడం లేదని నా అభిప్రాయం. ఒక తప్పుచేసిన తరువాత వర్తకులు మంచిత్రోవలో పడే సదుపాయం కలిగించలేదని నా ఉద్దేశం. Handloom వస్తువులు మిగతా మిల్లు బట్టలషాపులలో మంచివి దొరుకుతున్నాయంటే వాటికి tax మినహాయించకుండా గోల్‌మాల్ చేస్తున్నారు అంటే మీ రూల్సు ప్రకారం అలాజరుగుతోంది తప్ప వర్తకులు సరిఅయిన ఉద్దేశంతోనే ఉన్నారని గోల్మాల్ చేయరని చెబుతున్నాను. Single point sales tax వేశారు. మిల్లుబట్టమీద రు. 750 లు వరకు అమ్ముకుంటే పన్నులేదు అన్నారు. నెత్తిమీద మూటపెట్టుకుని రు. 750 లు వరకు అమ్ముకునేవాడు గవర్నమెంటుకు పన్ను ఎగగొడుతున్నాడు. రూల్సులో లోపం పెట్టుకుని వర్తకులేదో గోల్‌మాల్ చేస్తున్నారని చెప్పడం గవర్నమెంటు విధానానికి బాగాలేదని నా అభిప్రాయం. రూల్సు చేసేటప్పుడు కష్టసుఖాలు ఆలోచించి consolidated గా ఒకే సారిగా రూల్సు చేసి ఆరీతిగా బొక్కసం నింపుకోవాలని గవర్నమెంటు వారిని ప్రార్థిస్తున్నాను. కావలసిన రూల్సు ఒకేసారి చేసి వర్తకుల బాధ తొలగించాలని కోరుతున్నాను. Single point sales tax వేసి కఠినమైన రూల్సు పెడితే బాగాడబ్బు వస్తుందని ఎంత చెప్పినా పెడచెవినిపెట్టడమే కాని వినటం లేదు. Single point sales tax వేయకుండా ప్రతిరైతుమీద పన్ను పెంచడంలో గవర్నమెంటు ఉద్దేశం తెలియకుండా ఉన్నది. వర్తకులపై నిందవేసి బడ్జెటులోటు చూపడం కంటే సరిఅయిన రూల్సు చేసి వర్తకులపై పడిననింద మాపాలని కోరుతున్నాను.

* Sri S. VEMAYYA :—అధ్యక్షా, ఇక్కడ **'first sale effected in the State of Andhra'**, అనే విషయంమీదనే కొంచెం చెబుతాను. ఈ మధ్య జరుగుతున్న కొన్ని విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకురావడానికి ప్రయత్ని

స్తాను. నెల్లూరు, కోవ్వూరు తాలూకాలలో అనేకచోట్ల ధాన్యం వ్యాపారం చేసే millers ఉన్నారు. వారిక్రింద కొంతమంది దళారీలు ఉంటారు. వారు ఎటువంటి లెక్కలు వ్రాయరు. ధాన్యం వ్యాపారం చేసేవారికి millers కు ధాన్యం అప్పగించడం మాత్రం జరుగుతుంది. నెల్లూరు, కోవ్వూరు తాలూకాల్లో ఇటువంటి వారికి రు. 500 ల నుంచి 800 ల వరకు tax కట్టాలని నోటీసు ఇచ్చారు. దళారీల వద్దనుంచి డబ్బు రావడం సాధ్యంకాదు. పెద్దవ్యాపారస్థుల దగ్గరనుంచి sales tax వసూలు కావాలేకాని మధ్యన ఉండే దళారీలకు ఎవరిదగ్గరనుంచి తెచ్చారో కూడా జ్ఞాపకం పెట్టుకోరు. నేను ఇక్కడకు వస్తుంటే రెండు డజన్లు నుంచి చెప్పారు. Commission agents అని వీరిని చెప్పినా mill owner దగ్గర first sale గా పరిగణించాలేకాని దళారీలదగ్గర sales tax వసూలు చేయడం భావ్యం కాదు. ఈ విషయంలో మంత్రిగారు వెంటనే సర్క్యులర్ పంపి ఈ దళారీలు commission agents అవుతారా అనే విషయం దర్యాప్తు చేసి mill owners, పెద్ద వ్యాపారస్థుల దగ్గర మాత్రమే sales tax వసూలు చేయాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఈ దళారీలను మినహాయించి సరిఅయిన లెక్కలు ఇకముందు వ్రాయాలని చెబితే వారు జాగ్రత్తగా ఉంటారు. ఇకమీదట ఈ విధంగా అమ్మితే వారినెత్తిన పడుతుందని గ్రహించి ప్రవర్తిస్తారు. ప్రస్తుతం tax నుంచి వీరిని మినహాయించి సర్క్యులరు పంపాలని ప్రార్థిస్తున్నాను. Handloom cloth ఏ shop లో అమ్మినా ఈ tax నుంచి మినహాయించాలి. Exclusive గా hand loom cloth కే shop పెట్టుకోవాలంటే అది economic గా లేదు. Hand loom cloth కొంత, mill cloth కొంత పెట్టుకుంటే తప్ప economic గా ఉండదు. Handloom cloth కు ప్రత్యేకమైన accounts వ్రాస్తారు. ఆ accounts ను మినహాయించి tax విధిస్తే handloom cloth ఇంకా విరివిగా అమ్మకం కావడానికి వీలుఉంటుంది. అందుచేత handloom cloth విషయమై ప్రత్యేకమైన లెక్కలను వ్రాయించి, దానిని మినహాయింపు చేసి tax వేయాలని కోరుతున్నాను. Sales tax వసూలుచేసే సందర్భంలో వర్తకులు ప్రభుత్వానికి చూపెట్టడానికి ఒక లెక్కలు, వేరేఇంకొక లెక్కలు తయారుచేస్తున్నారని తెలుస్తోంది. గవర్నమెంటుకు చూపించే లెక్కలు కాక లోలోన ప్రవేటు accounts ఉండడం వల్ల గవర్నమెంటుకు చాలా డబ్బు రాకపోవడం జరుగుతోంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతూ ముఖ్యంగా దళారీలను గురించి దర్యాప్తు చేయించి వారిపై అమ్మకం పన్ను మినహాయించాలని కోరుచున్నాను.

* Sri VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, సేల్సు టాక్సు విషయంలో ప్రధానంగా జరుగుతున్నది కొన్ని వస్తువులు కొన్నపుడు ధరవేసి రసీదుకూడా ఇస్తారు కాని actual collections వచ్చేసరికి మినహాయింపు అవుతున్నారు. నేననేది వసూలు చేయకుండా ఉండే పద్ధతి పెట్టండి; లేదా tax అని వసూలు చేసినపుడు గవర్నమెంటు ప్రొజనీకి వచ్చేపద్ధతి చేయండి. పుస్తకాలు కొంటాము, ఏవోవస్తువులు కొంటాము, వాళ్లు clear గా చీటీమీద వ్రాసిఇస్తారు. వీళ్లందరు వసూలు వచ్చేసరికి exempt అవుతున్నారు. వారుమాత్రం వసూలు చేస్తారు; వారి దగ్గరనుంచి గవర్నమెంటు వసూలు చేయకుండాఉండేపద్ధతి చేస్తారు. దీనివల్ల సామాన్య consumer దగ్గరనుంచి వసూలయే tax గవర్నమెంటుకు చేరకుండా పోతుంది. దీనిని ప్రధానంగా ఆలోచించాలి. Supreme Court

నిర్ణయం అన్నారు. పాతది వసూలుచేయడానికి తప్ప క్రొత్తది వసూలుచేయడానికి లేదు అంటున్నారు. క్రొత్తది ఎందుకు వసూలు చేయకూడదు అని పునర్విమర్శ చేయ వలసియున్నది. Supreme Court వారు ఒక point వరకు agree అయినారు. మీకు వసూలు చేయడానికి అధికారం ఉన్నది అన్నారంటే ఎల్లకాలం వసూలుచేసే అధికారం ఉన్నదన్న మాటేనిజం. మనం రాష్ట్రేతరంగా వ్యాపారంచేస్తే వారి దగ్గర డబ్బు వసూలు చేయడానికి ఒప్పుకున్నారు. ఇది శాశ్వతంగా ఉండేట్లు కేంద్ర ప్రభుత్వాన్ని అడగాలి. Co-operative storesలో అమ్మకంపై income tax గురించి ఒక విషయం చెబుతాను. Co-operative stores దగ్గరనుంచి సహ కారేతరసంస్థలు కొనుక్కుంటే దానిని కూడా tax చేయాలి అన్నారు. అన్ని Co-operative Central stores పైన లక్షలకొలది Income tax వేసేస్థితి వచ్చింది, ఇదినిజమే అయితే దానిమీద తీవ్రంగా Co-operative Department వారు పోట్లాడాలి. Correct కాదు అంటారా, Co-operative members ఏ fold లో వారైనా వాళ్లకు మాత్రం exemption ఉండాలి; తక్కువవారికి sales tax ఉండాలి, Co-operative సంస్థలను అభివృద్ధి చేయమంటారా, అది మాకు ఇష్టమే; ఏ అభ్యంతరం లేదు, Co-operatives ను exempt చేస్తూ clause ఇచ్చారు,

The Hon. Sri D. SANJIVAYYA :—Exclusive గా deal చేసే సంస్థలని మాత్రమే అన్నాము.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—ఒక point మీద మీరు చెబితే దానినే తక్కినవాటికి కూడా మీరు extend చేయాలని నేను అనేది. Co-operative members కే అంటారా అమలు చేయండి. వాళ్ల emporiumsను మాత్రమే exempt చేస్తేమీరు benefit ఇచ్చేది co-operative institutions కా, members కా? దీనిని clarify చేస్తే బాగుంటుంది, co-operative సంస్థలను Income tax నుంచి exempt చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అతి ప్రధానంగా చెబుతున్నాను.

* Sri T. GOPALAKRISHNA GUPTA:—అధ్యక్షా, ఈ దినము ప్రభుత్వము తరఫున మంత్రిగారు కొన్ని సవరణలు సూచిస్తున్నారు. వారు General Sales Tax శాఖకు మంత్రిగా ఉంటూ సహకార సంఘాల శాఖకు కూడా మంత్రిగా ఉంటున్నారు. వారు ఈ సహకార సంస్థలను, అభివృద్ధి పరచ డానికో లేక ఆ సంస్థలకు సహాయము చేయడానికో ప్రత్యేకముగా ఈ చేనేత బట్టల అమ్మువారికి అమ్మకమువన్ను మినహాయిస్తూ, ఇతరమిల్లు బట్టలతోపాటు వీటినికూడా కలిపి అమ్ముకుంటే వారిమీద అమ్మకముపన్ను వసూలు చేస్తాము అని చెప్పారు. అది అధర్మము. ఒకవేళ చేనేత పనివారికి ప్రభుత్వము ఎంత కాలము అని సహాయము చేస్తారు? ఇటీవల కఱువు వచ్చినప్పట్నుంచి, వారికి జీవనను కల్పించే నిమిత్తము సహాయము చేస్తున్నారు. అనాదిగా మిల్లు వస్త్ర ములతోపాటు చేనేత వస్త్రములను కూడా విక్రయిస్తున్న చేనేత పనివారలకు సహకారాన్ని కలిగిస్తున్నటువంటి వ్యాపారులలో ప్రజలు కూడా ఉన్నారు. ఒక్కొక్కచోట ఈ మిల్లు వస్త్రములను, ఈ చేనేత వస్త్రములను కలిపి విక్ర యించటవల్ల ఎవ్వరికినీ, ఏవిధంగాను లోటులేదు. ఈ చేనేత వస్త్రములు విక్ర యించేవారు అయినా, ఎక్కడ ఉన్నప్పటికి వారికి ఈ పన్ను మినహాయించాలని

ఇదివరలో ప్రతిపక్షసభ్యులు కోరినట్లు మేము కూడా కోరుతున్నాము. ముఖ్యముగా ఈ పన్నులు చెల్లించకుండా ఎగగొట్టే వారిని అదుపులోకి తీసుకొని రావలసి ఉన్నది.

ప్రభుత్వము తగపున పన్నులు వసూలుచేసే అధికారులయొక్క ఆస్తులు, 5 సంవత్సరములకు పూర్వము ఏ విధముగా ఉన్నాయో, ఇప్పుడు ఏమోస్తరుగా ఉన్నాయో గమనించి, ఆ మొత్తము అంతావారు జీతముల మూలకంగా సంపాదించినదేనా, లేక ఇంకేవిధంగా సంక్రమించినదో ప్రభుత్వమువారు దర్యాప్తు చేస్తే తెలుస్తుంది, ఎన్నో ప్రయత్నములు చేసి ఈ 2, 3 కోట్ల రూపాయిలు ఆదాయం రాబట్టడానికిబదులు, ఈ విధంగా చూస్తే చాలా భాగం మంత్రిగారికే అర్థము అవుతుంది. అందువల్ల ఈ విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri P. SATYANARAYANA:-అధ్యక్షా, చేనేత వస్త్రములమీద పూర్తిగా అమ్మకముపన్ను మినహాయించడమువల్ల చాలా గోల్‌మాల్ జరుగుతున్నదని మంత్రిగారు చెప్పారు. కొన్ని రాష్ట్రములలో పూర్తిగా exemption ఉన్న సంగతి మంత్రిగారికి తెలుసుననుకుంటాను. మద్రాసులో కలసిఉన్నప్పుడు మనము కూడా ఆ విధముగాచేసి ఉన్నాము. తరువాత అమ్మకముపన్ను rate మిల్లు వస్త్రములపై, చేనేత వస్త్రములపై ఒకే విధముగా ఉండటమువల్ల రెండు accounts, రెండు బిల్లు పుస్తకములు పెట్టుకొని, Commercial tax officer వద్ద రెండు రకముల లెఖ్ఖలు దాఖలుచేసి దానిప్రకారము వర్తకులు పన్నులు చెల్లించడము, వీరు పుచ్చుకోవడము జరుగుతున్నది. ఈనాడు అమలులోవున్న పద్ధతిలోకూడా 35వ నెంబరుకు మించినదాంట్లో రూపాయికి 5 కానులు వసూలు చేయుడము, మిగతా వాటికి రూపాయికి కానీచొప్పున వసూలుచేయడము అనే టటువంటి rule ఉండటమువల్ల, ఈ రెండు sets accounts maintain చేయుడము అనివార్య మవుతున్నది.

ఈ సందర్భములో 35వ నెంబరుకు పైనఉండేటటువంటి గుడ్డలు అమ్మి, 30 వ నెంబరుకు లోపు ఉన్నటువంటి గుడ్డలు అమ్మినట్లు వ్రాసిన, గోల్‌మాల్ చేయుడానికి ఎంతసావకాశము ఉన్నదో, మిల్లుబట్టలను, చేనేత బట్టలుగా అమ్మినట్లు వ్రాసుకోవడములో అంతకంటే ఎక్కువ గోల్‌మాల్ ఉండదు. అందుచేత ఈ గోల్‌మాల్ వ్యవహారము ఈబిల్లువల్ల వచ్చినట్లుగానే భావించి ఈ రకమైన వైఖరి తీసుకోవడము ఎంతమాత్రమూ న్యాయముకాదు.

All India Handloom Board వారు దీనికి పూర్తిగా **exemption** ఇవ్వమని కోరిఉన్నారు. అదికాక ఈ కార్వే కమిటీవారుకూడా కుటీరపరిశ్రమలకు ఏవిధంగా అయినా సహాయము చేయమని వ్రాసిఉన్నారు. అందుచేత ఈ కారణము లన్నింటివల్ల ప్రత్యేకించి చేనేతవస్త్రదుకాణములు పెట్టుకున్నప్పటికి, మిల్లువస్త్రములతో కలిపి పెట్టుకున్నప్పటికి ఈమినహాయింపు యివ్వాలని కోరుతున్నాము. ప్రత్యేకించి చేనేతవస్త్రదుకాణము పెట్టుకొంటే అతనికి వచ్చే ఆదాయము ఇంటిఅద్దె, కొట్టుఅద్దెలకే సరిపోయి, వ్యాపార ఇబ్బంది వస్తుంది కనుక, మీరు ఆరకమైన సదుపాయము చేస్తాము అని ఎన్నో సంవత్సరములనుంచి చెబు

తున్నప్పటికీ ఎవ్వరూ ముందుకు రాకపోవడమునకు అదియే కారణము. అందు చేత పూర్తిగా ఈ చేనేతవస్త్రములమీద పన్ను మినహాయించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

The Hon. Sri D. SANJIVAYYA :— అధ్యక్షా, మొట్టమొదటగా శ్రీ వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ మూడు objections raise చేశారు. మొదటిది ఈ Part II అనేదానికి retrospective effect ఎందుకు ఇవ్వాలి అని అడిగారు. Turnover Assessment Rules నుమనము అసెంబ్లీలో 30-9-1955 తేదీని ఆమోదించాము. ఆ Rules కే మనము retrospective effect ఇస్తున్నాము గాని, Act కు కాదని నేను వారికి తెలియజేస్తున్నాను.

ప్రత్యేకంగా చేనేతవస్త్రములను అమ్మే shop అయితేనే ఈమినహాయింపు యివ్వాలనేది ఉండకూడదు చేనేతవస్త్రములు ఎక్కడ అమ్మినాసరే ఈ exemption ఇస్తే బాగుంటుందని గౌరవనీయులైన సభ్యులు చాలామంది సూచించారు దాని విషయమై చాలా ఆలోచించాము. అయితే దానిలో practical difficulties ఉన్నాయి అనే విషయం మేము గుర్తించే ప్రత్యేకంగా handloom cloth ను విక్రయించేవారికి sales tax exemption ఇవ్వాలన్నాము. కాని ఇప్పుడు చాలా మంది గౌరవసభ్యులు చేనేతవస్త్రాలు ఎవరు అమ్మినా ఈ మినహాయింపు వర్తించాలనే అభిప్రాయమును తెలియజేస్తున్నారు. కాబట్టి దీనిని పునరాలోచించడానికి ప్రభుత్వమువారికి ఎలాంటి అభ్యంతరమూలేదు.

First sale effected in the State of Andhra అనే విషయమును గురించి ఈ Rules ఉన్నవి. ఎందుకు ఇంత శ్రద్ధగా ఈ proviso వ్రాసినారు అనే objection ఒకటి వెంకటేశ్వర్లుగారు మనముందుకు తీసుకువచ్చి పెట్టారు. మామూలుగా ఈ taxes వసూలుచేయడానికి ఏర్పాటుచేయబడిన చట్టములోని నిబంధనలో ఈయబడిన interpretations వల్ల ఎన్నో యిబ్బందులు వస్తున్నాయి. ఒక్కొక్క officer ఒక్కొక్కరకంగా interpretations చేయడము, అవి కోర్టుకు వెళ్ళడము జరుగుతున్నది. వాటికి ఒక కోర్టు ఒక రకంగాను, ఇంకొక కోర్టు ఇంకొక రకంగాను తీర్పులు చెబుతూ వచ్చినవి. ఈవిధంగా ఎన్నో తర్జనభర్జనలు జరుగుతూ ఉన్నాయి. ఆకారణముచేత నిబంధనల భావము clear గా ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యముతో ఈ proviso ను బాగా expand చేసి వ్రాసినాము.

శ్రీ గోపాలకృష్ణయ్యగారు inter-state sales tax గురించి చెప్పినారు. ఇదివరకు రాష్ట్రప్రభుత్వము వసూలుచేసిన inter state tax ను వసూలు చేయనక్కరలేదని కేంద్రప్రభుత్వమువారు ఒక ఆర్డినెన్సుద్వారా తెలియజేసినారు.

వసూలు కావలసిన tax సరిగా ప్రభుత్వమునకు చేరడములేదనే విషయము కూడా వారు చెప్పినారు. అయితే ప్రభుత్వమువారు చేసిన amendments లో ఎక్కడాకూడా ఈ అమ్మకము పన్ను నిర్బంధముగా వసూలుచేయాలని ఎక్కడా లేదు. అతను ఇష్టము అయితే వసూలు చేసుకోవచ్చును లేకపోతే లేదు. కొన్ని వారిదగ్గరనుంచి అతను ఎంతైతే వసూలుచేస్తాడో, అతనివద్ద ఎంత turn over ఉంటుందో దానిమీదే ఈ అమ్మకముపన్ను వేస్తాము అని వారికి చెప్పాము. అదే విధముగా ఇప్పుడు వసూలు చేస్తున్నాము. అందువల్ల ఏ వర్తకుడు అయినా అమ్మకం పన్ను వసూలుచేస్తున్నాడా, లేదా, వసూలుచేస్తే అదిఅంతా ప్రభుత్వ

నికి చెల్లిస్తున్నాడా, లేదా, అనే ప్రశ్నలు ఉదయించవని నేను వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ గోపాలకృష్ణగుప్త, శ్రీ జాలయ్యగార్లు వర్తకులమీద నమ్మకము ఉంచి వారిముందు, విస్పష్టంగా rules అన్నీ చెప్పినట్లయితే వారు చాలా నమ్మకంగా ఉంటారు అనే విషయము చెప్పారు. ఇప్పుడు చాలామంది నమ్మకంగానే ఉన్నారు. కాని ప్రతి వృత్తిలోగూడా అక్కడక్కడ కొంతమంది ఉంటారు. కాబట్టి, అటువంటి వారిని గురించి మనము safeguards చేసుకునే నిమిత్తము ఈ కట్టుదిట్టములు అన్నీ చేస్తున్నాము అని వారికి మనవిచేస్తూ, ఇది చాలా consequential గా వచ్చినటువంటిదని బాగా ఆలోచించే చేస్తున్నాము అని మనవిచేస్తున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, ఈ amendment మీద House opinion తీసుకునేముందు, Part I అని, Part II అని, Part III అని తీసుకుంటారా లేక అన్నీకలిపి ఒక్క పర్యాయమే తీసుకుంటారా ?

Mr. SPEAKER :- Can we split it into three parts and put it? Will it not lead to any inconsistency ?

The Hon. Sri D. SANJIVAYYA :- All the three parts are there. But the whole thing is coming as one resolution.

Mr. SPEAKER :- What is the point in putting them in part?

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, Part III కి నా objection ఒకటి ఉన్నది. ఈ rules కు సంబంధించినవి 1955 డిశంబరులో pass చేసిన Act లో కొన్ని ఉన్నాయి. దానిని ఇప్పుడు 1947 Amendment Act క్రింద వచ్చినట్లుగా భావించుకొని దీంట్లో retrospective effect ఇస్తున్నారు. ఆ rules అన్నీమనకు ఇక్కడ ఇవ్వలేదు. దానిని retrospective effective లో జరగాలనే point ఒకటి చెబుతున్నారు. ఇది అంతా inconsistent గా నాకు కనిపించుతున్నది. అందుచేత Act కు retrospective ఇవ్వడముకాదు అని చెప్పారు. అది నేను ఒప్పుకుంటాను. కాని ఈ Act క్రింద చేసినటువంటి rules 1947 దగ్గరనుంచీ అమలులో ఉన్నట్లుగా మనలను పరిగణించమంటున్నారు. అది inconsistent గా ఉన్నది. మిగిలిన రెండింటిని ఆమోదించడానికి నాకేమీ అభ్యంతరము లేదు. ఇదిమాత్రము సరిగాలేదని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

Mr. SPEAKER :—So you want this to be put apart.

The Hon. Sri D. SANJIVAYYA:—Part II క్రింద ఈ విధముగా ఉన్నది.

"The amendment made in this part shall be deemed to have come into force from 1st April, 1954."

ఆ retrospective effect అనేటటువంటి సిద్ధాంతమునకుమీకు objection ఉంటే, Part II కు కూడా objection ఉండాలి.

Mr. SPEAKER :—The point is that we can make a rule applicable retrospectively.

The Hon. Sri D. SANJIVAYYA :—These are all amendments to the Rules. Retrospective effect also should be given. Rules are also made under the Act. We take power under Section 3 sub-section (4). But any rules made will have to be approved in the Legislature by moving a resolution.

Mr. SPEAKER :—Section 3 sub-section (4) is clear. It says "that provided no such rules shall come into force unless they are approved by a resolution of the Legislative Assembly." This is what you rely on. For the purpose of this Section and the other provisions of the Act, turnover shall be determined in accordance with the rules as may be prescribed. Only turnover shall be determined.

The Hon. Sri D. SANJIVAYYA :—For the purpose of this Section and the other provisions of this Act, turnover shall be determined in accordance with such rules as may be prescribed and all these rules are made. These rules are called turnover and assessment rules.

Mr. SPEAKER :—It is for fixing the turnover. For the purpose of this Section and other provisions of this Act, turnover shall be determined in accordance with such rules as may be prescribed, provided that no such rules shall come into force unless they are approved by a resolution of the Legislative Assembly. I feel that it is only relating to turnover this has application.

The Hon. Sri D. SANJIVAYYA :—After all, we can think of assessment, after fixing the turnover. So turnover and assessment are inter-related. The rules are made under this Section and the rules are called generally, the Turnover and Assessment Rules.

Mr. SPEAKER :—They are of course called so. But the point is whether we can make them retrospective. Is it not different from fixing the turnover or is it the same thing as fixing the turnover ?

Sri PILLALAMARRI VENKATESWARLU :—

1947 వ సంవత్సరం నుంచి ఈ నిబంధనలకు retrospective effect ఇవ్వడం తప్పు అనుకుంటున్నాను.

Mr. SPEAKER :—By what other method do you want this retrospective business to be brought in ? So I will put parts one by one. If they are ultra vires, there are other Tribunals to deal with them.

Sri PILLALAMARRI VENKATESWARLU :—But what about ourselves, Sir?

Mr. SPEAKER :—It has already been done once. Retrospective effect of Sections 2 and 4 is so far as it relates to Section 8(b). The amendments made by Section 2 of this Act and the provisions of Section 8(b) shall be deemed to have taken effect of the Madras General Sales Tax Amendment Act 1947. That is in the Act itself. You distinguish by saying that it is in the Act. So I will put it part by part.

Sri PILLALAMARRI VENKATESWARLU:—I do not know why the Government should be so obstinate.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—ప్రభుత్వానికి మెజారిటీ ఉంది. Pass చేయలేరని కాదు. Pass చెయ్యవచ్చును. ఇదేదో consistent గా లేకుండా చేశామంటే యీ Tribunal మన House దీన్నేదో serious గా consider చేసి pass చేస్తున్నామని ప్రజలనుకొంటున్నారని విజ్ఞప్తి చేస్తున్నాను. అందువల్ల యీ Part III ను వదిలేసేసి మళ్లీ ఆలోచించి రేపో ఎల్లుండో consider చేద్దాము. దీని విషయం తరువాత ఆలోచిద్దామని నాఉద్దేశ్యం.

Mr. SPEAKER :—By what other process do you want that to be brought to the House.

The Hon. Sri D. SANJIVAYYA :—In the absence of anything prohibiting it, we take it for granted that we have got the power.

Sri PILLALAMARRI VENKATESWARLU :- ఇంకా రమణయ్య నాయుడుగారు మొదలైన advocates అందరూ వున్నారు. వాళ్ళందరి సలహాలు కూడా తీసుకొని నిర్ణయం చేయవచ్చును.

Mr. SPEAKER :— Now it is done by the House itself. It is not a delegated legislation.

Sri PILLALAMARRI VENKATESWARLU :— 1947 సం॥ దగ్గరనుంచి దీని effects ఏమిటి ? అవన్నీ House consider చేయాలికదా ! ఇప్పుడు restrospective effect 1947 నుంచీ యిస్తున్నామంటే దాని effects ఏలా వుంటాయో consider చెయ్యకుండా ఎలా యిస్తాము అనేదే point. Let us give them some time to consider and think. అందువల్ల ఏం చేసినాసరే మళ్ళీ యింకా amending rules తోటి తీసుకురావడానికి సంజీవయ్య గార్కి అనవసరమైన trouble యివ్వడమెందుకు ? అందువల్ల మనం ఆలోచించే చేద్దామని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతకూ దాని effects ఏమిటి ? మంత్రిగారు దీని effects ఏమిటో తెలియజేయలేదు. కాని ఓటు చేయ్యమని అడుగుతున్నారు. అదేమీ సబబుగాలేదని మాత్రం విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకా మేము pass చేసుకుంటామంటే నా అభ్యంతరం ఏమీలేదు.

Mr. SPEAKER :- We previously did it by means of an Act. Now we are doing it by means of a motion. That is the difference. Retrospective effect was given previously by means of a Bill in so far as it relates to Section 8 (b).

The Hon. Sri D. SANJIVAYYA :—That is with regard to the Section. But here we are amending the Rules.

Mr. SPEAKER :- The question is :- "that the following draft amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939 (Published with Revenue Department Notification No. 818, dated the 12th September 1939, at pages 1-5 of the Extraordinary issue of the Fort St. George Gazette dated the 15th September 1939, as subsequently amended), which it is proposed to make in exercise of the powers conferred by sub-sections (4) and (5) of section 3 of the Madras General Sales Tax Act, 1939 (Madras Act IX of 1939), be approved.

DRAFT AMENDMENTS

PART-1

In the said rules...

1. in sub-rule (2) of rule 4...

(i) in clause (c) the word "and" at the end shall be omitted.

(ii) in clause (d) the word "and" shall be added at the end; and

(iii) after clause (d) the following clause shall be added, namely :—

"(e) raw tobacco (except country variety thereof) whether cured or uncured.

Explanation :- For the purpose of clause (e), country variety of tobacco means variety of tobacco other than "Virginia" and other similar varieties of tobacco."

2. in rule 4-A...

(a) in sub-rule (i) for the proviso the following shall be substituted, namely :-

"Provided that, in the case of goods imported into the State of Andhra either from outside the territory of India or from any other State in India, the tax shall be levied on the first sale effected in the State of Andhra by a seller who is not exempted from taxation under section 3(3), after the import of the said goods into the State of Andhra :

Provided further that, in the case of an assessment made under this sub-rule, the burden of proving that the sale was not the first sale made in the State of Andhra by a person not exempt from taxation under section 3(3) or was not the first sale effected by such a person after the import of the said goods into the State of Andhra, as the case may be, shall lie on the person assessed."

(b) in sub-rule (iii) for the proviso the following shall be substituted, namely:-

"Provided that, in the case of goods imported into the State of Andhra either from outside the territory of India or from any other State in India, the tax shall be levied on the first sale effected in the State of Andhra by a seller who is not exempt from taxation under section 3(3), after the import of the said goods into the State of Andhra:

Provided further that, in the case of an assessment made under this sub-rule, the burden of proving that the sale was not the first sale made in the State of Andhra by a person not exempt from taxation under section 3(3) or was not the first sale effected by such a person after the import of the said goods into the State of Andhra, as the case may be, shall lie on the person assessed."

3. Rule 4-B shall be omitted.

The amendments made in this part shall be deemed to have come into force on the 1st November 1955.

PART—II.

In the said rules—

(1) in rule 5-A.

(i) to sub-rule (4), the following proviso shall be added, namely:—

"Provided that nothing contained in this sub-rule shall apply to applications for registration from persons dealing exclusively in any cloth woven on handlooms;"

(ii) to sub-rule (6), the following proviso shall be added, namely:—

"Provided that nothing contained in this sub-rule shall apply to persons dealing exclusively in any cloth woven on handlooms but such dealers shall produce the registration certificates

granted to them for the preceding year on or before the 1st May of the subsequent year and shall get them renewed for the year, until the registration is cancelled ;"

(2) (i) the existing Note in Forms A-6 and A-7 shall be re-numbered as Note 1 and the following shall be inserted as Note 2, namely :—

"*Note 2* :—In the case of application for registration by a person dealing exclusively in any cloth woven on handlooms, no payment of any fee for registration is necessary."

(ii) the existing Note in Form A-8 shall be renumbered as Note 1 and the following shall be inserted as Note 2, namely :—

"*Note 2* :—In the case of grant of certificate to a person dealing exclusively in any cloth woven on handlooms, the assessing authority shall cancel the words "having paid a registration fee of Rs. 6/- (rupees six only) occurring in para 1 above."

The amendments made in this part shall be deemed to have come into force on the 1st April 1954.

The motion was carried and the rules were approved.

PART III.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Sir, I rise on a point of order. Rules కుసవరణను తీసుకొచ్చి retrospective effect 1947 సం॥ నుంచీ కల్గజేస్తున్నప్పుడు అంత serious గా దానిని rules ప్రకారం చేయడానికి వీలులేదని కావలసినట్లయితే కొంచెము time తీసుకొని ఆలోచించడానికి నాకేమీ అభ్యంతరంలేదు. కాని ఇప్పటి పరిస్థితినిబట్టి అసలు ఆ rules ఏమిటో తెలియకుండా automatic గా rules ను ఆమోదించి pass చేయడం అనేది ఒక క్లాజులాంటిదన్నమాట. Main amendmentకు ముఖ్యంగా retrospective effect యిచ్చేటప్పుడు main గా వేరే ఒక Act వేరే legislation తీసుకురావటం అలవాటు. Rules లో ఎక్కడోమూల చిన్నమాటలో నేమైనా retrospective effect యివ్వ:వమనేదిచాలా serious affair. ఇదిఅసలుproceduralగా యింతవరకూఎక్కడాజరగలేదనినావుద్దేశ్యం. మీరుఏ legislation ఇవ్వడంకనుపించదు. అయినా చూడండి, rules కు 7,8 సంవత్సరములు retrospective effect ఒక particular clause క్రింద ఓ particular section క్రింద ఆ section నే అనుసరించి rules చేయాలని మనం అధికారం యిస్తున్నాము. అయితే ఆ section యొక్క ఉద్దేశ్యం rules కు restrospective యివ్వడంకాదు. అందువల్ల ఇది అసలు order లో లేదని నా contention.

Mr. SPEAKER :— This is what it says "The Amendment to the Madras General Sales Tax Rules, 1939."

Sri PILLALAMARRI VENKATESWARLU :—Rules లో గాని Actలో గాని యీ Rules కు retrospective effect ఇచ్చేఅవకాశం ఎక్కడైనా వున్నదేమో చూడండి, ఎక్కడా లేదు.

The Hon. Sri D. SANJIVAYYA:- 1954 లో మనం Waltair session లో Act తెచ్చాము. దీంట్లో Sec. 8 (B) అనేటటువంటి దానిని మనం amend చేస్తూ turnover అంటే ఏమో define చేసి దానికి 1947 వరకు retrospective effect ఇచ్చినాము. తరువాత ఆ section కు సంబంధించి చేయబడిన turnover rules కు కూడా retrospective effect ఇవ్వాలని 1955 లో amendment చేశాము.

Rules framed under this Act should have also retrospective effect.

Mr. SPEAKER :- It is quite clear. Mr. Venkateswarlu will please read properly. The amendment to the Madras General Sales Act shall be deemed to have come into force from 1st April 1947.

Sri PILLALAMARRI VENKATESWARLU:-1947 నుంచి మనం 1955 లో pass చేసినటువంటి rules అమలులో ఉన్నట్లు పరిగణించాలని Act లో లేదు. Act లో ఉన్నటువంటి provisions వేరు. మనం చిన్న amending bill ద్వారా rules కు retrospective effect తీసుకురాదలచినాము. అయితే ఈవిధానంలో consistency కనుపించుటలేదు. ఇంతవరకు అటువంటి సాంప్రదాయము లేదు. Majority ఉంది గనుక వాశేమైన చేయవచ్చు అంతేగాని rules కు retrospective effect ఇచ్చే సాంప్రదాయం ఇదివరకు ఎక్కడా లేదు. Maye's Parliamentary Practice లో తెలియజేసిన procedure కు Council of State లో ఉన్న procedure కు ఇది విరుద్ధంగా ఉన్నది. ఏ పార్లమెంటరీ సాంప్రదాయములోను ఇటువంటి procedure లేదు. ఇది చాలా bad procedure అని మాత్రం చెబుతున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :- అధ్యక్షా ! ఇప్పుడు మరొక ఉదాహరణ చెప్పారు, ఏ clause మనం తీసుకువచ్చినా దానిని అమలు జరపడానికి దానికి retrospective effect ఇచ్చినట్లు కనపడదు. అసలు rules అన్నీ కూడా ఇవ్వాళ tobacco మీద వేశాము. ఇంకా ఇతర taxes వేశాము. వాటికి rules stand అవుతున్నాయి. ఈ rules retrospective ఎక్కడనుంచి వస్తున్నది అంటే ఆరోజునుంచి వస్తుంది. మనం చెయ్యని Act మన చేతిలోకాని Act లు వేసినటువంటి assesments ఇవన్నీ కూడా ఇవ్వాళ legalize చెయ్యడం దానిని retrospective effect ఇవ్వడం అనేవి out of order అవుతుంది. ఇదివరకు Act లో ఇచ్చినట్లయితే ఈ provision తీసుకురావలసిన అవసరమే లేదు. దానికంటె when we are unable to do something we have got another bill or rule to enable us. అందువల్ల ఇది చాలా serious గా ఉన్నదని తోస్తున్నది. అందువల్ల దానిని ఆపనన్నా ఆపాలి లేకపోతే part III ని rule out చేయమనైన కోరుతున్నాను.

The Hon. Sri D. SANJIVAYYA:—

When we amend the main Act, should we not also amend the Rules pertinent to them?

Mr. SPEAKER:— You say it is a consequential amendment.

The Hon. Sri D. SANJIVAYYA:— That is what I feel very honestly, though Mr. Venkateswarlu may feel that I am not convinced. So far as I am concerned, I am very clear in my mind. The definition of the word 'turnover' is defined and it is given retrospective effect from 1947 and rules are framed under the Act.

Mr. SPEAKER:— Then it will be inconsistent. You will be landing on some absurd positions. The Act says one way and the Rules say a different way.

The question is:

PART—III.

"The amendments to the Madras General Sales Tax (Turnover and Assessment) Rules, 1939, issued in G. O. No. 723 Finance dated 9th November, 1955 published at pages 600-601 of the Rules Supplement to Part I of the Andhra Gazette dated the 1st December 1955 shall be deemed to have come into force from the commencement of the Madras General Sales Tax (Amendment) Act, 1947 (Madras Act XXV of 1947) so far as they relate to the amendments made by section 2 of the Madras General Sales Tax (Andhra Amendment) Act, 1954 (Andhra Act XIII of 1954) and the repeal of section 8-B of the Principal Act by section 4 of the said Amendment Act.

The motion was carried and the Rule was approved.

(2) AMENDMENT TO SCHEDULE IV TO THE MADRAS DISTRICT MUNICIPALITIES ACT, 1920.

The Hon. Sri A. B. NAGESWARA RAO:—Mr. Speaker, Sir, I move that the following draft of a rule proposed to be made by the Governor of Andhra, in exercise of the powers conferred by sub-section (1) of Section 305 of the Madras District Municipalities Act, 1920 (Madras Act V of 1920) altering schedule IV to the said Act, be approved.

DRAFT RULE.

In the said Schedule, for clause (o), the following clause shal be substituted, namely:—

"(o) selling wholesale or retail, or storing for wholesale or retail trade or for purposes other than private or domestic use, rice and broken rice, grain, ground nut, tamarind, chillies, jaggery, pulses, flour, bran oil cakes or agricultural produce including

fruits and other horticultural produce which is likely to attract rats."

305 వ సెక్షన్‌లో "The State Government may make rules altering, adding to, or cancelling any of the following schedules to this Act, namely, Schedules II, III, IV, V and VI." అని ఉన్నది. అంతేకాక షెడ్యూలులో ఇలాఉంది.

"The assessment books shall be completely revised by the executive authority once in every 5 years. The executive authority may amend the assessment books at any time between one general revision and another inserting therein or removing therefrom any property or by altering the valuation of any property or the amount of the tax, the State Government may make in this behalf by substituting therein for the name of the owner or any property the name of any other person who has succeeded by transfer or otherwise to the ownership of the property. Such amendment shall be deemed to have taken effect on the first day of the half year in which it is made."

"Provided that when the amendment is made in any half-year after the demand notice for the half-year has been issued, it shall have effect only from the succeeding half-year except where fair rent of a building together with the land appurtenant to it has been determined by the Controller under the Madras Building Rules."

మునిసిపాలిటీలలో ఇదివరకు executive authority తరఫున Commissioner ను వేసి 5 సంవత్సరముల కొకసారిఆస్తిపన్నులవ్యవహారంలో హెచ్చుతగ్గులు సరిచూడడం జరుగుతోంది. Municipality ఈ ఆదాయం సరిగా రాబట్టకపోవడం మూలాన ఇది వేయవలసి వచ్చినది. 1954 వ సంవత్సరంలో బెజవాడ, ఆదోని, ప్రొద్దుటూరు మ్యునిసిపాలిటిలలో assessment సరిగ్గా ఉన్నాయో లేదో, వాటికి రావలసిన రాబడి వస్తున్నదో లేదో పరీక్షచేయడానికిగాను ముగ్గురు Deputy Collectors ను వేశారు. వారి రిపోర్టునుబట్టిచూస్తే చాలా leakage of revenue ఉన్నదని చాలా లోట్లుఉన్నాయని, assesment లోట్లుఉన్నాయని తెలుస్తున్నది. ఒక్కొక్క Municipality కి ఒక్కొక్క Commissioner ను taxes revise చెయ్యడానికిగాను వెయ్యవలసి వస్తోంది.

ఈ మంత్రిత్వము స్వీకరించిన తరువాత గుంటూరు మునిసిపాలిటీ, పెద్దాపురం మునిసిపాలిటీ, విశాఖపట్టణం మునిసిపాలిటీలనుంచి ఈ revising authorities సరిగా చేయటంలేదని అక్రమంచేశారని, favouritism చూపించారని మొదలైన complaints చాలా వచ్చాయి. పెద్దాపురము మునిసిపాలిటీ దావాదాకా వెళ్ళింది. అందుచేత Local Finance Committee, Taxation Enquiry Committee, Chamber of Chairmen వీరంతా కలిసి ఒకసూచన చేశారు.

ఒక pool of officers కు training ఇచ్చి, uniformity ఉండేటట్లు చూచి అన్ని మ్యునిసిపాలిటీలను ఆ trained pool of officers చేతనే "revision of taxes once in five years, in quinquiennial revision' చేయడానికి ఏర్పాటు చేయవలసిందని Chairman కూడా కోరారు.

దానికి ప్రభుత్వము అంగీకరించి, Local Finance Committee, Taxation Enquiry Committee చేసిన సూచనలమీద, ఈ clauses దాంట్లో చేర్చవలసి వచ్చింది. ఇదివరలో quinquennial revision కు staff ను వేసినప్పుడు కూడా Commissioners గా ఉన్నవారినే వేసి వారి జీతాలంతా Municipalities భరించాయి. కనుక ఇప్పుడు కూడా అవే భరిస్తాయి. అందుచేత దీనివలన మునిసిపాలిటీలకు వచ్చే నష్టమేమీలేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఇప్పుడు ముఖ్యంగా ఈ Municipalities కు ఆదాయం కావాలి. వాటికి చాలా లోట్లు ఉన్నాయి. Water supply, drainage schemes, ఇవన్నీ చేయవలసినటువంటివి చాలా ఉన్నాయి. ఇప్పటికి, 35 మునిసిపాలిటీలలో, 19 లో మాత్రమే, water supply schemes అమలులో ఉన్నాయి. తక్కిన 16 మునిసిపాలిటీలలో, కొన్నిటిలో ఈ schemes execution లో ఉన్నాయి, కొన్నిటిలో, ఇవి ఇంకా investigation లో ఉన్నాయి. వీటన్నిటికి, కొద్ది లక్షలమీద వ్యవహారం జరుగుతూ ఉన్నది. రాష్ట్రప్రభుత్వము వాటికి grant గాని, loan గాని ఇచ్చే పరిస్థితిలో లేదు. కేంద్రప్రభుత్వము ఈ మునిసిపాలిటీలకు Water supply and Sanitation scheme క్రింద అప్పు ఇస్తున్నారు. ఈసంవత్సరంలో, 1955–56లో, ఒక కోటి రూపాయిలు యిస్తామని అన్నారు. ఇప్పటికి 75 లక్షల అప్పు ఇచ్చారు. ఇంకొక పాతిక లక్షలు రూపాయలు మార్చి ఆఖరులోగా ఖర్చుకాబోతున్నది. రాష్ట్రప్రభుత్వము ఆ ధనము తీసుకువచ్చి ఈ మునిసిపాలిటీలకు అప్పుఇస్తుంది. అయితే ఈఅప్పు తీర్చేదానికి ఒక విధానం కావాలి. అప్పుఇచ్చేకాడికి మామూలుగా ఇది ఇచ్చినట్లైతే తీరుతుందా, అనే ఆలోచన ఉంటుంది. మునిసిపాలిటీల ఆదాయాన్నిబట్టి చూస్తే, taxes increase చేసుకొని సక్రమంగా రావలసిన పన్నులు రాబడుతున్నారా లేదా అని చూడవలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. ఇవి సక్రమంగా రావడంలేదని ముగ్గురు డిప్యూటీ కలెక్టర్లు మూడు మునిసిపాలిటీలు తనిఖీచేసి report ఇచ్చారు. కాబట్టి ఇవన్నీ ఆలోచనచేసి ఈ valuation officers ను వేసి సక్రమంగా, State లో ఉన్న అన్ని మునిసిపాలిటీలలోను ఒకేరీతిగా పన్నులు వేయడానికోసం ఈసవరణ తీసుకురాబడింది. Foreign countriesలో కూడ ఇప్పుడు ఈ rights assert చేస్తున్నారు. England and United Kingdom లో కూడ, Valuation Officers ను పెట్టి, తద్వారా ఇవన్నీ సక్రమంగా చేయడం జరుగుచున్నది. ఇదివరకు ఈ Valuation Officers కు ఆ revision చేసినంతవరకే పూచీగాని, దానితరువాత వారికేమి పూచీ లేకుండాపోతున్నది. ఇప్పుడు, ఈ trained pool of officers ను వేసిన తరువాత, వారికి permanent responsibility ఉంటుంది. కాబట్టే ఈ trained pool of officers ను ఏర్పాటుచేస్తున్నాము. కాబట్టి దయచేసి దీన్ని సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించవలసిందని కోరుచున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU:— అధ్యక్షా, ఈ Valuation Officers ను వేయడంలో మాకేమి అభ్యంతరంలేదుగాని, దీన్ని logical గా ఆలోచించి నట్లైతే, ఇది కొంత illogical గా అగుపడుతున్నది. ఎందు వల్లనంటే, ఇప్పుడు ఈ officers యొక్క జీతాలు, provident fund మొద లైనవంతా మునిసిపాలిటీలు భరిస్తాయి,' కాని వారిని ప్రభుత్వము nominate చేస్తుంది. ఈ అధికారము ప్రభుత్వము చెప్పుచేతలలో ఉంటుంది. సాధారణ ముగా ప్రభుత్వోద్యోగులు అనేకమంది ఉంటున్నారు. వీరిలో కొంతమందిని దీనికి అప్పెపెట్టి ఈ valuation చేయడానికి పంపిస్తే సబబుగా ఉంటుంది.

The Hon. Sri A. B. NAGESWARA RAO:— ఇప్పుడు ప్రభుత్వమే వీరిని appoint చేస్తున్నది. డబ్బుమాత్రము మునిసిపాలిటీలు భరిస్తున్నాయి. ఇప్పుడు రాబోయే trained pool of officers అంతాకూడా Commissioners గా ఉన్నవారే. వారికే training ఇచ్చి, ఈపన్నులు వేసే విధానము అన్ని మునిసి పాలిటీలలోను uniform గా చేయవలెననే అభిప్రాయముతో ఈవిధంగా చేస్తు న్నాము. ఇదివరలో quinquennial revision కు offiicers ను వేసినప్పుడు వారు ఏమునిసిపాలిటీలలో పనిచేశారో, ఆ మునిసిపాలిటీలు వారికి pay చేశారు. ఇప్పుడుకూడ వారే pay చేస్తున్నారు. కనుక ఇప్పుడు దీనివల్ల వారికేమి అధి కంగా ఖర్చులేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఏమీలేనప్పుడు అనవసరంగా ఈ amendment ను ఎందుకు తీసుకొని వస్తారు? దీనికి ఏదో కార ణము ఉంటుంది. దీనికి వేసేటటువంటి officers ను ప్రభుత్వము nominate చేస్తున్నారు.

The Hon. Sri A. B. NAGESWARA RAO:— ఇప్పుడున్న Commissioners లోనె కొంతమందిని select చేసి, వారికి training ఇచ్చి వారినే వేస్తాముగాని ఇతర Departments లో నుంచికాదు. ఇదివరకు Commissioners గా ఉన్నవాళ్ళకే training ఇచ్చి uniform గా అన్ని మునిసిపాలిటీల లోను ఒకేపద్ధతి జరిగేటందుకు ఈవిధంగా చేస్తున్నాము. దీనికి, ఒక instance చెప్పుతాను. నేను ఈపదవి స్వీకరించకముందు మా రాజమండ్రి మునిసిపాలి టీలో, అప్పుడు time తక్కువగా ఉన్నందువల్ల, ఇద్దరు Revision officers ను వేశారు. కొన్ని wards ఒకరికి, మరికొన్ని wards ఇంకొకరికి ఆవిధంగా ఇద్ద రికి అప్పజెప్పారు. అప్పుడు ఆపని సక్రమంగా జరుగలేదని చాలా complaints వచ్చినాయి. ఒకవైపు చేసినవాళ్ళేమో చాలా న్యాయంగా చేసినారని ఇంకొక వైపు చేసినవారేమో చాలా జబర్దస్తీ చేశారని, complaints వచ్చాయి. కాబట్టి అటువంటి లోపాలు ఏమిలేకుండా uniform గా అన్ని మునిసిపాలిటీలలోను ఒకే principle మీద work చేయడానికి ఇది ఏర్పాటు చేయబడింది గాని, దీనివల్ల ఆర్థికంగా మునిసిపాలిటీలకు ఎక్కువ ఖర్చులేదు. ఇదివరకు ఇస్తున్నట్లే, ఇప్పుడు కూడ ఇస్తారు. ఇదివరలో quinquennial revision కు officers ను వేసి నప్పుడు, గవర్నమెంటే వారిని వేశారు. ఇప్పుడుకూడ గవర్నమెంటే ఈ officers ను వేస్తుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU:— అయితే, అసలు ఈ rule వల్ల ఏమి effect లేదని అంటారా ?

The Hon. Sri A. B. NAGESWARA RAO :— మునిసిపాలిటీలకు రావలసిన పన్నులు సక్రమంగా రాబట్టడంకోసం ఈవిధంగా చేస్తున్నాము.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఈ rule నాకు అర్థమయినంతవరకు, పూర్వము ఈ Valuation officers ను మునిసిపాలిటీలే వేసుకొనేవారు, ఇప్పుడు గవర్నమెంటు వేయదలచినట్లు తెలుస్తున్నది.

The Hon. Sri A. B. NAGEWARA RAO:—అప్పుడు కూడ గవర్నమెంటే ఈ officers ను నియమించింది ఇప్పుడు కూడ గవర్నమెంటే నియమిస్తున్నది.

Sri PILLALAMARRI VENKATESWARLU:— అయితే, ఈ amendment యొక్క ఉద్దేశమేమిటి ?

The Hon. Sri A. B. NAGESWARA RAO:—ఈ Commissionersకు training ఇచ్చి వారితో ఈ పని సక్రమంగా చేయించాలనే మా ఉద్దేశం.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Training కోసమని దీంట్లో ఎక్కడా కన్పడడంలేదు. Rule 8 లో ఏమి ఉన్నప్పటికి, లేక పోయినప్పటికి, దానితో ప్రమేయం లేకుండానే "Valuation officers shall be appointed by the State Government" అంటే, Valuation officers ను State Government appoint చేసి తీరుతుందని ప్రత్యేకముగా ఉన్నది. గవర్నమెంటు appoint చేయకూడదని కాదు మేము చెప్పుతున్నది, చేయవచ్చు. కాని ఈ rule బట్టి, మాకు అర్థమయినంత వరకు, పూర్వము, ఏ rule లేకుండానే, illegal గా appoint చేస్తూ ఉండింది. ఇప్పుడు అది legalise చేస్తున్నారు అనుకోవాలి. పూర్వం గవర్నమెంటు appoint చేస్తూ ఉండింది అంటే, వాళ్ల నెత్తిమీద దబాయించి పెత్తనం చేసి ఉంటుంది, rule ప్రకారం మాత్రం చేసి ఉండరు. కనుక ఇప్పుడది legalise చేస్తున్నారు. బాగానే ఉన్నది. ఒక వేళ ఏమైనా మునిసిపాలిటీలలో influences ఉండి, అన్యాయాలు జరిగితే, అటువంటిది లేకుండా చేయాలని ఈవిధంగా rule చేస్తున్నామని చెప్పవచ్చును. బాగానే ఉన్నది. కాని నేను ఒకటి అడుగుతున్నాను. ఈ మునిసిపాలిటీలకు బాధ్యత లేదా అని మంత్రిగారు అనేక పర్యాయములు ఉపన్యాసములలో చెప్పారు. అనేకచోట్ల పొరబాట్లు జరుగుచూ ఉండవచ్చు. ప్రభుత్వస్థాయిలోనైనా పొరబాట్లు జరుగవచ్చు. కనుక పొరబాట్లను ఆధారముచేసుకొని చట్టము చేయడం కాదు. పొరబాట్లు జరుగుతూ ఉన్నట్లయితే, ప్రభుత్వము ఏ stage లోనైనా interfere కావడానికి అధికారమున్నది. అటువంటప్పుడు, మునిసిపాలిటీ అధికారాన్ని ప్రభుత్వము తీసుకొని, ఈ ఆఫీసర్లను ప్రభుత్వము appoint చేస్తూ డబ్బుమాత్రము మునిసిపాలిటీలను ఇవ్వమంటున్నారు. ఈ procedure ఏమంత సబబుగాలేదు. మునిసిపాలిటీలే appoint చేస్తే తమకున్న తాహతును, డబ్బునుబట్టి, హోదానుబట్టి ఆవిధంగా నిర్ణయించుకొంటాయి. అలా కాకుండా

ఆ grade నుబట్టి ప్రభుత్వము నిర్ణయించుకొని appoint చేస్తూ వారిజీతాలు మాత్రము మునిసిపాలిటీలమీద రుద్దడమంటే, ఇది సబబుగాలేదని అనుకొంటు న్నాము. మునిసిపాలిటీలు సరిగా పనిచేస్తున్నవా లేదా అని చూడడానికి ప్రభు త్వానికి ఇప్పటికే అన్ని అధికారాలు ఉన్నాయి. మునిసిపాలిటీల యొక్క అధి కారాలు, ఇప్పటికే చాలా సంకుచితపరచారు. ఒక ప్రక్కనేమో వారికి అన్ని అధికారాలు ఇవ్వాలి, పరిపాలనా బాధ్యత అంతావారికే ఉండాలి, గ్రామపంచా యితీ రాజ్యాలు కావాలి అని ఉపన్యాసాలు చెప్పుతూ మరొక ప్రక్కన, ఈవిధంగా వారి అధికారాలు లాగుకొనడానికి ప్రయత్నంచేస్తారు. దీనికి serious గా object చేస్తున్నాము. దీనికి రెండేపద్ధతులు ఉన్నాయి. ఈ Valuation officers యొక్క జీతాలనైనా ప్రభుత్వమే భరించవలసి యుంటుంది. లేదా, వారిని appoint చేసే అధికారము మునిసిపాలిటీలకే ఇచ్చివేయండి. ఇప్పటికే ప్రభుత్వము అనేకవాటిమీద అధికారాలు తీసుకొన్నారు. ఆలాంటప్పుడు ఇదికూడ తీసుకొని జీతాలుమాత్రము వారిని యివ్వమని చెప్పడం సరికాదు. మునిసిపాలిటీలు పన్నులు సరిగావసూలుచేయక పోతే, దానిమీద ప్రభుత్వము action తీసుకొని, insist చేయవచ్చు. ఎన్నో అధికారాలు ప్రభుత్వానికి ఇప్పటికే ఉన్నప్పుడు, వాటిని ఉపయోగించుకోకుండా, మునిసిపాలి టీలకు ఉన్న కొద్ది అధికారాలు గూడ సంకుచిత పరచడమనేది ప్రజాస్వామికానికి నామరూపాలు లేకుండాచేసినట్లే అవుతుంది గాని మరేమికాదు. ఎక్కడైనా లోపాలుంటే బాగుచేయండి. వాటిలో corruption ఉన్నదంటే, గవర్నమెంటు Departments లో మాత్రము corruption లేదా ? ఇప్పుడు ప్రభుత్వము వేసేటటువంటి ఉద్యోగులుమాత్రము ఖచ్చితంగా, నిష్పాక్షికంగా అమలుపరుస్తారని ఏమైనా హామి ఇవ్వగలరా? మునిసిపాలిటీ నియమించినటువంటి ఉద్యోగి సరిగా పనిచేయకపోతే, అతని మీద చర్యతీసుకొనేటటువంటి అధికారము ఈనాడు ప్రభుత్వానికి లేకపోలేదు. ఆలాంటప్పుడు ఈ amendment తీసుకురావ లసిన అవసరమేమిటి? చివరకు దీనివల్ల ఈ ఉద్యోగులను నియమించడంలో, పక్షపాతము చూపించారు అనేటటువంటి అనవసరమైననిందలకు ప్రభుత్వము గురికావడం తప్ప మరేమి ఫలితము ఉండదని హెచ్చరికచేస్తున్నాము. ఇప్పటికే మునిసిపాలిటీలకు ఉండవలసిన అధికారాలు చాలావరకు లేకుండాపోతున్నాయి.

అలాంటప్పుడు, అసలు మునిసిపాలటీలకు ఏమాత్రముగూడ అధికారాలు లేకుండానేవుంటే, యిప్పుడువుండే యీకాస్త అధికారముగూడ తీసివేయడము ఏమాత్రమూ సబబుగాలేదు. ఈవిషయము మేము యిదివరకే చెప్పాము. అనేక మంది చేర్మనులుగూడ కమిషనరును చేర్మనుకు subordinate గా చేయండి అని ఎన్నోసార్లు అడిగారు. ప్రభుత్వము ఆవిధంగా చేయనేలేదు. (interruption)

ఒక ప్రక్కనఉన్న అధికారాన్నే తీసివేస్తూ చేర్మను అడిగినవన్నీ, ఒప్పు కున్నవన్నీ ప్రభుత్వము యిస్తున్నారా? పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లు యీపబ్లికు బాలటుసిస్టమువద్దు, రహస్య బాలటుపద్ధతే ఉంచండి అని అడిగితే, కాదు అదే ఉండాలి అని ప్రభుత్వము చెప్పింది. మీచేర్మనే చెప్పారని అంటున్నారు. ఎవరు ఒప్పుకున్నారు? మేము ఒప్పుకోలేదే! ఇప్పుడు దీనిలో వున్నప్రకారము చూస్తే, యీబిల్లును ఏచేర్మనుగూడ ఒప్పుకోదు, ఈనాడు మునిసిపాలిటీలకువున్న అధికా

రము కాస్తా, యీ బిల్లుద్వారా, లాగుకొంటున్నారు, ఒకప్రక్కన మునిసిపాలిటీలు అన్నీ ప్రజాస్వామిక సంస్థలుగా develop కావాలి యింకా మునిసిపాలిటీలలో ఎక్కడైనా బలహీనతఉంటే, దాన్ని అరికట్టింపజేయాలి, అని కోరుతూ వున్నప్పుడు, యిప్పుడువుండే అధికారము కాస్తాతీసివేస్తే, యికఅవి ప్రజాసంస్థలు ఏవిధంగా అనిపించుకోగలవు? Corruption అనేది క్రిందనుంచి పైదాకా ఉంటూనేఉన్నది. దాన్ని అరికట్టించటానికి ప్రభుత్వము యేమిచేస్తున్నది? తీసుకున్న చర్యయేమిటి? బ్రిటిషువారు మనకు ప్రసాదించింది యీ corruption ఒక్కటే. దాన్ని పోగొట్ట టానికి మనమంతరము ప్రయత్నించాలి. P.W.Department లో corruption లేదా? లేదని ఎవరైనా చెప్పగలరా? దాన్నితీసివేయటానికి ఏమైనా ప్రయత్నము చేస్తున్నారా? Corruption అనేది నిర్మూలించటానికి మార్గాలు లేవా? అటువం టివి యేవీగూడా ఆలోచించకుండానే, ముందు యీ మునిసిపాలిటీలమీద పడి ప్రభుత్వము విరుచుకుని తినటము ఎందుకు? ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము మునిసిపాలిటీలకు ఉండే కొద్దిపాటి అధికారాలు రద్దుచేయాలనేనా? కాబట్టి ఏవిధంగా చూచినప్పటికినీ, యీ amendment యొక్క అవసరము ఏమి కన బడదని అనుకుంటున్నాము. మునిసిపాలిటీలకు యిప్పుడు ఉండే అధికారాలు తీసివేసి, యింకను సంకుచితపరచి, కేవలము వాటిని నామమాత్రముగా ఉంచ టానికి చేసేప్రయత్నముగా కనబడుతున్నది. ఈ amendment అందుకు ఉప యోగిస్తుందని అంటున్నాను. ఇప్పటికైన ఉన్నటువంటి అధికారాలైనను ఉంచితే మంచిదే. అవిఅయినా ఉంచమని కోరుతున్నాను. మునిసిపాలిటీలకు డబ్బు సరిగా వసూలు కావడములేదు, అందువల్ల యీ amendment తెచ్చాము అని మంత్రిగారు చెబుతున్నారు. డబ్బు ఎందువల్ల వసూలుకావడములేదు. వసూలుకాకపోతే ఒక రెవిన్యూ ఆఫీసరును పంపించండి, తనిఖీచేయించండి, ఖచితముగా వసూలుఅయ్యేటట్టు చూడండి. మునిసిపాలిటీలు శ్రద్ధతీసుకోకపోతే, action తీసుకొండి అంతేగాని, ఎవరినో వేరేవేస్తామని అంటే, యిప్పుడు ఉన్న అధికారమును తీసివేయడమేగదా! రివిన్యూఆఫీసరును వేసి, రిపోర్టు తెప్పించి, defects note చేయించి కౌన్సిలుకు పంపేటట్లు చేయవచ్చు. కౌన్సిలు యాక్షను తీసుకోకపోతే, తగినచర్య తీసుకోవచ్చుగదా! పైన చైర్మను వుండగా యింకా ఎవరినో మునిసిపాలిటీకి సంబంధించని వారిని ఒక చిన్న అధికారినివేసి, ఆయనకు యీ assess చేసే అధికారము ఒప్పగించడము, చైర్మనును సభ్యులను కాతరుచేయ కుండా పనులు జరిగించడమనేది పూర్వముఉన్న beauracratic rule ను యింకా continue చేయడము తప్ప మరేమి కాదని చెబుతూ, ప్రభుత్వము తెచ్చిన యీ amendment ను ఉపసంహరించుకో వలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

Sri K. VENKATARAMANAYYA:— అధ్యక్షా, స్థానిక పరిపాలన మంత్రిగారు ప్రభుత్వముతరఫున సవరణ ప్రతిపాదిస్తూ, కొంతమంది కమిషనర్సును ప్రత్యేకంగా select చేసి, వారికి training యిప్పిస్తామని అంటున్నారు. Valuation కట్టటానికి వారికి training యిచ్చేది ఎవరు? అది ఏవిధమైన training? ఈ valuation అనేది కమిషనరుయొక్క అభిప్రాయముమీద వుంటుంది గాని, దీనికి ప్రత్యేకంగా ట్రైనింగుఅంటే, అది యేవిధమైన ట్రైనింగో నాకేమి అర్థముకాకుండా ఉన్నది. ఈ training యొక్కరూపము యేమిటి? ఈ training యివ్వటానికి సమర్థులైనవారు ఎవ్వరు? అందులో valuation

కట్టాలంటే, ఒక వీధిలోఉండే property కి గాని, building కు గాని value యింకొక వీధిలో ఉండదే. ఈ value అనేది, ఆయా చోట్లనుబట్టి ఉంటుంది గదా? దీనికి ఒక fixed procedure అనేది ఉండటానికి వీలు వుండదే. ఆ property మీద assessment వేయటానికి అక్కడ మునిసిపల్ కమీషనరు ఉద్దేశ్యములో అక్కడ property మీద ఉండే capital value మీదకాని, లేక పోతే ఆ building మీద వచ్చే అద్దెమీదకాని, యీ assessment వేయటానికి వీలుండదు. అద్దె వస్తున్నదంటే, ఆ అద్దె యింతఅని స్పష్టముగా తెలిసిఉంటే, దానిమీద assessment వేయటానికి వీలుఉంటుంది, మిగతాది capital value అంటారు. ఈ capital value కట్టాలంటే స్థలముఖరీదు కట్టాలి, తరువాత స్థలముమీద వున్న building ఖరీదు కట్టాలి, roof ఖరీదు కట్టాలి, యిటువంటివి యెన్నో విషయములు ఆలోచించవలసి ఉన్నది. ఇటువంటివి assess చేయటానికి, దీనికి ఒక విధమైన ట్రైనింగు అనేది యిప్పించుతామని మంత్రిగారు అంటుం న్నారు. అంటే, దీనికి Training college ఏదైనా open చేస్తున్నారా? అందులో training యిచ్చేది ఎవరు? Training యివ్వగలిగినవారు ఎవరు? ఈ training సాధ్యమయింది కాదు. ఈ assessment విషయములో ఒక training యివ్వడము, దానిమీద పనిచేయడము అనే విషయము సాధ్యమయ్యేది కాదు. ప్రభుత్వము మునిసిపాలటీలకు కమీషనర్సును వేసేటప్పుడు, యీ valuation కట్టగలవారు, assess చేయగల సమర్థులనే వేస్తున్నారుగదా! ఇంకాయిటు వారికన్నా యింకాసమర్థులైన వారని అంటే, నాకేమీ అర్థము కావడములేదు. అంటే ప్రభుత్వానికి యిప్పుడు ఉండే కమీషనర్ప మీద నమ్మ కము లేకనా, మరొకరిని వేయాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నది? అయితే యీ training అందరికీ యిప్పిస్తారా? ఈ training యిచ్చేది ఎక్కడ? ఏ విష యములో యిస్తారు? ఆ training యొక్క స్వభావము, రూపము యేమిటో నాకు అర్థము కావడములేదు. ఈ training యొక్క రూపము యిది అని అర్థము చేసుకోటానికి గూడ సాధ్యపడదు. అయినా ఆ training యిచ్చేవారిలో ఎవరైనా experts ఉన్నారా? ఆ training యిచ్చేవారిని జి. డి. ఏలుగా వేస్తారా, లేక యింకా ఎవరిని వేస్తారు? ఇదంతా చూస్తే, నాకేమీ బోధపడ డము లేదు. ఏవో instructions యిస్తామని మంత్రిగారు చెబుతున్నారు. ఏమిటి ఆ instructions? అవి ఎలాంటి instructions వో గూడ నాకు బోధపడడము లేదు.

ఇక రెండవ విషయము ఉన్నది. ఇదివరకే quinquennial revision అని ఉన్నది. ఇది అయిదు సంవత్సరముల కొకసారి యీ valuation కట్టి rates ను revise చేస్తూ ఉంటారు. అయిదు సంవత్సరములే కాకుండా యీ లోపుగా కూడ చేయవచ్చు అని యిప్పుడు యిందులో ఒక provision గూడ పెట్టారు. ఈ provision పెట్టటముతో ఏమి జరుగుతుందంటే, యిది సాధార ణముగా మునిసిపాలటీలతో సంబంధము, అనుభవము ఉన్నవారి కందరికీ తెలిసిన విషయమేగాని, దీని స్థానిక పరిపాలన అని అంటున్నాము గదా! ఇందులో పార్టీలు ఉంటున్నవిగదా! ఈ valuation అనేది అందరూగూడ ఒకే విధముగా valuation అభిప్రాయము యిస్తారా? ఈ మునిసిపాలటీలలో గూడ అయిదు సంవత్సరముల కొకసారి ప్రజలచేత ఎన్నుకోబడ్డ సభ్యులేగదా? అందులో

పార్టీలు, పార్టీ విబేధాలు ఉంటున్నప్పుడు, అందరు ఒక property విషయమై ఏకాభిప్రాయము యిస్తారా! ఒక పార్టీకి యిష్టమైతే, యింకొక పార్టీకి అది యిష్టము ఉంటుందా! మరల అదే పార్టీవారు అయిదు సంవత్సరాలు తరువాత ఎలెక్షనులో నెగ్గినా, నెగ్గకపోయినా, ఎదురుపార్టీవారు కావచ్చు. ఒకవేళ యీ లోపలనే ఆ valuation revise చేయవచ్చు. ఆ valuation కట్టేటప్పుడు గూడ తక్కువది ఎక్కువ చేయవచ్చు, ఎక్కువది తక్కువ చేయవచ్చు. లేకపోతే అదిపూర్తిగా రద్దుకూడ చేయవచ్చు. ఇటువంటి విధానము యీ amendment లో ఉన్నది. ఇటువంటి అధికారము వేరే యిచ్చినట్లయితే, యిక యీ quinquennial revision అనేదిపెట్టి, ఆ revision లో పెట్టింది, మరల వచ్చే సంవత్సరమువరకూ ఉండాలి, ఈలోపుగా ఏవైనా public buildings ను public purpose కొరకు తీసుకుంటే, ఆతీసుకునే అధికారము యీ మునిసిపాలిటీలకు అప్పుడుకూడ ఉండనేఉన్నది. అంతేకాకుండా ప్రత్యేకంగా యీ అయిదు సంవత్సరముల లోపల మరల యీ assessmentను తగ్గించటానికి, ఎక్కించటానికి, అధికారము వేరే వారిచేతులలో పెట్టినట్లైతే, యిప్పుడు ఉండే పార్టీవిధానాలలో అధికారుల చేతులలో క్రొత్త అధికారాలు పెట్టితే, అప్పుడు ఎవరైతే అధికారములోకి వస్తారో, వారు వారియొక్క వ్యతిరేకపార్టీవారిని బాధపెట్టటానికి అవకాశము కలుగుతుంది. ఒక్కసారి యీ quinquennial revision అనేది ఏర్పాటుచేస్తే, అది అయిదు సంవత్సరముల వరకూ ఉండితీరాలి. ఈలోపుగా దానిని మార్చకూడదు. అటువంటిది యీ సవరణ మూలముగా ఒకసంవత్సరము reviseచేస్తే, వచ్చేసంవత్సరమే మార్చడము, దానిని మరల ఆపై సంవత్సరము మార్చడము, యీ విధముగా ప్రతి సంవత్సరము revise చేస్తూపోతూఉంటే, వాస్తవముగా అక్కడ టౌన్సులోఉండే ప్రజలు చాలా బాధలుపడటానికిఅవకాశములుకలుగుతాయనిఅంటున్నాను. కాబట్టి యీtraining యివ్వడము అనేదానిలో అర్థము యేమికనబడదు. అసలు ఈ training కు కారణము ఎమిటో తెలియడము లేదు. ఇవికాకుండా మిగతా provisions ఏ విధముగా ఉన్నప్పటికినీ, ప్రస్తుతము ఈ మునిసిపాలిటీలు ఏలాగు ఉన్నవంటే, యిప్పటికే ప్రతి సంవత్సరమూ గూడ సాధారణముగా సంవత్సరానికి ఏడు, ఎనిమిదిసార్లో ఈ మునిసిపల్ యాక్టు amend చేయడము అవుతున్నది. ఇంత మటుకు వచ్చిన amendments అన్నీ slips లోనూ, bits లోనూ వస్తూన్నవి. అసలు ఏ సెక్షను ఎప్పుడు, ఎట్లా amend చేశారనేది గూడా కోర్టులకువెళ్లే లాయర్లకే తెలియని పరిస్థితులుంటున్నవి. ఒకే సంవత్సరములో ఒకనెలలో ఒక amendment వస్తే మరుసటి నెలలో యింకొక amendment వస్తున్నది. ఇప్పటికే ఎన్నో amendments వచ్చాయి. పుస్తకము అంతా స్లిప్పులే. ఇవి అన్నీ అతికించుకోటానికి గూడ వీలుకలుగడము లేదు. ఈ కష్టము అంతా పడలేక పుస్తకము కొనుక్కుంటే, వచ్చే సంవత్సరము లోపుగా ఎన్నో slips వచ్చి పడుతాయి. ఇక వచ్చే సంవత్సరము ఆపుస్తకము పనికిరాకుండా పోతున్నది. ఈవిధముగా వుంటున్నది యీయాక్టుయొక్క amendments, యాక్టుకూడాను. ఈ amendments కు అంతూ పొంతూ ఉన్నట్లు కనబడదు. ఏదైనా ఒకసారి amendment చేశారు అంటే, అందులో ఏదైనా అర్థమువుంటుంది. ప్రతినెల

గూడ amendment లే అయితే, దీనికి limit ఎక్కడ కనబడలేదు. కాబట్టి ఎప్పటికప్పుడు యీవిధముగా bits bits గా వచ్చేబదులు, ఏదైనా ఒకేసారి ఒక సమగ్రమైన యాక్టును తయారుచేయగూడదా అని అంటున్నాను. ఇదివరకు ఎప్పుడో ఏ 1920 సంవత్సరములోనో, Minto Morley Reforms ప్రవేశపెట్టి నప్పుడు యీ మునిసిపల్ యాక్టును తయారుచేశారు. అప్పటినుంచి యిప్పటి వరకూ అన్నీ amendment లే వందలకొద్దీ ఉన్నవి. మనకు Independence రాక ముందు బ్రిటిషువారి హయాములో, అప్పుడుduel Governments, transferred subjects క్రింద చేసిన యాక్టుయిది. అప్పటినుంచి ఏ నలభై యాభైసార్లో amend అయివుంటుంది. కాబట్టి యిటువంటి amendments అన్నీ consolidate చేసి ఒకే పర్యాయము ఒక సమగ్రమైన బిల్లునుతెస్తే బాగాఉంటుంది. ఎప్పుడెప్పుడు ఏయేసెక్షనులు amend అయినవో లాయర్లకు గూడ తెలియదు. ప్రజలకు అసలు తెలియటానికే సావకాశము లేదనుకోండి. అందుచేత యిటువంటి amendments ను ప్రజలమీద పెట్టితే, ప్రజలు ఒప్పుకొనే ఒప్పుకోరు. వాళ్లను ఈ పన్నులతోనూ, revised rates తోనూ బాధించడము మంచిదికాదు. అప్పుడు బ్రిటిషువారి హయాములో duel Government ఉండేదనుకోండి. ఈ యాక్టు amend చేయడము యింతమటుకు ఎట్లా అయిందంటే, యిక్కడ ఒక సెక్షను, అక్కడ ఒక సెక్షను, amend చేశారు. ఈ amendments ఎవరికీ అర్థముకావు. కాబట్టి ఈయాక్టును సమగ్రంగా amend చేస్తూ ఒక comprehensive Bill ను తీసుకొనిరావటానికి ఒక Select Committee ని వేసి, Local Self Government క్రిందఉన్న District Boards Act గాని Municipal Act గాని సక్రమంగా పనిచేయటానికి amendment చేయించాలి. లేకపోతే ప్రజలకు చాలా యిబ్బందికరముగా వుంటున్నది. అయితే మంత్రిగారు ఒక్క విషయము చెప్పారు. అదిగూడ ఆలోచించ దగినదే. ఇప్పుడు మనకు విశాలాంధ్ర వస్తున్నదిగదా, ఇప్పుడే ఒకే బిల్లును చేయకూడదు అని అడిగితే, అక్కడ తెలంగాణాలో స్థానిక పరిపాలన ఏవిధంగా జరుగుతున్నదో మనకు తెలియదు, ఇక్కడ జరిగేది మనకు తెలును. కాబట్టి విశాలాంధ్ర వచ్చినతరువాత అక్కడ పరిస్థితులుగూడ చూచి ఒక సమగ్రమైన బిల్లును తేవచ్చునని అన్నారు. ఇదిగూడ ఆలోచించదగ్గ విషయమే. అప్పుడు ఏలాగూ ఒక Select Committee ని వేయాలి, తప్పదు. అందువల్ల యిప్పుడు Select Committee వేయడము సమంజసము కాదనే సంగతి ఒప్పుకోతగ్గ విషయమే. అయినను ప్రస్తుతము కలుగుతున్న యిబ్బందులు, కష్టములు యేమిటో మంత్రిగారు వివరించారు. వారు రాజమండ్రి మునిసిపాలిటీ విషయము ఒక ఉదాహరణగా తెచ్చి చెప్పారు. అక్కడ యిద్దరిని వేరువేరుగా Assessment Officers ను వేస్తే, యిద్దరు వేరే వేరే అభిప్రాయములతో assess చేశారనిన్నీ, అది ప్రజలకు సమ్మతపడలేదని అన్నారు. వారుచెప్పినది నిజమే అయితేకావచ్చు. ప్రపంచములో యీపార్టీలు, సభ్యులు ఎన్నికలు ఉన్నంతవరకు పార్టీవిభేధాలు లేకుండాపోవు. ఎన్నిపార్టీలుఉంటే, వారిభావాలు, వేరువేరుగానే ఉంటాయి. అన్నీ ఒక్కటిగా ఉండవు. ఇది ఒక్కటేకాదు. ఒక విద్యార్థి పరీక్షకు వెళ్ళితే, ఒకమేష్టరు పరీక్షచేస్తే, First class లోకి fit అవుతాడని వ్రాశాడు. అదే విద్యార్థిని యింకొకరు పరీక్షచేస్తే, నాల్గవక్లాసుకు fit అవుతాడని వ్రాశాడు. చివరికి ఆ విద్యార్థిని ఏదోవిధముగా రెంటికి మధ్యగావుండే రెండవ

క్లాసులో వేద్దామని తీర్మానించడము జరిగింది. కాబట్టి యిటువంటి విషయము ఒక్కరిమీదనే ఆధారపడి ఉండడము మంచిది. ఒక property కి valuation కట్టమని పదిమందిని పంపిస్తే, పదిమందికూడా పదివిధాలుగా అభిప్రాయాలు యిస్తారు. అందరూ ఏకగ్రీవమైన అభిప్రాయము యివ్వరు, యివ్వలేరు. కాబట్టి యిప్పుడు మంత్రిగారు చెప్పిన training లో అర్థము యేమీ కనబడదు. దాని వల్ల ప్రయోజనము యేమీలేదు. ఈ training యిచ్చినందువల్ల, ప్రభుత్వానికి ఖర్చుతప్ప దానివల్ల లాభముఉండదు. ఈ training వల్ల అయ్యే ఖర్చుగూడ మునిసిపాలిటీలమీదనే వేయబోతారు. అది అక్కడ town people నుంచే వసూలు చేస్తారు. కాబట్టి ఉపయోగము లేనిదానికొరకు యింతశ్రమ, ఖర్చు ఎందుకో నాకు అర్థముకావడములేదు. ఇదిఅంతా మంత్రిగారు ఆలోచించినట్లు కనిపించదు. అందుచేత యీ అయిదు సంవత్సరములలోపల assessment ను మార్చవలెననే అధికారము యింతవరకు యాక్టులో లేదనికాదు. ఇప్పుడు యీ సవరణ బిల్లుద్వారా తెచ్చిపెట్టనక్కరలేదు. ఈ revision వారు చేస్తూనే ఉన్నారు. నాకు Municipalities తో సంబంధము ఉన్నది, అనుభవముగూడ ఉన్నది. స్వానుభవముతోనే నేను చెప్పగలుగుతున్నాను. ఇందులోవుండే సాధక బాధకాలు నాకు బాగా తెలుసు.

The Hon. Sri A. B. NAGESWARA RAO:—అది యిందులోలేదు. ఇదివరకే ప్యాసుఅయిందని అంటున్నాను. క్రిందటి ఎసంబ్లీలోనే ప్యాసుఅయిందని మనవిచేస్తున్నాను.

Sri K. VENKATARAMANAYYA :— ఇప్పుడు మంత్రిగారు చెప్పినటువంటి ట్రైనింగు ఎలాంటిదో నాకేమి అర్థముకావడములేదు. ఈ training యిచ్చేది లోకల్ బోర్డు యిన్స్పెక్టరు జనరలా? లేకపోతే లోకల్ సెల్ఫు గవర్నమెంటు సెక్రటరీయా, ఎవరు ఇందులో యీట్రైనింగు యిచ్చేది? అందులో దానికి ట్రైనింగు యివ్వదగినవారు ఎవరు? ఈ ట్రైనింగు యిచ్చేవారి qualifications యేమిటి? యేమిటిఉండాలి? లేకపోతే ఈ taxation పద్ధతులు ప్యాసు అయినవారు ఎవరైనాఉన్నారా? లేకపోతే జి. డి, ఎ. ప్యాసు అయినవారా? ఇది ఎవరు యివ్వగలరో చెబితే, అప్పుడు అర్థము చేసుకోడానికి వీలు అవుతుంది. నాకు తెలిసినంతమటుకు స్థానిక పరిపాలనలో ఉండేవారికి ఎవరికి గూడ యీ taxation, valuation విషయము అర్థము సాధారణముగా కాదు. అందువల్లే యీ training యిచ్చేవారు ఎవరో చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను.

Sri L. LAKSHMANADAS :— అధ్యక్షా ! ఇప్పుడు మంత్రిగారు తీసుకువచ్చిన ఈ amendment ను నేను పూర్తిగా బలపరుస్తూఉన్నాను. ఎందుకంటే ఈ పన్నులు వేసే విధానంలో అక్కడున్న Commissioners వేయడం మూలంగా అక్కడ అధికారంలోయున్న పార్టీల ప్రాబల్యం వస్తుందని, కొన్ని అన్యాయాలు జరుగుతూయున్నవనీ అటువంటి complaints వస్తున్నాయని చెబుతున్నారు. అది నిజమే. అందుచేతనే ప్రభుత్వమే ఈనాడు Valuation Officers ని వేసి, న్యాయంగా పన్నులు విధించడంగురించి, అక్కడున్న value

కట్టి విధించడం విషయంలో ప్రభుత్వమే ఈచర్య తీసుకున్నందులకు ముఖ్యంగా నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎందులకంటే ఈనాడు దేశంలో పన్నుల భారం మ్యునిసిపాలిటీలలో కూడా జరుగుతూయున్న ఖర్చులలో కూడా చాలావరకూ ప్రభుత్వాలే భరించడం జరుగుతోంది. గ్రామసీమలలో కేవలం అక్కడున్న పన్నుల తోనే అక్కడ జరగడంలేదు. ఈపన్నులు తీసుకువెళ్లి పట్టణాలు అభివృద్ధిచేయ వలసిన రోజులు బ్రిటిషు గవర్నమెంటులో జరిగిన విషయాలు. కాని ఈనాడు మాత్రం మన పట్టణాలలో ఆవిధానం కాకుండా అక్కడ ప్రజలే పన్నులు ఇచ్చు కొని తమ సౌకర్యాలను గురించి వాళ్లే కట్టుదిట్టంగా పనులు చేయించుకోవలసిన పరిస్థితులు ఈనాడు వచ్చాయి. అందుచేత, ఈ **Valuation Officers** ను వేయ డానికి ప్రభుత్వమే తలపెట్టడం చాలా సంతోషమైన విషయం. అది చాలాబాగా యోచనచేసి చేశారని నేను భావిస్తున్నాను. వెంకటేశ్వర్లుగారు మునిసిపాలిటీల అధికారాలు తీసేస్తున్నారు, అధికారాలు అసలే తక్కువని అవికూడా తీసేస్తున్నా రని చెబుతున్నారు. కాని ఇది అధికారాలు తీసివెయ్యడం ఎంతమాత్రంకాదు. ప్రభుత్వమే ప్రత్యేకంగా దాన్నిగురించి **appoint** చేసిన **officer** లనే, నిష్పక్ష పాతంగాఉన్న **officer** లనే పంపించి అక్కడున్న **rate** లు న్యాయంగా సవరిం చాలనే ఉద్దేశ్యంతో వేసినప్పుడు మ్యునిసిపాలిటీకి ఉన్నఅధికారం ఎల్లాతగ్గిపోతుందో నాకు అర్థంకావడంలేదు. అందుచేత ఈ **amendment** నేను సంపూర్ణంగా బల పరుస్తున్నాను. ఐతే ఈ **officer** లు ఎవరు? వీరికి ఇచ్చే **training** విషయం ఏమిటి? అని రమణయ్యనాయుడుగారు చెప్పినదానితో నేనుకొంచం ఏకీభవిస్తు న్నాను. వీళ్ళకు ఎవరు **training** ఇవ్వడం? ఎటువంటి **training** ఇవ్వడం అనేవిషయంలోకూడా ప్రభుత్వం యోచన చెయ్యాలని మాత్రం నేను మనవి చేస్తున్నాను. బాగా అనుభవంఉన్న **Chairman** వారికి ప్రత్యేకమైన **training** ఇవ్వాలి. అక్కడఉన్న స్థానిక పరిస్థితులు బాగాతెలుసుకొని అన్యాయం జరగ కుండా చూచేవారిని **appoint** చేయడం, ఆ ఆఫీసర్లు 5 సంవత్సరాలకు ఒకసారో లేక మధ్యకాలంలోనో అక్కడకువెళ్లి **revise** చేయడం చాలాబాగానే యున్నది. ఎందుకంటే అక్కడున్న **municipal** కమిషనరే **value** వెయ్యడంమూలంగా కొన్నిఇబ్బందులు కలుగుతున్నాయి. అక్కడ అధికారంలోయున్న పక్షంతో వారు సహకరించడం, వారికి వ్యతిరేకంగా ఉన్నవారిపైన **rate** లు హెచ్చుగా వెయ్యడం జరుగుతూ ఉన్నదనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ **amendment** ను నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను కాని ఈ **training** ఇవ్వడం విషయం లోనూ, ఉద్యోగులను **appoint** చెయ్యడం విషయంలో మాత్రం ప్రభుత్వం జాగ్రత్తగా గమనించాలని నేను మనవిచేస్తున్నాను. ఏసందర్భంలో చూచినా **Revenue Department** వారే వస్తున్నారు. **Municipalities** లోకి వారే రాదలచుకుంటున్నారు. ఇవతల **Planning**కూ వాళ్ళే రాదలచుకుంటున్నారు. **Revenue Department** వారు, వారేసక్రమంగా జరుపుతున్నామనీ, ఇతరులు పనికిరారనే ఒక నిర్ధారణ చేయబోతున్నారు. వారు ఈ **department** లోకి కూడా రావడాకిని ప్రయత్నంచేస్తే ఈ **department** లో ఉన్నవారికి ఉత్సా హం చాలాతగ్గుతుంది. దీంట్లో చాలాఉత్సాహవంతులున్నారు. పట్టణాలు అభి వృద్ధిచేయడానికి సమర్థులైన **Municipal Commissioners** ఉన్నారు. వారిలో అనుభవం ఉన్నవారినీ, మంచివారినీ తీసుకుని వారికి సరియైన **training** ఇచ్చి

వారికి promotions వస్తాయనే నమ్మకం కల్గించాలికాని మళ్ళీ Revenue Department నో, ఇంకో Department నో తీసుకు రాకుండా, ఇందులో బాగా అనుభవం ఉన్నవారినే వేసి వారిచేతనే ఈ valuation చేయిస్తే చాలా సమంజసంగా ఉంటుంది.

* Sri S. VEMAYYA :–అధ్యక్షా ! మంత్రిగారు తీసుకువచ్చిన సవరణను నేను వ్యతిరేకిస్తున్నాను. Local Self Government కు సర్వాధికారాలు ఇస్తున్నామని ఒకప్రక్క చెబుతూ మళ్ళీవారిపైన పెత్తనంచేయడానికి మనం పై అధికార్లను పంపడం అంత సబబుగాలేదని నేనుభావిస్తున్నాను. లోగడకూడా 5 సంవత్సరాలకు ఒకతూరి valuation fix చేయడంఅనేది జరుగుతుండేది. కొన్ని తేడాలు జరుగుతున్నాయని సక్రమంగా జరగడంలేదనీ చెప్పి ఈ Valuation Officers ని వేసినట్లయితే సక్రమంగా జరుగుతుందని ప్రభుత్వం భావించింది. కాని వీరుపోయి సక్రమంగా చేస్తారనే నమ్మకం మాత్రం నాకులేదు. అక్కడకుపోయిన తరువాత అతను ఒక విధానాన్ని అవలంబిస్తే అతనిమీద వ్యతిరేకతైనా రావాలి లేకపోతే అక్కడున్నవారికి puppet గా ఉండైనా పనిచెయ్యాలి. ఈ రెండింటిలో ఒక విధానాన్ని అక్కడ అవలంబించకపోతే అతడు అక్కడ పనిచేయలేడు. ఈవిధంగా valuation fix చేసేటప్పుడు, uniformity maintain చేస్తే ఈతగాదాలన్నీ పోతాయని మంత్రిగారు చెప్పారు. ఐతే ఈ uniformityఎట్లా? ఒక్కొక్క వీధిలో ఒక్కొక్క విధమైన విలువ ఉంటుంది. అద్దె రకరకాలుగా ఉంటుంది. ఒక వీధిలో వందరూపాయిలు వచ్చేఇంటికి, ఇంకొకవీధిలో అల్లాంటిఇల్లు అద్దెకు తీసుకునే వారేఉండరు. ఒకవీధిలో విలువఉండదు. అందుచేత ఈవీధిలోయున్న మేడకూ, ఆ వీధిలోయున్న మేడకూ ఒకే uniform rate fix చేసినట్లయితే అక్కడున్నవారు బాధపడతారు. ఎక్కువగా business జరిగే centre లో యున్న వీధులలో లాభం ఉంటుంది. ఈ uniformity వల్ల చాలామంది ఇబ్బంది పడతారు. కొంతమందికి మాత్రం సరిగానే ఉంటుంది. ఈ uniformity అనేది ప్రదేశాలను బట్టి వీధులనుబట్టి fix చేసి, స్థానికంగా ఉన్నటువంటి councillor ల సలహా తీసుకుని చేస్తేబాగుంటుంది. స్థానికంగాఉన్న councillor 'ఇదిగో ఈ rate fix చేస్తే బాగుంటుందని చెబితే నేను ఒప్పుకోనని Valuation Officer అంటే, ఆ వచ్చిన తగాదాలో ఏనిర్ణయం తీసుకోవాలి ? Valuation Officer ఇచ్చింది correct అనాలా ? లేక స్థానికంగా ఉన్నవాళ్ళు ఇచ్చింది correct అనాలా? ఈ discrepancy సరిచేయడం ఎవరికి వదలాలి అనేదికూడా మంత్రిగారు చెప్పలేదు. ఇటువంటి తగాదాలు వచ్చినప్పుడు ఏనిర్ణయం తీసుకుంటే బాగుంటుందో తెలియపఱచాలి. రమణయ్య నాయుడుగారు training అనేది ఏవిధంగా వుంటుందని ప్రశ్నించారు. నేను మళ్ళీ దాన్నిగురించి చెప్పనవసరంలేదు. ఎవరైనా Provincial Government Servants కి ఉద్యోగాలు ఇచ్చుకోడానికి ఈ Valuation officers ని appoint చేస్తున్నారని ప్రజలలో అపోహ కల్గుటకు అవకాశంఉంది. అక్కడ స్థానికంగాఉన్న Councillors ఇదిగో ఈ basis మీద assessment fix చెయ్యాలని ఈ విధంగా వసూలుచెయ్యాలి, విలువ ఆ వీధుల importance ని బట్టి, business ని బట్టి fix చెయ్యాలని చెప్పే అధికారాన్ని, అమలుజరిపే అధికారాన్ని ఇచ్చి చేయించినట్లయితే బాగుంటుంది కాని పైన ఎక్కడనుంచో ఒక Provincial officer ను పంపించి వారిమీద

పెత్తనం సాగించమనడం మంచిదికాదు. ఐక్యత కుదరదు. వీరికి ఇచ్చే జీతాలు allowance లు వగైరాలు మ్యునిసిపాలిటీ వారు భరించాలని చెప్పడంచూస్తే "పదో పొయ్యిలో కొన్ని పప్పులువేశాను. నీచేత్తో పప్పులు బైటకు లాగితే చెరికాస్త తిందాం" అన్నట్లు కనబడుతోంది. ఇది ఎంత మాత్రం సబబుగాలేదు. I would like to oppose it totally because it is nothing but encroachment on Local Self Government. Therefore I oppose it.

Sri P. NARASIMHAPPARAO :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన మార్పును గురించి కొంతమట్టుకు నేను చెప్పదలచుకున్నాను. కారణము ఏమిటో ట్రైనింగు ఇస్తాము అన్నారు. గాని స్థానికముగా అక్కడి ప్రజలను తెలిసినవారు ఉన్నారుకదా? మీరువేరే ఆఫీసర్లనువేసి వారిద్వారా పనిపూర్తిచెయ్యవలెనంటే ఎందుకు మ్యునిసిపలు కౌన్సిలర్లు, కమిషనర్లు ఉన్నారు? అక్కడినుంచి పెద్దలు వారికి తెలుసును, ward ల సంగతి వారుచెప్పగలరు. అందుచేత కమీషనర్లు చాలును. వేరే వారిని వేసి additional గా ఖర్చుచేసేదానికన్న మ్యునిసిపాలిటీ డబ్బు వేరేఎందుకు ఉపయోగించకూడదు. క్రొత్తగా ఇంకొక ఉద్యోగస్థుడిని extra గా వేసి మీచేతిలో కర్రపెత్తనం ఉంచుకొనవలెననే ఉద్దేశముగాఉంది. స్థానికముగాఉన్న ప్రజలుప ఏరియా అంటే ఆ ఏరియా మంచిచెడ్డలు చెప్పవలసినది అక్కడి మనుష్యులు అంతేకాని వేరే పైనుంచి తెచ్చి ట్రైనింగు ఇచ్చి వారిబుర్ర మీద ఎక్కించి పెత్తనంకోసం మీరు వారిని పెడుతున్నారు. పైనుంచి వచ్చిన వారికి ఎంతమాత్రము తెలియదు. అది మంచికాదని మనవిచేస్తున్నాను. అక్కడ ఉన్నవారికి ఇంకా ట్రైనింగు ఇచ్చినట్లైతే మ్యునిసిపాలిటీకి పన్నులు రావడానికి అవకాశం ఉంటుంది. గాని పైనుంచి వచ్చినవారేమో పన్నులు ఎక్కువ తీసుకొనివస్తారనుకొనడం న్యాయముగాలేదు. మీడిపార్టుమెంటు వారిని మీరు support చెయ్యడముతప్ప ఛైరుమను కౌన్సిలర్ల ఉద్దేశాలు ఎంతమాత్రం జరగకుండా మీరు ఆవిధముగా పెడుతున్నారు. దానిని support చెయ్యడము ఎంత మాత్రము మాకు ఇష్టముగాలేదని మనవిచేస్తూ విరమించుచున్నాను.

*Sri T. JALAYYA:— అధ్యక్షా, మంత్రిగారు మ్యునిసిపలు ఆక్టుకు అమెండుమెంటు తేవడము చాలాసమంజసము అని నాఉద్దేశము. ముఖ్యముగా అధికారుల అనుభవముచూస్తే అయిదు సంవత్సరాలకు ఒక తడవ పన్నులు ఎక్కువ తక్కువలు చెయ్యడము చట్టములో ఉన్నది. దానికి తాత్కాలికముగా తాసీల్దార్లను, డిప్యూటీ కలక్టర్లను వెయ్యడం, ఆయనవచ్చి చూచిచూడక, తరువాత transfer వస్తే ఆయనపోయి కొత్తఆయన వచ్చేవరకు అది అలాగు ఉండడము జరుగుతూఉంటుంది. మా గుంటూరులో 10 సంవత్సరాలనుంచి ఖాళీస్థలాల assessment పూర్తిగా జరగలేదు. ఆఫీసర్లను వేస్తే ఆయన కొంతపని చెయ్యడము ఇంతలో ట్రాన్సుఫరువస్తే వారు వెళ్లిపోవడం జరుగుతుంది. కనుక ఈ Valuation Officers ను appoint చెయ్యడం అన్నపద్ధతి మంచిదే. ఇదివరకూ ఉన్నది. గవర్నమెంటు appoint చేస్తున్నా డబ్బు మ్యునిసిపాలిటీ ఇస్తుంది. అయితే ఆయన విధింపుమీద కమీషనరుకు దానిమీద Appeal Council కూ ఉన్నది. ఇదివరకుఉంది ఇప్పుడూఉంది. ఇదివరకు వారి ఇష్టమువచ్చిన ఆఫీసర్లను

చేస్తున్నారు. ఇప్పుడు ఒక group గా ఏర్పాటుచేసి వారికి ట్రైనింగు ఇచ్చి appoint చేసే అధికారం గవర్నమెంటు చేతులో పెట్టుకుంటుంది. ఈట్రైనింగు ఏమిటో ఎవరు ఇస్తారో నాకు ఏమీ అర్థముకావడములేదు. I. G. of Local Boards ఇస్తాడంటే ఆయనా Commissioner ఉద్యోగంలోనుంచి వచ్చినవాడే. ఆయనకు ట్రైనింగు ఇచ్చే అధికారం ఉన్నదా? ఇప్పుడు చిన్న పెద్ద అధికారములో ఉన్న వారిని పాతవారిని కమిషనర్లను ఛైరుమన్లను కమిటీగాపెట్టి ఈమాదిరిగా చెయ్యావలెనని చెప్పాలి. అది ఏర్పాటుచేస్తే బాగుంటుంది. మంత్రిగారి satisfaction తప్ప ఇంకేమీ ఉండదని నాఉద్దేశము. అయితే ఇప్పుడు ఎనిమిది మందిని ట్రైనింగుకు తీసుకుని మనకు ఉన్న 85 మ్యునిసిపాలిటీలకు సంవత్సరానికి ఒక మ్యునిసిపాలిటీకి వేస్తే 5 సంవత్సరాలకు పూర్తిచేసుకోవచ్చును. మ్యునిసిపాల్టీ కష్టాలను తెలుసుకోని తప్పుచేస్తే ఇంకొకసంవత్సరము సవరించవచ్చును. కాబట్టి అటువంటి ఆఫీసర్లను group గావేసి 35 మ్యునిసిపాల్టీలకు సంవత్సరానికి 7 మ్యునిసిపాల్టీలు పెట్టుకుని 5 సంవత్సరాలలో పూర్తిచెయ్యవచ్చును. దానితో కౌన్సిలుకుఉన్న అధికారము పోయింది లేదు. ఆఅధికారం అప్పుడు ఉంది ఇప్పుడూ ఉంటుంది. 53 Act Schedule 4 rule (4) ప్రకారం పన్నులు వెయ్యావచ్చును. నేను ఛైరుమనుగా ఉన్నప్పుడు ఒక కలంపోటుతో 2 లక్షల రూపాయిలు వసూలుచేసినాము. న్యాయమైన పని చెయ్యడానికి అవకాశము ఉంది. సక్రమముగా పనిచెయ్యడానికి ఈఅమెండుమెంటు పనికివస్తుంది. కనుక అంగీకరించవచ్చును. రివెన్యూసంగతి తెలిసినవారిని ఈ groupలో వేస్తే బాగాఉంటుంది అని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

Sri T. LAKSHMINARAYANA REDDI :—అధ్యక్షా ! ఈ అమెండుమెంటు ఆమోదించవలెనని చెప్పేముందు కొన్నివిషయాలు చెప్పవలసి ఉన్నది. వాల్యుయేషను ఆఫీసర్లకు, కమిషనర్లకు ట్రైనింగుఇవ్వబడుతుందిఅన్నారు. కమిషనరువేరు, వాల్యుయేషను ఆఫీసరువేరు. ఎందుకు ఇద్దరిచేతులలో ఈఅధికారం ఉంచడము? కమిషనర్లనే ఎందుకు ట్రైనింగుకు పంపకూడదు?

రెండవ పాయింటు ఏమిటంటే, ఈ valuation అనేది వేరే Department పెట్టి top heavy చేసేకంటె కమిషనర్లకే ఇప్పుడు ఉన్న ఆఫీసర్లకే fundamental rules observe చేసి ఈవిధముగా మీరు valuation చెయ్యాలని rules చేస్తే సరిపోదా?అనిఅనుకుంటున్నాను. Regularisation, classification, methods of recruitment rules తీసుకొని వస్తారు, అసెంబ్లిముందుకు, అన్న విషయం మంత్రిగారు clarify చెయ్యాలని నేను కోరుచున్నాను.

Sri M. NAGI REDDI :—అధ్యక్షా, పై మ్యునిసిపలు ఆక్టుకు సవరణ తీసుకొని రావడం అనవసరము. మ్యునిసిపాలిటీలకు ఖర్చు ఎక్కువేకాకుండా తగాదాలు గొడవలు ఇంకా ఎక్కువ అగుతవని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈ Valuation Officer లను పెట్టి సక్రమముగా పన్నులు వసూలు చెయ్యడానికి ప్రయత్నిస్తామన్నారు. ఇదివరకే Valuation Officer లను వెయ్యడం, దానిమీద revision కమిషనరుకు, దానిమీద అపీలు మ్యునిసిపలు కౌన్సిలుకు, జరుగుతునే ఉన్నది. గాని ఇప్పుడు వచ్చేది ఏమిటి? Local గా ఉండే కమిషనరు ఆయా విలువలను కట్టలేని పరిస్థితులలో, ఈ సూత్రాలమీద theory ట్రైనింగు

ఎందుకు? క్లాసులోలాగ పాఠశాలలు పెట్టవచ్చును గాని పట్టణములో ఏఏప్రదేశాలలో ఏఏ భూములమీద ఎంతవెయ్యాలో, అనేవిషయము కౌన్సిలర్లకు, కమీషనర్లకు తెలియనప్పుడు క్రొత్తగా సైన్సింగు అయిన ఆఫీసర్లకు ఏవిధముగా తెలుస్తుంది? ఏవిధముగా విలువ కట్టగలరుఅన్నది అనుమానాస్పదము, అసంభవము అని నేనుభావిస్తున్నాను. Group politicsతో అక్కడవున్న భాగ్యవంతుల, పెత్తందార్లమీదపన్నులు వెయ్యకుండా, అభివృద్ధికి అవకాశంలేకుండా చేస్తున్నారు. అది జరగలేదని నేను చెప్పలేను. ప్రభుత్వముగాని I. L. B. గాని సరిఅయిన instructions ఇచ్చి Five Year Plan జయప్రదము కావడానికి పన్నులు అభివృద్ధి కావడానికి గవర్నమెంటు ఆర్డర్లుఇచ్చి అలాంటిది అమలు పరచేటట్లు చెయ్యవలెను. వాల్యుయేషను ఆఫీసర్లను వేస్తాము అనడం మ్యునిసిపాలిటీలకు అగౌరవం. మ్యునిసిపాలిటీ తన కార్యక్రమము సక్రమముగా జరుపుకోడానికి ఇది అడ్డంకుగాని మరేమీకాదు.

సరే రేపు Valuation Officers ను వేస్తారు. వేసిన తరువాతవాళ్లు పన్నువిధానాన్ని యీవిధంగా వెయ్యాలని చెప్పుతారు. చెప్పినంత మాత్రాన అది అమలు పరిచేది ఉందా? Valuation Officerట ఒకయింటికి 10 రూపాయిలో 20 రూపాయిలో పన్ను వేస్తారు. కాని ఆయింటివారు అపీలు చేయడం జరుగుతుంది. మునిసిపాలిటీకి తగ్గించేటటువంటి అధికారం ఉన్నదా లేదా? పన్ను తగ్గించేటటువంటి అధికారం మునిసిపాలిటీకి ఎప్పుడూ ఉన్నది. కాబట్టి Valuation Officers ను వేసి పన్నుమీద అప్పీల్సు జరిగి మునిసిపల్ కౌన్సిల్సు కనుక దాన్ని తగ్గించేటట్లుంటే ప్రభుత్వం చేయగల్గింది యిప్పుడెంత వుందో రేపుగూడ అంతేఉంటుంది. Valuation Officersను వేసినప్పటికీ వాళ్లు వేసిన పన్నులమీద మున్సిపాలిటీలు తప్పుడు చర్యలు తీసుకున్నారంటే ప్రభుత్వం దానిని సరిదిద్దడానికి యిప్పుడు అధికారంవుంది. అందువల్ల ఈ ఆఫీసర్లనువేస్తే కొత్తగా వచ్చేటటువంటి అధికారంలేదా కొత్తగా పన్నులు పెంచడానికి మునిసిపాలిటీలకు అవకాశం ఎక్కడఉన్నదో నాకు బోధపడటంలేదు. అందువల్ల యిప్పుడున్నటువంటి మునిసిపాలిటీవారు, ఆయా ward లలోనుంచి, యెన్నుకోబడినవారువాళ్లయొక్క ముఠా రాజకీయాలను స్వార్థపరత్వమును పోగొట్టుకొని సక్రమంగా యెవరిమీద అయితే వెయ్యడానికి అవకాశాలున్నయో వాళ్ళమీద వేసేవిధానాన్ని సమర్థిస్తూ, కమిషనర్‌గానీ, I. L. B గానీ, మునిసిపాలిటీవారుగానీ తీసుకొనేటటువంటి న్యాయమైన చర్యలకు ప్రభుత్వం దోహదం యివ్వడంవల్ల ఉపయోగం ఉందిగానీ Valuation Officer లను యేదో వేశాము వాళ్లు వేసేదేమో నిలుస్తుంది అనుకుంటే అది పొరబాటు అవుతుంది. అక్కడవుండే మునిసిపల్ కౌన్సిలర్ మళ్ళీ అది రద్దుచేయడం జరుగుతోంది. పైగా "ఈఆఫీసర్లమీద ఎవరి ప్రభావము పని చేయదు, మునిసిపల్ కౌన్సిలర్, మునిసిపల్ కమిషనర్ల ప్రభావముగూడ పని చేయదు. ఆ ఆఫీసరు సక్రమంగానే పన్నులు విధిస్తాడు. మనం కొన్ని సూచనలు యిచ్చి పంపిస్తే అవి సక్రమంగా అమలుపరుస్తాడు" అని అనుకోవటంకూడా పొరబాటు అని నేను అభిప్రాయపడుతున్నాను. ఖచ్చితంగాఉన్న వాల్యుయేషన్ ఆఫీసరు ఎవరైనా సక్రమంగా పన్నులు వేసినప్పటికీ స్థానిక కౌన్సిలర్లు మునిసిపాలిటీ ఉద్యోగస్థులు అపీలులో జయించగల్గుతారు. మళ్ళీ ఆ పన్నులు రద్దుచెయ్యదలంచుకొన్నవారికి రద్దుచేసే అవకాశాలున్నాయి, పెంచదలచుకొన్నవారికి పెంచేటటువంటి అధికారంకూడా ఉంది. అందువలన ఆదాయం పెరిగేదనేదిపోయి అప్పీల్సు

పెరగడం, అప్పీల్సు పెరిగితే అవి dispose చేయటానికి staff ను పెంచు కోవటం, యీ Valuation Officers ను వేసినందువల్ల అయ్యేఖర్చులు, యివన్నీ మళ్ళీ మునిసిపాలిటీలమీద పడడం జరుగుతుంది. ఇలా expenditure ఎక్కువ అవటం తప్పితే దానివల్ల జరిగేటటువంటిదేమీ ఉండదు. Valuation Officers నియామకంవల్ల మునిసిపాలిటీలు అభివృద్ధి అవుతాయని మంత్రివర్గంగానీ ప్రభుత్వంగాని భావించడం చాలాపొరబాటు. విలువలు సక్రమంగా కట్టి పన్నులు అభివృద్ధికావాలంటే మునిసిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లకు సరిఅయిన instructions యివ్వటంద్వారా అభివృద్ధికి తీసుకునివచ్చి వాళ్లపనులు అయ్యేటట్లు చూడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వంమీదవుంది. ఆవిధంగా చెయ్యాలిగానీ, ఏదోఒక mandate గా తీసుకొనివచ్చి Valuation Officer లను వేసి వాళ్లు సక్రమంగాచేస్తారు, దీనివల్ల ఆదాయం పెరుగుతుంది, మునిసిపాలిటీలు బాగుపడుతాయిఅని అనుకోవటంతప్పు. ఒకవైపున మునిసిపల్ కార్య విధానము సక్రమంగా జరగకపోగా మునిసిపల్ కౌన్సిలర్లకు ఉన్నఅధికారాలు ఊడబెరకడం జరుగుతుంది. Valuation Officers వేసిన పన్నులన్నీ తక్కువఅని, ఎక్కువఅని, తొలగించివేయడం, అప్పీళ్లు allow చెయ్యడం ఎప్పుడైతే జరుగుతుందో Valuation Officer లపైన మునిసిపల్ కౌన్సిలర్లు యెక్కువ అధికారాలు చెలాయిస్తున్నారు. వాళ్లు వేసినటువంటివి తీసివేస్తున్నారు. కాబట్టి Valuation Officer లమీద మునిసిపాలిటీ వాండ్లకేమీ అధికారంలేదు. Appealsను allow చెయ్యడానికి వీలులేదు అనేటటువంటి చర్యగూడా ప్రభుత్వం తీసుకోవలసివస్తుంది. పర్యవసానంగా మునిసిపాలిటీలకు ఉండే అధికారాలు పోవడం, స్థానికపరిపాలన క్రింద యిచ్చేటటువంటి అధికారాలను కొంచెపరిచేటటువంటిది అవుతుంది. దాని వల్ల మునిసిపాలిటీలు నామమాత్రమైన సంస్థలుగా, నామమాత్రమైన బాడీలుగా ఉండిపోయే అవకాశాలు యేర్పడుతాయి.

ఈ పైఅంశముల దృష్ట్యా Valuation Officers ను నియమించడం దండుగమారిపని అని మంత్రివర్గపు దృష్టికి తీసుకొనివస్తూ యీసవరణను సభ్యులందరూ అంగీకరించకూడదని మీద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

*Sri P. RAMACHARLU :— అధ్యక్షా, ఈ సవరణను నేను బలపరుస్తున్నాను. ఎందుకంటె మునిసిపల్ ఛైర్‌మన్‌కు గానీ, కౌన్సిలర్‌కు గానీ యీ రెవిన్యూ వసూలు చెయ్యడం, కొత్తగా రెవిన్యూ వెయ్యడం, తలనొప్పి కలిగించే బాధాకరమైన సమస్యలు. పూర్వం కమిషనర్లు లేనప్పుడు ఛైర్‌మెన్‌లే రెవిన్యూ వసూలుచేస్తూవచ్చారు. కానీ రెవిన్యూ పూర్తిగా వసూలుకాక చాలాచోట్ల 60%, 50% వరకు రెండు మూడుయేండ్లు నిలిచిపోతుండి నందువలన వారు కలెక్టరుని ప్రార్థించి ఒక రెవిన్యూ ఆఫీసర్ని తెచ్చుకొని వారితో ఆ పాతబాకీలు అంతా వసూలుచేసిన సంగతులు సభ్యులకంతా తెలుసు. కానీ యిటీవల కమీషనర్లువచ్చిన తరువాత వారే (కమిషనర్లే) వసూలు చేస్తున్నారు. ఎందుకుఎక్కువ balances మిగిలింది అని ప్రశ్నించడానికి ప్రభుత్వానికి అధికారం వున్నది కాబట్టి కమిషనర్లు జాగ్రత్తగా రెవిన్యూవసూలుచేస్తున్నారు. అప్పటికీ కొంతమిగిలిపోతూనే వుంది. ఈ కమిషనర్లు వచ్చి యీ రెవిన్యూ వసూళ్లు చేయడం వలన ఛైర్మన్లకు చాలా మనశ్శాంతి కల్గించింది. మరల ఆ బాధ్యతనే ఛైర్మన్లపై పెట్టితే

చాలామంది చైర్మన్లు రాజీనామా యిస్తారు. ఏ ఒక్కరూ ఈ భారాన్ని నెత్తిన మోయ అంగీకరించరు. అదిగాక ఎవరైనా కూడా చక్కగా సక్రమంగా ఆ పన్నులను వసూలుచేస్తే ఆ చైర్మన్ రెండవ తూరి చైర్మనుగా రావడానికి వీల్లేదు. ఆ కౌన్సిలర్ కూడా ఆవార్డు కౌన్సిలర్ గా రావటాన్కి వీల్లేదు. ఈబాధ్యత గవర్నమెంటు కమిషనర్ల ద్వారా లేకతక్కిన డిపార్టుమెంటులద్వారా నిర్వహించడమనేది యీ కౌన్సిల్సుకు చాలా వుపకారం చేసినట్లుగా అందరూ భావిస్తున్నారు. రెండవ విషయం యేమంటే యీ కమిషన్లు యిదివరకు చేసేటటువంటి ఆఫీసర్లు కమిషనర్లుగానే వున్నారు. కొందరు డిస్ట్రిక్టు పంచాయితీ ఆఫీసర్లుగూడా యిందుకు నియమించబడినట్లుగా నాకు జ్ఞాపకం. అది నిజమో కాదో రికార్డుచూచి మంత్రిగారే చెప్పాలి. కాబట్టి ఒకటే కమిషనరే, వుండేటటువంటి కమిషనరే, ఆయనే యెందుకు చేయకూడదు అంటే చైర్మనులతో అనుకూలంగాఉండే కమిషనర్లు ఉంటారు. చైర్మన్లతో అనుకూలంలేని వారుంటారు. చైర్మన్ తో అనుకూలమైనప్పుడు ఆ చైర్మనుకు సంబంధించిన యిండ్లకు valuation తక్కువచేయడం, చైర్మన్ కు అనుకూలంగాలేని కమిషనరు చైర్మనుకు అనుకూలురైన వాళ్ళయిళ్లపై ఎక్కువ వాల్యూ వేయడం జరుగుతుంది. కాబట్టి ఇలా అయితే valuation సక్రమంగా జరగటం లేదు కాబట్టి కొత్తగా ఆ మునిసిపాలిటీలో ఉద్యోగం చేయనటువంటివారు, దూరంగా ఉండేటటువంటి వారువచ్చి valuation చేస్తే అదిసక్రమంగా ఉంటుందనే ఉద్దేశ్యముతో కమిషనర్ గాకుండా యితరులకు ఆ అధికారము యివ్వడముఅనేదిజరుగుతున్నది. కానీ అతను అక్రమంచేస్తే ఎలా అనేటటువంటి ఒక ప్రశ్నఉద్భవిస్తుంది. దాన్నిమళ్ళీ రివిషన్ చెయ్యడానికి, Municipal Council కు కూడా అధికారం వున్నది. ఆ అధికారం తొలగించబడలేదు. సంపూర్ణంగా మునిసిపల్ కౌన్సిల్సుకే మళ్ళీ యీ చేసేటటువంటి valuation, revaluation మీద చక్కబెట్టుకోవడానికి కూడా వీలుంది. అయితే ఆ కౌన్సిలు సరిగా చేస్తారా లేదా అని అంటే కేవలం అన్యాయంగా నూరు రూపాయలు వేసియుండేటటువంటి vaule దానికి 80 య్యో 90 య్యో దాన్ని తగ్గించితే దాన్ని గవర్నమెంటు ఒప్పుకుంటుందా? దానికి వేసిందంతా 10% కాదు 90% తగ్గించేస్తే ఆగవర్నమెంటు మళ్ళీ చూచి యిది అక్రమంకాదు అని చెప్పే అధికారం కూడా యీ గవర్నమెంటుకి వుంది. కానీ మధ్యన యెందుకు చెయ్యాలి యీ రివిషన్ అనే question కూడా వచ్చింది. మధ్యన 5 యేండ్లుకు ఒక సారి revision జరుగుతుంటే మధ్యన అప్పుడప్పుడు రివిషన్ జరగడం అనేది కొంచెం అవసరమని నాకు తోస్తుంది. ఎందుకుఅంటే ఒక్కొక వీధిలో ఒక్కొక్క చోటప్రాశస్త్యం వస్తుంది. ఒక్క ఆఫీసు పెట్టినప్పుడు ప్రాశస్త్యం వస్తుంది. ఒక్క పోస్టాఫీసు పెట్టినప్పుడు ప్రాశస్త్యం వస్తుంది. ఒక్క సినిమా నాటకశాల పెట్టినప్పుడు ప్రాశస్త్యం వస్తుంది. ఎక్కువగా యిండ్లు సంఖ్య పెరిగిన తర్వాత దాన్కి వెల వస్తుంది. అటువంటి సందర్భంలో 100 రూపాయల పూర్వం రెంటు వచ్చేటప్పుడు తర్వాత 1000 రూపాయలు రెంటు వస్తుంది. మరి రెండేడ్లకు దానిని అప్పటి పరిస్థితులలో revise చెయ్యడం అవుసరమే. కానీ కొన్నిచోట్ల విలువ కూడా తగ్గిపోవచ్చు. ఆ తగ్గిపోయిన చోట్ల దానిని క్రమంగా తగ్గించడం కూడా న్యాయంకావచ్చు. ఇప్పుడు పరిస్థితిలో చాలా మట్టుకు యింత revision వుండిటం కూడా valuation సరిగ్గాలేక leakages ఎక్కువ ఉన్నదనే భావం నాకు

ఉన్నది. ఎందుకంటే ఏదే దాక్షిణ్యం చేతనో యీ leakages ఏర్పడు తున్నాయి. ఎందుకు ఇలా చేశారు అని గవర్నమెంటు పరీక్షచేస్తే చాలా భాగవతం జరుగుతుంది. కాబట్టి దాన్నిలోతుగా విమర్శ మనం చేయనక్కరలేదు.

క్రొత్తగా training ఇవ్వడం ఎందుకు, దానికి ఖర్చుఎందుకు అనే ఆక్షేపణ వచ్చింది. ప్రత్యేకం college పెట్టి సంవత్సరమో, 6 నెలలో, 3 నెలలో training ఇస్తారని అనుకోను. Principal ను వేరే పెడతారనికూడా అను కోను. Inspector General తో ఒకరిద్దరిని కలిపి ఏర్పాటుచేసి వారమో పది రోజులలో ఏవిధంగా revise చేయవలెనో బాగానచ్చ చెప్పడానికి ఈవిధానంకాని, ప్రత్యేకం కాలేజి ఏర్పాటు చేస్తారని అనుకోను. Training అనేది లేకపోతే ఒక రొకరు ఊహానుబట్టి చేస్తుంటారు remission విషయంలో. Land mortgage banks ఉన్నాయి. Valuation చేయడంవిషయంలో ఈవిధంగానేtraining ఇస్తుం టారు.1930-35 వరకు 25% చేర్చి ⅓ ఇవ్వవచ్చునని తాత్కాలికంగా rules చేసారు. ఒక్కొక్క ఊరిలో ఇండ్లుకడతారు. Valuation పెరగవచ్చును, తగ్గవచ్చును. Capital value మీద ఏవిధంగా చేయాలి, దానిలో ఎంత percent తీసుకోవాలి. ఈవిషయమై common understanding ఉంటేకాని ఇష్టంవచ్చినట్లు చేస్తే బాగా లేదనే కారణంచేతనే ఒక Officer ను పెట్టి ముఖ్యమైన principles తెలియచేస్తే క్రొత్తగాఉండే కమిషనర్లు ఇతర మునిసిపాలిటీలకు వెళ్ళినప్పుడు సక్రమంగా చేస్తారు. దానివల్ల ఎక్కువ leakages లేకుండా వరుమానం ఎక్కువ అవుతుంది. కేవలం Chairmen కమిషనర్ల అధికారాలు తగ్గడంఅని కాకుండా, పురోభివృద్ధికి అనుకూలంగా ఉంటుందని భావిస్తూ దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

* Sri PRAGADA KOTAIAH:—అధ్యక్షా, ఈసవరణ గురించి మన మిత్రులుకొంత ఆందోళన చెందుతున్నారు. ఇందులోఉన్న విధానాన్ని regularise చేస్తున్నారు తప్ప అధికంగా చేస్తున్నది లేదని అనుకుంటున్నాను. ఇంతకుపూర్వం ఏదోఒక కమిషనరును పంపుతుండేవారు. సరిఅయిన సూత్రాలు చూపకపోవడం వల్ల ఒక మునిసిపాలిటీకి మరొకదానికి చాలా తేడాలు వస్తున్నాయి. వారు అనుసరించిన విధానం మంచిది, వీరు అనుసరించిన విధానం మంచిదికాదని తీవ్ర మైన అభిప్రాయ బేధాలున్నాయి. రాష్ట్రంమొత్తంమీద ఒక క్రమమైన విధానాన్ని అవలంబించడానికి కొంతమంది కమిషనర్లకు శిక్షణ ఇస్తున్నారు. మునిసి పల్ కవున్సిలు అధికారాలు తీసివేయడం అనేదిలేదు. మునిసిపల్ కవున్సిల్ ఈ అధికారాన్ని సంపూర్ణంగా ఇవ్వడానికి తటస్థిస్తే నిజానికి రావలసినంత ఆదాయం రావడం ఉండదు. వచ్చేఅవకాశం లేదు. ఉదాహరణకు చీరాల మునిసి పాలిటీ తీసుకుందాము. ధనవంతుల ఇండ్లకు రు. 60లు ఉండవలసినచోట రు. 30 లకు తగ్గించడం, 4, 5 రూపాయిలుఉండే పూరిగుడిసెలకు 10, 15 రూపాయిల వరకుపెంచడం జరిగింది. ఇటువంటివాటిమీదవచ్చిన appeals ప్రతిమునిసిపాలిటీలో కొన్నివేల సంఖ్యలో ఉంటాయి. ఈవేల సంఖ్యలోఉండే appeals ను మునిసిపల్ కవున్సిల్ ఏర్పాటుచేసే అప్పీళ్ళసంఘం కూర్చుని జాగ్రత్తగా పరిశీలించి న్యాయం చేస్తుందని అనుకోడానికి ఆస్కారంలేదు. Revision చేసేటప్పుడే హెచ్చు అన్యా యాలు జరుగకుండాఉంటే appeals కూడా పరిమితంగా ఉంటాయి. క్రమబద్ధమై న revision కు పూనుకుంటే జరిగే అన్యాయాలు చాలా తక్కువగా ఉంటాయి.

స్థానికంగాఉన్న కమిషనరుకు అధికారాలు ఇవ్వడంవల్ల మునిసిపల్ కవున్సిల్ సలహాలతో చేయడంవల్ల జరిగే అక్రమాలు హెచ్చుగా ఉంటాయి. పూర్తిగా మానవుల ప్రవర్తనలో మార్పువస్తే తప్ప ఎక్కడా అక్రమం జరుగదని అనుకోవడం పొరపాటు. ఎంత బ్రహ్మాండమైన అధికారాన్ని పెట్టినా ఏదో కొద్ది పక్షపాతమైనా చూపిస్తూనే ఉంటాడు. దానిని వీలైనంతతక్కువ చేయాలనేది విషయం. ఈ సవరణకు ప్రభుత్వం ప్రతిపాదిస్తుంటే మునిసిపాలిటీకిఉండే అధికారాన్ని తగ్గించాలని కాని, అదనంగా భారం వేయాలనిగాని అందులో ఏమీలేదు. మునిసిపాలిటీ ఆదాయాన్నిగురించి ఆలోచించడానికి ఒక అధికారివస్తే ఆయన ఖర్చులు ఆ మునిసిపాలిటీయేభరించాలనేది సామాన్యమైన విషయం. ప్రభుత్వం ఇదేధోరణిని అవలంబిస్తోంది. ఇంతకు పూర్వం క్రమంగా జరగని వ్యవహారాన్ని క్రమంగా నడిపించడానికి ఇది ప్రతిపాదించారు కనుక దీనిని ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుంది అనినాభావం.

Sri S. RANGANATHA MUDALIAR .—Mr. Speaker, Sir, this amendment is welcome. The appointment of special officers envisaged in these rules has been a long-felt want. Time and again complaints were received by municipalities that the taxation had not been uniform, and the executive officers—formerly the Chairmen and later on the Municipal Commissioners were telling that they were not able to do justice effectively and uniformly to all concerned so far as taxation was concerned. Therefore some person outside the municipal body had to be appointed and the custom was to appoint Revenue Divisional officers now and then whenever necessity arose for revision of taxation. They did some good work, no doubt. But generally the work of such officers was not according to any method and the benefit that resulted from appointing such officers did not accrue to all uniformly. Therefore the need for a central body of officers unconnected with the municipalities, but directly under the control of the Government, is greatly felt. Also, analogous to the officers proposed in the rules, we have got the local fund auditors who come and periodically look into the accounts and the financial position of the district boards, and they are doing very good work. Similarly the officers proposed in the rules are necessary for this reason, that they will be able to assess taxation of all people fairly, in a just manner, without being influenced by local politics or other considerations. This work was formerly being done by municipal commissioners who were appointed specially for this purpose; but they were not able to do much and the benefit also was not very widely felt and they did the work in a slip-shod manner too. Therefore if such work should be done periodically and methodically and in a manner helpful to the best

interests of the municipality, the appointment of these officers was absolutely necessary. There has been too much leakage of revenue in every municipality. I can say with regard to Chittoor municipality with some authority. All the houses in Chittoor municipality have not been uniformly assessed or assessed according to real state of affairs. As my friend Mr. Pragada Kotaiah said, rich man escaped and the poor man had to bear the increased taxation. Such inequalities could easily be eliminated by the special officers contemplated under these rules. This is not a case where the amendment seeks to deprive the municipalities of their legitimate powers ; the power of taxation continues to be vested in the municipalities. Revision of assessment is the only matter given to the special officers, instead of to the municipal commissioners who are not able to do anything. A number of appeals are pending and the committee of appeal has not been able to meet as and when required and there is accumulation of appeals and the commissioner, however conscientious or able he may be, is not able to attend to this work properly.

There is another reason why the commissioner should not be entrusted with this work. The commissioner who happens to be in the municipality takes nearly 2 or 2½ years to get himself acquainted with the people and the problems of a particular municipality. By the time he gets himself acquainted with the people and the problems of a municipality and gets experience, he is transferred. So much so, his experience is not availed of and when he goes to another municipality he has again to acquaint himself with the people and the problems of that municipality. Therefore, in that way the commissioner happens to be an eternal student and nothing useful is done by the commissioners for this reason. So, the appointment of special officers is necessary. Also there is the appeal to the municipal councils as usual on the decision of the special officers. The only guarantee we expect from these special officers is uniform, fair and just taxation. There will be little chance of leakage of revenue and they will take all decisions independently and without fear or favour, not considered by local politics. They will be able to do substantial justice to the municipalities. Again, the question of their salary also is being provided for in the rules. It is only fair that the municipalities should bear a portion of the salary of these officers because the work that they do is for the benefit of the municipalities and the municipali-

ties should not grudge paying. If the municipality does not pay, the Government will have to pay all the same. It does not matter whether the municipality pays directly or the Government indirectly. Anyhow they have to be paid for the work they do. They will be a permanent feature of the local self-government administration as a body of persons appointed permanently and one or two of them can go round the districts once in five years. In that way the revision will be carefully done. For this reason, Sir, I welcome this amendment, and sooner the appointment is made, the better for all the municipalities concerned. Thank you, Sir.

* Sri SHEIK MOULA SAHEB:— అధ్యక్షా, ఇప్పుడు Valuation Officers ను నియమించు తామంటున్నారు. అసలు valuation అంటే annual value అనో capital value అనో ఏదో వివరంగా తెలియజేస్తే బాగుంటుంది. ఇప్పటి వరకు ప్రభుత్వమువారు ఒకభవనము అద్దెకు తీసుకోవాలన్నా, కొత్త భవనము కట్టాలన్నా వాటికి valuation కట్టుటకు engineers ను అడగకుండా చేయడములేదు. అటువంటప్పుడు ఈ మధ్యలో Valuation Officers ను నియమించు తామంటున్నారు? అట్లానియమించిన వారికి ఎన్నిసంవత్సరములు, ఎక్కడ training ఇస్తారు? వారికి ఎంత ఖర్చు అవుతుంది? ఇదంతా ఏమీసమంజసముగా లేదని నా అభిప్రాయము. ఇదివరకు బ్రిటీషువారి హయాములో ఉన్నప్పుడు ప్రజలపై ఎక్కువగా అధికారాలు చెలాయించే department లను తగ్గించి, ఖర్చు తగ్గించుకుందామని చెప్పిన మనమే, ఈ నాడు ప్రజాప్రభుత్వ సూత్రాలకు విరుద్ధముగా ఇంకా ప్రజలపై అధికారాలు చెలాయించడానికి ఆఫీసర్లను నియమించడంలో మనము ఈ ప్రజాప్రభుత్వ సూత్రాలు వ్యర్థపరచి నిరంకుశమునకు దారితీస్తూ ఉన్నాము అని సంశయిస్తున్నాము. ఇప్పుడు గ్రామాలలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ సభ్యులకు ప్రభుత్వమువారు తమ అధికారాలను అమలుపర్చుటకు వారికి సంక్రమింప చేయాలి. ప్రతిప్రభుత్వం ఎంత ఎక్కువగా అధికారాలను తగ్గించుకొని, వాటిని ప్రజలహస్తగతము చేస్తే ప్రభుత్వము అంత శాశ్వతముగా నిలుస్తుందని మనదేశ నాయకులు చాలా మంది అనేక పర్యాయములు, పత్రికలద్వారా, ఉపన్యాసముల ద్వారా చెబుతున్నప్పటికి, ఇటువంటి department ను అంతము చేసి, వారికి జీతాలు ఇస్తూ ప్రజలమీద అధికారము చెలాయించ మంటున్నారు. ఇటువంటి పద్ధతి గ్రామాభివృద్ధి నిరోధకమునకు దారితీస్తుందని నేను నమ్ముతున్నాను. ఈ valuation అనేద ప్రభుత్వముయొక్క capital value అయినప్పటికి, rental value అయినప్పటికి, ఈ valuation ను నిర్ణయించడానికి పూర్వము ఒక షెడ్యూలుఅనేదిపెట్టి ఆషెడ్యూలుప్రకారంగా 100 రూపాయలు విలువఅయితే ఆ మొత్తమును బట్టి 100 కి యింత చొప్పున ఆ బోర్డువారుగాని, ఆ మునిసిపాలిటీవారుగాని వసూలు చేయాలి అని లేకపోతే annual value అయితే ఈ basis మీద capital ను ఆధారము చేసుకొని ఈ annual అనేది fix చేసుకుంటే బాగుంటుంది అనే సవరణ చేస్తే చాలా బాగుంటుంది.

ఈ సంవత్సరములో ఈ కమీషనర్సు, స్పెషలు ఆఫీసర్లు నిర్ణయించిన వాంట్లో ఎన్నితగాదాలు కోర్టులకు పోయాయో, ఎన్ని complaints వచ్చాయో, ఆసంగతి మంత్రిగారికి తెలుసు. తెలిసినా కూడా మరల ఈ విధముగా వాళ్లకు ఎక్కువ అధికారాలు ఇచ్చి, ప్రజలపై పెత్తనము చలాయించటానికి ప్రయత్నము చేస్తే ఇది నిజముగా ప్రజా ప్రభుత్వము అనిపించదేమో అనుకొంటాను. అందువల్ల ఇటువంటి సవరణలుచేసి, ఆ షెడ్యూలు నిర్ణయించడములో ఫలాన విధంగా వసూలుచేయాలని సూచిస్తూ అధికారాలను పంచాయితీలకు గాని, మునిసిపాలిటీలకుగాని ఇస్తే వారే నిర్వహిస్తారు. అట్లావారు నిర్వహించని పక్షములో ఆ బోర్డునురద్దుచేసి వారిపై తగిన చర్యలు తీసుకోవచ్చును. ఆ ధనమును ఇంకో విధంగా గ్రామాలలో సద్వినియోగము చేసుకోవచ్చును. ఈ సవరణను వెంటనే మంత్రిగారు తీసుకువస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఇదివరకు తీసుకున్న చర్యలను regularize చేయడానికే ఈ rules ను చేస్తున్నామని మంత్రిగారు అన్నారు. అయితే rules ను ఇప్పుడు regularise చేయడము అవసరము లేదని నా అభిప్రాయము. ఇంతకు ముందు జాలయ్యగారు మాట్లాడుతూ officers ను వేస్తున్నారు, వారు మధ్యలో బదలీకావడమువల్ల ఇబ్బందులు పడుతున్నారు అనిచెప్పినారు. ఇబ్బందులు పడేమాటవాస్తవమే. అసలు ఎందువల్ల బదలీ అయినారు అనేది ఆలోచించాలి. ఊరిలోపెత్తనము చెలాయిస్తున్నటువంటి పెద్దవారిమీద ఎక్కువ పన్నులు వేసినప్పుడు ఆ ధనవంతులు వారియొక్క పలుకుబడి ఉపయోగించి Government వద్దకు పోయి, వారిని బదిలీ చేయించడము జరుగుతున్నది. అందుకు మిమ్ములను అనవలసి వస్తున్నది. అధికారంలో ఉన్న బలం కూడా మీదే. అధికారులను మార్చేదికూడా మీరే. అందువల్లనే మిమ్ములను గురించి చెప్పాల్సి వస్తున్నది.

ఇప్పుడు ఈ officers ను వేస్తున్నాము అంటున్నారు. వారికి training ఇచ్చేది ఎవరు అని ఇందాక కొంత మంది మిత్రులు అడిగారు. ఆ విషయంలో నాకు కూడా అనుమానమే వచ్చినది. వారికి రెండు subjects లో మాత్రమే training ఇవ్వాలి. ఒకటి నిజాయితీమీద. రెండవది లంచము తీసుకోకుండా ఉండటము కోసము. Practical గా, ఉన్నవారి మీద తగ్గించి, లేనివారిమీద ఎక్కువ వేసే పద్ధతిలో చేయకుండా నిజాయితీగా వుండేందుకు వారికి training ఇవ్వాలి. ఆ training ను ఎవరు అయినా ఉన్నతమైన character గల officers చేత గాని, లేకపోతే వ్యక్తులచేతగాని ఇప్పించితే ప్రభుత్వవిధానములు బాగా నడవడానికి అవకాశం ఉంటుంది. ఎవరో సభ్యుడు character ఎక్కడ నుంచి కొని తెద్దామంటున్నారు. నిజమే, కొందామన్నా అది బజారులో ఎక్కడా దొరకదు. దీని విషయంలో మనం అందరము కూడా చాలా బాధపడుతున్నాము. కోటయ్యగారుకూడా ఆ విషయం గురించే మాట్లాడినారు. ఎవరు అయినా మంచివారు ఉంటే బాగుంటుందని మనము అనుకొంటాము. మంచివారు ఎవరో అర్థముకావడములేదు. అందువల్ల నిక్కచ్చిగాఉన్న మనుష్యులనే ఆఫీసర్లుగా వేయాలని నేను మనవిచేస్తున్నాను. వారినడవడి పవిత్రంగా ఉంటుందో, ఎవరిమీద ఎక్కువగా పన్నులు వేయకుండా ఉంటారో అనేవిషయములను ముందుగా ఆలోచించుకొని తగినటువంటి ఆఫీసర్లను వేస్తే బాగుంటుంది. ఈ విషయ

ములో నాకు కొన్ని అనుభవములు ఉన్నవి. వాటినన్నింటినీ ఇక్కడ చెప్పేటట్లయితే కాలవ్యవధి చాలదు. ఒక పెద్ద ఆసామీమీద ఎక్కువపన్ను వేసినందువల్ల రెండురోజులు ఆ ఆఫీసరును ఆగమని తదుపరి ఇంకొక ఊరికి బదిలీచేశాము వెళ్ళమన్నారు. 'నేను ఏమిచేశాను" అని ఆయన కారణము అడిగితే, మాకు బదిలీచేసే అధికారాలు లేవా అని అడుగుతారు. అసలు ఉన్నవిషయము ఆయనకు తెలియదు. వాళ్ళకు తెలుసు. Integrity కలిగినటువంటి ఆఫీసరును ఎవరినైనా అక్కడ వేసినట్లయితే ఆయన భయంతో, న్యాయంగా ప్రవర్తించి, సరిగా వారిమీద పన్ను వేస్తే, సాధారణముగా assesment ఎక్కువ చేయడానికి వీల్లేకపోతే రెండు ప్రశ్నలు ఉదయిస్తాయి. మునిసిపాలిటీలు పన్నులన్నింటినీ తగ్గిస్తే ఎలా నడుస్తాయి అని అంటారు. అందువల్ల నోరుగలవారిమీద పన్ను ఎక్కువవేయడం వదలివేసి, నోరులేని బీదవారిమీద ఎక్కువగా వేసినట్లయితే మన ఉద్యోగను అట్లాగే ఉంటుంది. కదలించేవారు ఎవరూ ఉండరు. మనకు ఆధారం ఉంటుంది. మునిసిపాలిటీలు నడుస్తూఉంటాయి. అసలు ఉద్యోగస్థులలో మొదటినుంచీ ఉన్న భయము అదే. అందువల్ల వారు పని సరిగా చేయలేకపోతున్నారు. అలాంటప్పుడు ఈనాడు పుస్తకములలో మన ఆదర్శాలు ఎలాఉన్నారెయో, rules కూడా అదేవిధముగా ఉన్నాయి. Rules అమలుజరిపేందుకు ఒక ఇంటికి ఇంత rent ఉంటె ఇంతపన్ను వసూలుచేయమని కొన్ని షెడ్యూల్సులో ఉన్నది.

ఇంటికి ఇంతఆదాయం వచ్చినట్లయితే ఇంతపన్ను విధించాలని ఒక షెడ్యూలు ఉన్నది. అయితే 40 వేలరూపాయలు ఖర్చుపెట్టి ఒక బిల్డింగు కట్టినట్లయితే అది ఇప్పుడు 15 వేలరూపాయలకన్నా ఎక్కువ విలువ చేయదని నిర్ణయిస్తే అప్పీలుచేసుకొనుటకు అవకాశమున్నదా అని నేను అడుగుతున్నాను. అప్పీలు చేసుకొనుటకు సావకాశము కల్పించమని కోరుతున్నాను. దానికిగాను వేరే ఆఫీసరును నియమించినట్లయితే అతను నిక్కచ్చిగా చెప్పగలుగుతాడని రామాచారిగారు తమ అనుభవముసు బట్టి చెప్పినారు. అట్లాజరుగుటకు ఆఫీసరులు ఉపయోగపడతారా ? అని నే నడుగుతున్నాను. ప్రభుత్వంలో ఎవరయితే అధికారంలో ఉన్నారో వారికి సంబంధించిన ఏ గ్రూపు మునిసిపాలిటీలో ఉంటున్నదో ఆ గ్రూపు అభిప్రాయములను బలపరుచుటకు ఉపయోగించే ఉద్యోగులను నియమించడం జరుగుతున్నది. ఈనాడు జరుగుతున్న ఈ పద్ధతిని రద్దుచేయడం మంచిదనుకుంటాను. ఈ ఆఫీసరు ఉండాలని ప్రభుత్వంవారు భావించినట్లయితే ఆ ఆఫీసరుకు ఉండవలసిన అర్హతలు ఏమిటి ? తరువాత కమీషనర్‌ను నియమిస్తామన్నట్లయితే కమీషనర్ నే ఎందుకు నియమించాలి ? జుడీషియల్ ఆఫీసరును నియమించమని నేను కోరుతున్నాను. న్యాయస్థానములో మంచిపేరు సంపాదించి మేజస్ట్రేటుగా ఉంటున్నటువంటివారిని, ఇతర influences కు లోబడనటువంటివారిని నియమించినట్లయితే బాగుంటుంది. మంత్రిగారు ఈ విషయంలో నా మనవిని మన్నిస్తారని ఆశిస్తున్నాను. లోకల్ ఇన్‌ఫ్లుయన్సస్‌కు లోబడనటువంటి జుడీషియల్ ఆఫీసరులను నియమించవలెనని మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను. అట్లు చేసినట్లయితే మనకు ప్రయోజనం ఉంటుందనుకుంటాను. ఆ విధమయిన ట్రెయినింగు యివ్వవలెను గాని ఇంకొకవిధంగా చేసినట్లయితే ఏమీ ప్రయోజనం ఉండదని మనవిచేస్తున్నాను. అసలు ఇప్పుడు క్రొత్తఉద్యోగులను నియమించడమే అనవసరమని నేను అను

కోరుతున్నాను. ప్రభుత్వం నియమించదలచుకొన్నట్లయితే integrity maintain చేసేటటువంటివారిని నియమించాలి. లేనిచో ఏమీ ప్రయోజనం ఉండదని మనవి చేయుచున్నాను.

Mr. SPEAKER:—The Hon. Minister will please see whether Article 207 is a bar to our considering this measure, at all because it involves expenditure from the Consolidated Fund.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—We have taken legal opinion. The Law Department have said that the draft rules proposed to be made cannot be construed to be a Bill within the provisions of the aforesaid Article. So the draft rules do not require the recommendation of the Governor.

Sri PILLALAMARRI VENKATESWARULU:—దీనిలో financial matters involve అయి ఉన్నాయి. కనుక State Consolidated Fund లో నుంచి ఖర్చుపెట్టినపుడు అది Money Bill అవుతుంది. దానికి గవర్నరుగారి ఆమోదం కావాలి.

Mr. SPEAKER :—You are not going to recover the whole amount as the Act now stands.

The Hon. Sri A. B. NAGESWARA RAO:-It may be in whole or in part. Sub rule (2) provides for the recovery of the cost of training.

Mr. SPEAKER :—It says, 'the whole or such or such proportion of'; so you may not recover the whole.

The Hon. Sri A. B. NAGESWARA RAO:-Payment of such contribution towards the cost of training as may be passed by the State Government under Section 42-A. It is an obligatory expenditure.

Mr. SPEAKER :—Now, the provision before us is as follows:

> 'The State Government shall *recover* from the Municipal Council concerned the whole or such proportion thereof.'

That shows that sometimes you may draw from the consolidated fund.

The Hon. Sri A. B. NAGESWARA RAO:-The recovery of the cost depends on the income of the municipality. It will be distributed proportionately ont he income of the municipalities. From a richer municipality a larger amount may be recovered and from a smaller municipality a smaller amount will be recovered.

Mr. SPEAKER :—That is not the point. Read sub-clause (2) (b). It says :

"The State Government shall pay out of the Consolidated Fund of the State, the salaries" etc.

This means you draw from the Consolidated Fund temporarily or permanently. So by way of abundant caution it would be better if the recommendation of the Governor is obtained.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—"Portion of the amount" means portion of the amount spent on the whole training.

The Hon. Sri D. SANJIVAYYA :—The Minister says, the entire cost of the training will be recovered from the various municipalities. In certain cases the entire cost will be recovered from some municipalities and in certain cases the entire cost may not be recovered ; but the total cost of the training would be met entirely from the fund, which will be recovered from the several municipalties. So no pie will be spent from the Consolidated Fund.

Mr. SPEAKER :—But the wording of the draft rule is not so.

The Hon. Sri A. B. NAGESWARA RAO :— Sir, my point is that the total expenditure will be recovered from all the municipalities together. So nothing will be spent from the Government funds. Everything spent will be recovered from the municipalities.

Mr. SPEAKER :—But the draft rule is not so worded. It only says :

'The State Government shall recover from the municipal council concerned the whole or such proportion thereof'.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—It says 'such proportion'.

Mr. SPEAKER :—Yes. It says :

'Such proportion of the salary and allowances paid' etc. So there is provision for the Government spending something from the Consolidated Fund.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—No, Sir. 'Such proportion' means 'such proportion of the expenditure spent on the leave, salaries, daily allowance'. That is, 'proportion' means

'proportionate to the time spent by the valuation officer in a municipality', and the basis of recovery depends also on the income of the municipality. So the amount to be recovered from a municipality depends on two factors, one, the time spent by the valuation officer in a municipality and two, on the income of the municipality.

Mr. SPEAKER :—So we will understand it like that; that is, that it will be recovered entirely from the municipalities, though it is not so worded here. All right; that is the meaning intended, and that is the understanding.

Sri PILLALAMARRI VENKATESWARLU :—It is not the understanding that we have to look to. It is the wording we are concerned. Let them redraft the wording carefully. We shall wait.

Mr. SPEAKER :—'The State Government shall recover from the municipal council concerned the whole or such proportion of the cost of training the valuation officers and their establishment.'

Sri PILLALAMARRI VENKATESWARLU:—Anyway the wording is not clear. It is not worded properly. Let them redraft the clause carefully. We are prepared to wait.

Mr. SPEAKER :—But the assurance given by the Minister is there.

Sri PILLALAMARRI VENKATESWARLU :—It is not sufficient, Sir.

The Hon. Sri A. B. NAGESWARA RAO:— ఒక కమీషనరుకు రు. 500/- జీతం ఉంటుంది. ఆమునిసిపాలిటీలో 20 రోజులు మాత్రమే పని చేస్తాడు. 20 రోజులు పనిచేసినందువల్ల ఆ 20 రోజులజీతాన్నే collect చేస్తాము గాని రు. 500/-జీతము యిస్తాము కదాయని మ్యునిసిపాలిటీనుంచి రు. 500 - collect చెయ్యము.

Sri PILLALAMARRI VENKATESWARLU:-దీంట్లో wording మొత్తంమీద చాలా detective గా ఉన్నది. అందువల్ల దీనిని re-draft చేస్తే చాలా బాగుంటుందనుకుంటాను. తరువాత చిక్కులు రాకుండా గవర్నమెంటు కొంచెము ఆలోచించి దీనిని పునరాలోచన చేస్తే సమంజసంగా వుంటుంది. అందువల్ల ఈ నిబంధనలను re-draft చేయడం చాలా అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. SPEAKER :— It is not a justiciable matter between the Government and the Municipality.

That proportion is in respect of training charges. That is why they use the word there. The training charges are common to all municipalities, and Government may determine what proportion should be borne by such and such a municipality.

Sri PILLALAMARRI VENKATESWARLU : Why not they redraft it suitably.

Mr. SPEAKER : It is for them to accept your advice.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—అయ్యా ! తీవ్రంగా ఆలోచించి చేసిన నిబంధన ఇది. Valuation Officer ఏ మునిసిపాలిటీలో ఎన్ని రోజులు పనిచేశాడో అన్నిరోజులకు ఆయనకు ఇవ్వవలసిన జీతాన్ని మాత్రమే వసూలుచేయాలని మా ఉద్దేశం.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Valuation Officer ఎన్ని రోజులు పనిచేస్తారో అన్ని రోజులకు రావలసిన జీతం వసూలుచేస్తాము అంటున్నారు. అయితే training ఇప్పించుటకు అయ్యేఖర్చుకూడ ఏమిటి ? దీనివిషయంలో clear గా లేదు. 20 రోజులు పనిచేస్తే 20 రోజులకు నెలరోజులు పనిచేస్తే నెలరోజులకు రావలసిన జీతబత్తాలను మునిసిపాలిటీలనుంచి వసూలు చేస్తామనడంవల్ల confusion ఎక్కువ అయింది. అందువల్ల దీనిని re-draft చేయడము అవసరమని నేను సూచిస్తున్నాను.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—Such proportion of the salary and leave allowances for the period the valuation officer spends in a municipality will be recovered from that municipality అని చట్టంలో ఉన్నది.

Mr. SPEAKER :—That will be distributed between the various municipalities.

Sri PILLALAMARRI VENKATESWARLU :—It is not clear.

The Hon. Sri A. B. NAGESWARA RAO :— Section 43 is already there in the Act.

Mr. SPEAKER:-Even for temporary appropriation of moneys from the Consolidated Fund requires the previous recommendation of the Governor. Does it not ?

Sri VAVILALA GOPALAKRISHNAYYA:—Article 199(2)లో Money Bill అంటే ఏమో వ్రాయబడిఉంది.

Mr. SPEAKER :—Whether it is a Bill or amendment, if it involves expenditure from the Consolidated Fund, it requires the recommendation of the Governor.

28th February 1956]

Sri PILLALAMARRI VENKATESWARLU :—Consolidated Fund ను తాత్కాలికంగా గాని, శాశ్వతంగా గాని ఖర్చుచేసినా గవర్నరుగారి recommendation కావాలి.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—Article 199(2) says fees for services rendered, imposition of fines or other pecuniary penalties, and fees for licences shall not be deemed to be a Money Bill.

Mr. SPEAKER :—Appropriation, temporary or permanent, from the Consolidated Fund, even though it is recouped or readjusted requires recommendation from the Governor.

Sri PILLALAMARRI VENKATESWARLU :—దమ్మిడి ఖర్చు చేసినా Governor గారి ఉత్తరువు కావాలి.

Mr. SPEAKER :—They say that the question has been examined.

Sri PILLALAMARRI VENKATESWARLU :—It does not appear like that, Sir.

Sri R. B. RAMAKRISHNA RAJU :—Sir, I also feel, why the Government should not re-examine the position. Because the object of the rule seems to be that the State Government shall pay and recover from the municipal councils concerned the whole or such proportion of the salary and allowances paid to the valuation officer. If you come to work out the cost of training, the cost of training may be common to all Municipalities, and you may recover it in such proportion as the Government may fix. That is, the salary and allowances paid to one officer working in municipality 'A' may not be recovered from municipality 'B'.

Mr. SPEAKER :—I think Government may further consider the matter.

Sri R. B. RAMAKRISHNA RAJU :—I also think so, because the object evidently seems to be, as the Hon. Minister himself said, if a municipality is rich enough to bear the entire expenditure the entire expenditure may be collected from it; but if another municipality is not able to bear the entire expenditure, then, consistent with its finances, the Government want to recover only a portion as it would be able to bear. So I think it is better Government re-examine the position.

Mr. SPEAKER :—Or suitably amend.

Sri R. B. RAMAKRISHNA RAJU :—They can get the recommendation of the Governor. After all it is a formal matter. There is no difficulty about it. It is better to regularise it.

The Hon. Sri A. B. NAGESWARA RAO :— అధ్యక్షా, Revising authority కి గాను అయ్యేఖర్చులు పూర్తిగా Municipality ల దగ్గరనుంచే ప్రభుత్వం వసూలుచేస్తున్నది. అదేపద్ధతిని ఇప్పుడు అయ్యేఖర్చు అంతా కూడా వారిదగ్గరనుంచి వసూలుచెయ్యాలనే ఉద్దేశంతోనే ఈ సవరణ తేబడింది. Valuation Officer లకు ఇచ్చే జీతభత్యాలను ఏవిధంగా వసూలుచేయాలి అనేదే ఈ సవరణలోని ఉద్దేశం. ఏ మ్యునిసిపాలిటీలో ఎంత కాలం పనిచేశారు అనేదానికి ఆధారంగా తీసుకొని అంత కాలానికి దామాయిషాను ఇవ్వవలసిన జీతభత్యాలను ప్రభుత్వం మ్యునిసిపాలిటీల వద్దనుంచి వసూలుచేస్తుంది. ఈ ఉద్యోగులకు ప్రభుత్వమే మొదట జీతభత్యాలు చెల్లించినా ఆ సొమ్మునంతా మ్యునిసిపాలిటీలవద్దనుంచి, ఏ ఏమ్యునిసిపాలిటీలో ఎంత కాలం ఆ ఉద్యోగి పనిచేశాడో లెఖ్ఖచూచి అంత కాలానికి ఆయనకు రావలసిన జీతభత్యాలను ప్రభుత్వం మ్యునిసిపాలిటీల నుంచి వసూలుచేయాలన్నదే ఈ సవరణ ఉద్దేశం.

Mr. SPEAKER :—Article 199(c) "Custody of the Consolidated Fund or the Contingency Fund of the State, payment of moneys into or withdrawl of moneys from any such fund." So even temporary accommodation may require the recommendation of the Governor. So let the Government get the Governor's recommendation and we shall take up this motion to-morrow.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—I want to know what clarification is wanted.

Mr. SPEAKER :—By way of abundant caution you may get the Governor's recommendation.

Sri R. B. RAMAKRISHNA RAJU :—The intention of the Government seems to be to recover in whole or in part the cost of training of valuation officers from the municipalities. So they should get the recommendation of the Governor.

The Hon. Sri A. B. NAGESWARA RAO :—Is it for any verbal change, or is it for getting Governor's recommendation ?

Mr. SPEAKER :—Whatever it is, you examine it. Every-one seems to have a doubt about it. You examine both matters.

The Hon. Sri A. B. NAGESWARA RAO:–I have no objection.

Mr. SPEAKER ;—The House will now proceed to the next item in the agenda.

(3) REVISION OF THE RATE OF TAX ON MOTOR SPIRIT OTHER THAN PETROL UNDER THE MADRAS SALES OF MOTOR SPIRIT TAXATION ACT, 1939.

The Hon. Sri D. SANJIVAYYA :—Mr. Speaker, Sir, I beg to move :

"That the following draft notification revising the rate of tax on motor spirit other than petrol under the Madras Sales of Motor Spirit Taxation Act, 1939 (Madras Act VI of 1939) which it is proposed to make in exercise of the powers conferred by sub-section (1) of section 3 of the said Act, be approved."

DRAFT NOTIFICATION.

In exercise of the powers conferred by the proviso to sub-section (1) of section 3 of the Madras Sales of Motor Spirit Taxation Act, 1939 (Madras Act VI of 1939) the Governor of Andhra hereby fixes the rate of tax payable under sub-section (1) of section 3 of the said Act on all retail sales of any motor spirit other than petrol at three annas per gallon.

Section 3(1) of the Madras Sales of Motor Spirit Taxation Act, 1939 runs thus :

Subject to the provisions of this Act, there shall be levied on all retail sales of motor spirit effected after the commencement of this Act, a tax—

In the case of petrol,—at the rate of one anna and six pies per gallon, and

in the case of any motor spirit other than petrol—at the rate of six pies per gallon; and such tax shall be payable by the person effecting the sale:

Provided that the State Government may from time to time by notification fix any other rate at which the tax shall be payable:

Provided further that no such notification shall come into force until approved by a resolution of the Legislative Assembly.

ఇప్పుడు పెట్రోలు కానటువంటి ఇతర oils మీద tax 1½ అణానుండి 3 అణాల వరకు పెంచుతున్నాము. section (3) లో

"The State Government may from time to time increase the rate by a notification, and this notification will have to be approved by the Legislative Assembly." అని ఉన్నది.

ఆంధ్రరాష్ట్రంలో పెట్రోలు ఉపయోగించేటటువంటి బండ్లు ఉన్నాయి—కారులు, లారీలు, బస్సులు మొదలగునవి. ఈమధ్య లారీలవాళ్ళు, కార్లవాళ్ళు, పెట్రోలు ఉపయోగించడం మానివేసి diesel oil use చేస్తున్నారు. అది వారికి

లాభదాయకంగా ఉన్నది. Petrol ఖరీదు ఎక్కువగా ఉన్నది, mileage తక్కువగా ఉన్నది. Diesel oil ఖరీదు తక్కువగాఉండి mileage ఎక్కువగా వస్తున్న కారణంచేత operaters diesel oil నే కొంటున్నారు.

Mr. SPEAKER :— Somehow the same difficulty is experienced here also; for Government are increasing the tax. Article 199 (b) says: "imposition, abolition or alteration or regulation of any tax". Only reduction is exempted, but enhancement or regulation or imposition or abolition — all these require the recommendation of the Governor.

The Hon. Sri D. SANJIVAYYA :— But that is only for a Bill.

Mr. SPEAKER :— Bill or amendment.

The Hon. Sri D. SANJIVAYYA :— We are not amending the Act; we are only getting a notification published.

Mr. SPEAKER :— You please read Article 207. It says :

> "A Bill or amendment making provision for any of the matters specified in sub-clauses (a) to (f) of clause (1) of Article 199 shall not be introduced except on the recommendation of the Governor"

So it says, 'Bill or amendment'. The word "amendment" is used comprehensively. How do you feel about it? Do you feel like myself, or shall we go on with the discussion?

The Hon. Sri D. SANJIVAYYA :— I am inclined to agree with you, Sir, that it does not refer to a Bill alone. But my only submission is, whether this notification should be treated as an amendment to the Act.

Mr. SPEAKER :— What else is it?

The Hon. Sri D. SANJIVAYYA :— Amendment to the Act will be by way of an amending Bill.

Mr. SPEAKER :— The Constitution of India has not laid down in what form the Bill should come in or in what form an amendment should come. All it says is 'Bill or amendment'. Therefore if the Government bring a Bill or an amendment for enhancing a tax, then it should get the recommendation of the Governor.

The Hon. Sri D. SANJIVAYYA :— I have no objection to get this matter further examined.

Mr. SPEAKER :— Was this question examined before this notification was proposed to be moved in the Assembly ?

The Hon. Sri D. SANJIVAYYA :— It has been examined and it was felt that it was not necessary to get the recommendation of the Governor. It all depends upon the view a particular officer takes, or the Law Department. It is all a question of interpretation of the relevant clause in the Constitution of India.

Mr. SPEAKER :— Is that the opinion of the Advocate General in the matter ?

The Hon. Sri D. SANJIVAYYA :— I am told it is so.

Mr. SPEAKER :— If that is the opinion of the Advocate General, we shall proceed with the motion. On matters like this, we can take the opinion of the Advocate General. That is why a seat is reserved for him in this House.

The Hon. Sri D. SANJIVAYYA :—We do take his advice wherever there is a doubt. In this particular matter, I am told the opinion of the Advocate General has been taken and his advice is that the motion may be introduced without the recommendation of the Governor.

Mr. SPEAKER :—Then we can proceed further with the motion.

Sri R. B. RAMAKRISHNA RAJU :—Sir, Article 207(1) says : "A Bill or amendment making provision for any of the matters specified in sub-clauses (a) to (f) of clause (1) of Article 199 shall not be introduced or moved except on the recommendation of the Governor." Article 199(1) says : 'For the purposes of this Chapter, a Bill shall be deemed to be a Money Bill if it contains only provisions dealing with all or any of the following matters, namely :

(a) the imposition, abolition, remission, alteration or regulation of any tax ;"

Mr. SPEAKER :—So by way of a motion you can tax a people !

Sri R. B. RAMAKRISHNA RAJU :—I am only referring to the wording of the Article. Article 207 refers to Article 199(1) (a) to (f).

Mr. SPEAKER :—Article 199 defines what a Money Bill is. Article 207 says that a Bill or amendment making provision for

any of the matters specified in sub-clauses (a) to (f) of clause (1) of Article 199 shall not be introduced or moved except on the recommendation of the Governor.

Sri PILLALAMARRI VENKATESWARLU :— The word 'amendment' may mean amendment of an Act, or the rules framed thereunder. It may be of even rules.

Sri R. B. RAMAKRISHNA RAJU :—Much can be said on both sides.

Sri PILLALAMARRI VENKATESWARLU :— "A Bill or an amendment making provision for any matters specified in sub-clauses (a) to (f)" అని clear గా ఉన్నది. Amendment అన్నప్పుడు, Act కు కావచ్చు, Rule కు కావచ్చు. Specific గా దాన్ని గురించి ఏమి చెప్ప లేదు. అందువల్ల ఇదికూడ దానిక్రింద తప్పకుండా వస్తుంది.

Mr. SPEAKER :— 'Amendment' is used in the broadest sense and not in the strictest sense.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— Section 3 (1) of the Madras Sales of Motor Spirit Taxation Act, 1935 says :

> 'Subject to the provisions of this Act there shall be a levy on all retail sales of motor spirit'.

Mr. SPEAKER :— Under that section Government have got the right to notify, and that notification should be approved by this House by way of a motion or resolution, and that is why Government have come forward with this motion. Please read the whole clause with the proviso.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— ఈ క్లాజులో

> 'Provided that the State Government may from time to time by notification fix any other rate at which the tax shall be payable.
>
> Provided further that no such notification shall come into force until approved by a resolution of the Legislative Assembly.'

Mr. SPEAKER :— They need not amend the Bill, they can come forward with a notification and that notification must get the approval of the Legislative Assembly. The position is quite clear. So the Hon. Minister is quite in order.

Sri PILLALAMARRI VENKATESWARLU :— A Bill or amendment is out of order under Article 207.

Mr. SPEAKER :— That objection is there. But the objection raised by Sri Vavilala Gopalakrishnayya, whether Government should not come forward with a Bill to raise the rate of taxation, is not tenable. By a simple notification they can do it, after they had secured the approval of the Assembly for it.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— My objection is that this notification is not part of a Bill brought for that purpose.

Mr. SPEAKER :— Section 3 of the original Act authorises Government to vary the rate. Government have to come forward with a notification and that notification will be brought before the Assembly for its approval in the form of a resolution. So there is no point in your objection. I have ruled it as out of order. There is no use of discussing it any further.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:- ఇప్పుడు యీ బిల్లు ప్రకారముగా రూల్సును మార్చబోతారు గనుక, ఆ మార్పే సాధన యేమి చూపించుతున్నారు ?

Mr. SPEAKER :— అది కాదండి. అది Notification ద్వారామార్చుకోవచ్చును అనే అధికారము యీ బిల్లుద్వారా వస్తున్నది.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— ఇప్పుడు యీ బిల్లులోని సెకను మార్పు చేయడము క్లాజువారిగా చేస్తారా, రూలు ద్వారా చేస్తారా అని అడిగితే, అది రూలు ద్వారా చేసుకోవచ్చును అని చెబుతున్నారు. అట్లా అయితే యిప్పుడు వున్న constitution కు చెప్పుకొని ఈ నిబంధనలను అతీతముగా వెళ్లటానికి అసంభవముగా ఉంటుంది.

Mr. SPEAKER :—I have given the ruling. It is a notification they want to issue and that notification they want to be ratified by this House. They have got that right under Section 3.

Sri PILLALAMARRI VENKATESWARLU:—But that notification will come under the mischief of Article 207.

